
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం





వార్త

శుక్రవారం 08, నవంబర్ 2024 | 16 పేజీలు





## ప్రజల అవసరాలు, పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా రోడ్ల అభివృద్ధి

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**


2వ పేజీలో...


# అందినంత దండుకో.. జేబులు నింపుకో




**కొత్తగూడెం, ప్రభాతవార్త :** రవాణా శాఖ అవినీతి మత్తులో జోగుతోంది.అందినంత దండుకో, జేబులు నింపుకో అన్నచందంగా తయారయ్యింది. లైసెన్స్‌ల నుంచి మొదలుకుని వాహనాల ఫిట్నెస్, రెన్యూవల్, రిజిస్ట్రేషన్‌లు ఓవర్ లోడ్ ల పేరుతో అవినీతి సొమ్మును దండుకుంటున్నారు. రవాణా శాఖ లో ప్రభుత్వం అందరి ఉద్యోగుల మాదిరిగానే నెలసరి జీతం పొందుతున్నారు. అలాగే  వాహనదారులు కూడా అవినీతి తిమింగాలనికి నెలసరి మామూళ్లు ఇవ్వాల్సిందే.రోడ్లపై తిరిగే వాహనాలకు ఓవర్ లోడ్ పేరుతో తనిఖీలు చేసి వాళ్లకు ఆమ్యామ్యాల లోడ్ వేస్తేనే వాహనం ముందుకెళ్తోంది.చట్టాన్ని అతిక్రమించిన వాహనాల యజమానులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాల్సిందిపోయి, మామూళ్ల మత్తులో జోగుతుండటంతో ఆశాఖ అబాసు పాలింది.



**అవినీతి మత్తులో ట్రాన్స్‌పోర్ట్ శాఖ**

**ఓవర్ లోడ్ పేరుతో అదనపు బాదుడే...!**

**కాసులు ఇస్తే అంతా ఫిట్నెస్**

**సారుకెంత..? సర్కారుకెంత..? అంటూ వాటాలు**

ఓవర్లోడ్తో వెళ్లే వాహనాలకు కూడా పర్మీషన్ ఇవ్వడం వల్ల రోడ్లన్నీ గుంతలుగా మారుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రంగా భద్రాద్రి కొత్తగూడెం ఏర్పడటంతో రవాణాశాఖ సిబ్బందికి చేతినిండా ఆదాయం వస్తుందనే చెప్పక తప్పడం లేదు. జిల్లా రవాణాధికారి కార్యాలయం స్థానికంగానే ఉండటంతో ఎవరు ఎలాంటి వాహనాన్ని


2వ పేజీలో...


# మంత్రులు.. సీరియస్



**పట్టణ ప్రాంతాల్లో 23.7, గ్రామీణ ప్రాంతాల్లో 107.88శాతం**

**జిల్లాలో సమగ్ర సర్వే**

**ఉన్నతాధికారుల నిర్లక్ష్యం**

**బాధ్యతారాహిత్యం వల్లే పట్టణాల్లో ముందుకు సాగని సర్వే**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు అభివృద్ధి సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో ఉన్నతాధికారుల బాధ్యతా రాహిత్యం నిర్లక్ష్యం వల్ల నత్తనడకగా సాగుతుంది. పల్లె ప్రాంతాల్లో ఊహించని దాని కన్నా 107.88శాతం ఇండ్లకు స్టిక్కరింగ్ నమోదు పూర్తయింది. పట్టణ ప్రాంతాల్లో కేవలం 23.7శాతమే పూర్తి చేశారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 2011 జనగణన ప్రకారం 3లక్షల33వేల94 గృహాలు ఉంటాయని అధికారులు అంచనా వేయగా గురు, శుక్రవారాల్లో ఊహించని దాని కంటే అత్యధిక స్థాయిలో 3లక్షల59వేల677గృహాలకు స్టిక్కరింగ్ కార్యక్రమం పూర్తి చేశారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో 2లక్షల29వేల041 ఇండ్లు ఉంటాయని అంచనా వేయగా కేవలం అందులో 23.7శాతం మాత్రమే నమోదు కావడం విశేషం. అంటే గ్రామీణ ప్రాంతాల్లో 3లక్షల59వేల677 ఇండ్లకు రికార్డు స్థాయిలో స్టిక్కరింగ్ నమోదు


2లో..


## రహదారి లేక, వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న గిరిజనులు




8వ పేజీలో...


# పకడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**నవంబర్ 8 నుంచి ఇంటింటి సర్వే ప్రారంభించాలి**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, నవంబర్ 7, ప్రభాత వార్త: జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ సమగ్ర


2లో...

# అందినంత దండుకో.... జేబులు నింపుకో

**(మొదటి పేజీ తరువాయి..)**

కొనుగోలు చేసినా అందుకు సంబంధిన పత్రాల కోసం రవాణాశాఖ కార్యాలయం గడప తొక్కాల్సిందే. ఆ సమయంలో ప్రైవేట్ ఏజెంట్లు, సదరు అధికారి చేతికింద ఉన్న హోంగార్డులు వాహనదారుల వద్ద నుంచి భారీగానే వసూలు చేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నించడానికి కూడా ఎవరూ సాహసించడం లేదు. జిల్లా కేంద్రం మీదుగా రోజుకు వందల సంఖ్యలో లారీలు తిరుగుతున్నాయి. లారీలు ఓవర్లోడ్తో ప్రయాణిస్తున్నందున రోడ్లు దెబ్బతినడంతో పాటు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వీటిని నివారించేందుకు అదికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు జరిమానాలు విధించాలి. లారీ యజమానుల నిర్వహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఫలితంగా ప్రభుత్వ ఖజానాపై భారం పడుతోంది. రవాణాశాఖలో పెద్ద మొత్తంలో అవినీతి జరుగుతున్నప్పటికీ ఏసీబీ, మీడియా ప్రచారం లేకపోలేదు. అక్రమంగా సంపాదించిన సొమ్ముతో బినామీల పేరిత ఆస్తులు కూడబెట్టుకుంటూ ప్రతీ ఏడాది మార్చిలో ప్రభుత్వానికి తప్పుడు ఆదాయ లెక్కలు చూపుతున్నారనే విమర్శలు కూడా వినవస్తున్నాయి.

**– సారుకెంత..? సర్కారుకెంత..? అంటూ వాటాలు..**

కొత్తగూడెం రవాణా శాఖపై ప్రభుత్వం నియంత్రణ కోల్పోయిందా... రవాణా సేవలను ప్రైవేట్ బ్రోకర్లకు లీజుకు ఇచ్చిందా.. ఆన్లైన్ సేవలను నిలిపివేసి అడ్డదారిలో అక్రమాలకు అనుమతులిచ్చిందా.? ఈ ప్రశ్నలు ఇప్పుడు కొత్తగూడెం ఆర్టీఏ కార్యాలయానికి వెళ్లిన వారిని వేదిస్తున్నాయి. సదరు కార్యాలయంలో సర్కార్ నిబంధనలకు ఎప్పుడో పాతరవేశారని, కొత్తగా ఆ శాఖలో కాఖోపశాఖలుగా పుట్టుకొస్తున్న ప్రైవేట్ సైన్యమంతా కలిసి సామంతరాజ్యాన్ని తలపిస్తోందని చెప్పున్నారు. ఇటీవల కార్యాలయంలో జరిగిన ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు, మంజూరు చేసిన డ్రైవింగ్ లైసెన్సులు, ఓవర్లోడ్ లారీలపై నమోదైన కేసులు పరిశీలిస్తే అసలు భాగోతం అంతా బయటపడుతుందని పలువురు చెప్తున్నారు. ఆన్లైన్ సేవలకు ముసుగేసి పాతకాలపు ఫైళ్ల విధానంలో సర్కార్ ఖజానాకు కన్నం వేస్తున్న కంత్రీలపై చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు కోరుతున్నారు.

**– రవాణాశాఖలో కనిపించని సర్కార్ సేవలు**

రవాణాశాఖ కార్యాలయంలో నానాటికీ పెరిగిపోతున్న ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం అధికారులకు కాసులు తెచ్చి పెడుతుండగా సర్కార్ ఖజానాకు మాత్రం తీవ్రంగా గండిపడుతోంది. నెలనెలా గ్రానైట్ లారీలు, ట్రాక్టర్ల నుంచి మామూళ్లు వసూలు చేసే వ్యక్తులు కూడా రవాణాశాఖకు చెందిన వారు కాకపోవడం సదరు అధికారుల ముందుచూపునకు అద్దం పడుతోంది. వాహనాల ఫిటిరీస్ మాట ఎలా ఉన్నా ప్రజల ప్రాణాల మీదకు తెచ్చే భారీ వాహనాలు బహిరంగమే అయినా ఓవర్లోడ్లపై ఇప్పటి ఆ స్థాయిలో కేసులు లేకపోవడం మామూళ్ల భాగోతాన్ని జట్టబయలు చేస్తోంది. మరోవైపు పాఠశాలలు, కళాశాలల బస్సుల విషయంలోనూ సదరు అధికారులు మామూళ్ల పాటే పాడుతుండటంతో సంబంధిత విద్యాసంస్థలు కొన్ని పాతకాలపు బస్సులతో యదేచ్చగా విద్యార్థులతో తిరుగుతున్నాయి. ఓవైపు ప్రాణాలు తీసే ఇసుక ఓవర్లోడ్ లాబేలు, మరోవైపు విద్యార్థుల ప్రాణాలతో చెలగా అధికారులను పలు విద్యాసంస్థల బస్సులు సంబంధిత శాఖ సదరు యజమానుల చీకటి బంధాలను చెప్పకనే చెప్తున్నాయి.

**– కాసులు పడేస్తే అన్ని రకాల వాహనాలకు పత్రాలు...**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనాలకు ఇన్సూరెన్స్ చేయాలంటే సరైన పత్రాలు ఉండక తప్పదు. కానీ ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా జరుగుతోంది. కొంతమంది చాలా తెలివిగా ఆలోచించి తమ వద్ద ఎలాంటి పత్రాలు లేకపోయినా కలర్ జిరాక్సులు తీయించి నకిలీ పత్రాలను ప్రూఫ్ గా పెట్టినా అధికారులు మాత్రం వాటిని అసలు పరిశీలించకుండా సంతకాలు చేసేస్తున్నారు. అసలు బండి కండీషన్ ఎలా ఉందో కూడా చూడకుండానే ఇన్సూరెన్స్ చేసేస్తున్నారు. అన్ని అర్హత పత్రాలు ఉన్నా కానీ డబ్బులు ఇచ్చుకోలేనివారికి మాత్రం పనులు రోజుల తరబడి జరగడం లేదంటూ పలువురు అరోపిస్తున్నారు. ఇలా సంతకం చేసినందుకు భారీగానే వారి వద్ద నుంచి వసూలు చేస్తున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి. ఇదంతా చూసిన కొంత మంది మాత్రం... రవాణాశాఖలో ఉద్యోగం వస్తే చాలు... మన పంట పండినట్లే అని... రవాణాశాఖలో చిన్న ఉద్యోగి నుంచి పెద్దబాస్ వరకు అందరికీ చేతినిండా డబ్బులు వస్తున్నాయని... అందిన కాడికి అందరూ దోచుకుంటున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ ట్రాక్టర్లకు ఇన్సూరెన్స్ చేయాలంటే ఐదెకరాల స్థలం తప్పక ఉండాలి. కానీ అసలు ఎలాంటి భూములు లేకపోయినా కలర్జిరాక్సులు తీయించి నకిలీ పత్రాలు చూపిస్తే వెంటనే ఇన్సూరెన్స్ చేసేస్తున్నారు. కొంత మంది ట్రాక్టర్ల యజమానులు పాసుపుస్తకాల కలర్ జిరాక్సులతో ధరఖాస్తు వేసుకుంటే వాటిని పరిశీలించకుండానే అధికారులు మాత్రం సంతకాలు చేసేది ఇన్సూరెన్సు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తున్నారు.

**– లారీకో రేటు చొప్పున వసూలు...**

ఓవర్లోడ్తో వెళ్లే లారీకో రేటు చొప్పున రవాణాధికారులు వసూలు వేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రైవేట్ ఏజెంట్లతో నిత్యం మూటగట్టుకునే పాపపు సొమ్ము చాలదన్నట్లుగా ప్రజల ప్రాణాలను పణంగా పెట్టడంలో కూడా నూతన అధ్యాయాన్ని లిఖిస్తున్నారనే చెప్పాలి. కంచే చేనును మేసినట్లుగా ఉంది ప్రస్తుతం అధికారుల తీరు. ఎందుకంటే నిష్పక్షపాతంగా అధికారులు తనిఖీలు చేసి సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయాలి. జరిమానాలు విధించాలి. కానీ అధికారులు మాత్రం దేతిరాతలతో ఒక రేటు ఫిక్స్ చేసి తమ వేబుల్లోకి ఇంకొంత సొమ్మును వేసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇందులోకూడా లారీకో రేటు ఫిక్స్ చేసి మరీ వసూలు చేసుకుంటున్నట్లు తెలుపుతున్నారు. ఆన్లైన్ సేవలు అందుబాటులోకి వచ్చినా నాటి నుంచి అయిన రిజిస్ట్రేషన్లు, మంజూరు చేసిన డ్రైవింగ్ లైసెన్సులతో ఉన్నతస్థాయి విచారణ జరిగితే అసలు గుట్టురట్టు కానుంది. ప్రైవేట్ ఏజెంట్ల ద్వారానే పనులు చేయించుకోవాల్సిన అగత్యం జిల్లా వాసులకు తప్పడం. లేదు. ఆన్లైన్ సేవలు అందుబాటులో లేవనే నెపంలో సాంకేతిక కారణాలు చూపి పాత విధానాన్నే అవలంభిస్తుండటం ద్వారా ఫైళ్లతో పాటు పచ్చనోట్ల పద్ధతి ఇంరా ఇక్కడ కొనసాగుతూనే ఉంది. ప్రైవేట్ వాహనాల రిజిస్ట్రేషన్ల మాట ఎలా ఉన్నా వ్యవసాయ ట్రాక్టర్లకు కూడా ముక్కుపిండి మామూళ్ల దండుకోవడం సంబంధిత అధికారులకే చెల్లింది.

**– జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల వాహనాలు కలుపుకొని 2,02,200 ఉన్నాయి...**

| వాహనాలు | సంఖ్య |
|---|---|
| ఆటోరిక్షాలు | 19,103 |
| గూడ్స్ వాహనాలు | 8942 |
| మోటార్ సైకిల్ మోపెడ్స్ | 2496 |
| మోటార్ క్యాబ్స్ | 1855 |
| మోటార్ కార్లు | 17,696 |
| మోటార్ సైకిల్ | 1,22,148 |
| వ్యవసాయ సంబంధిత ట్రాక్టర్లు | 188 |
| వ్యాపార పరమైన ట్రాక్టర్లు | 5967 |
| వ్యవసాయ ట్రాక్టర్లు | 9491 |
| వ్యాపార ట్రైలర్ ట్రాక్టర్లు | 3938 |
| | 2,02,200 |

# మంత్రులు సీరియస్

**(మొదటి పేజీ తరువాయి..)**

అయ్యింది. పట్టణ ప్రాంతాల్లో కేవలం అత్యల్ప స్థాయిలో 54,200 ఇండ్లు మాత్రమే పూర్తయ్యాయి. జిల్లాలోని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్తో పాటు మధిర, సత్తుపల్లి, వైరా మున్సిపాలిటీల పరిధిలోని పట్టణాల్లో సర్వే నత్తనడకగా సాగింది. ఈ పట్టణ ప్రాంతాల్లో ప్రధానంగా రెండు రోజులు పూర్తవుతున్నప్పటికి ఎన్యుమరేటర్లు పూర్తి స్దాయిలో నియమించబడలేదు. నియమించబడ్డ సిబ్బంది కూడా నిధులు ఎడల నిర్లక్ష్యంగా వ్యవహారించారు. పట్టణ ప్రాంతాల్లో సర్వేనత్తనడకగా నడవడం పట్ల జిల్లా కలెక్టర్ ఆయా ప్రాంతాల అధికారులతో రాత్రి పొద్దుపోయే వరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పట్టణ ప్రాంతాల్లో రెండు రోజుల్లో కేవలం 23.7శాతం మాత్రమే స్టిక్కరింగ్ పూర్తవడాన్ని బట్టి చూస్తే రేపటి నుంచి జిల్లా వ్యాప్తంగా జరగనున్న సమగ్ర సర్వేకు పట్టణాల్లో ఆటంకం ఏర్పడే అవకాశం ఉంది. 2011 జనగణనను దృష్టిలో పెట్టుకొని పట్టణ ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాలో గృహాలను అధికారులు అంచనా వేశారు. జనగణన జరిగి 13ఏళ్లు పూర్తవడంతో కుటుంబాల సంఖ్య ఊహించని స్థాయిలో పెరిగిపోయింది. ఈ 13ఏళ్లలో ఉమ్మడి కుటుంబాలు విడిపోవడం అలాగే యుక్తవయస్సుల వారు పెళ్లిళ్లు చేసుకొనిఅనంతరం వేరుగా ఉండటంతో ఈ ఇండ్ల సంఖ్య పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో కూడా ఈ ఇండ్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి బాధిత రహితంగా వ్యవహరించే అధికారులు సిబ్బందిని గాడిన పెట్టే ప్రయత్నం చేయకపోతే జిల్లాలో ప్రభుత్వం 60రోజుల్లో పూర్తి చేయాలనుకున్న సర్వే పట్టణ ప్రాంతాల్లో పూర్తయ్యే అవకాశం లేదు.

**– నేడు జిల్లాలో ఇద్దరు మంత్రుల పర్యటన**

ఖమ్మం జిల్లాలో శుక్రవారం డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలోను, రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించనున్నారు. ఈ సర్వే వారి వారి నియోజకవర్గాల్లో ప్రారంభించనున్నారు. పట్టణ ప్రాంతాల్లో సర్వే నత్తనడకగా నడవడం పట్ల జిల్లాకు చెందిన మంత్రులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్ర స్థాయి అధికారులు కూడా పట్టణ ప్రాంతాల్లో సర్వేను పరుగులు పెట్టించడం ద్వారానే గడువు లోపల పూర్తయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో జిల్లా కలెక్టర్ సర్వేకు సంబంధించిన అన్నిశాఖల అధికారులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి వేగవంతం చేసే పనిలో నిమగ్నమై ఉన్నారు.

# ప్రజల అవసరాలు, పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా రోడ్ల అభివృద్ధి

**బోనకల్, నవంబర్ 07, ప్రభాతవార్త**

ప్రజల అవసరాల మేరకు, పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా రోడ్లను అభివృద్ధి చేసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బోనకల్ మండల కేంద్రంలో పర్యటించి బోనకల్ నుండి ఆళ్లపాడు రోడ్డు వరకు ఎస్టీ.ఎస్.డి.ఎఫ్. నిధులు 15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన రోడ్డు విస్తరణ, పటిష్టపరుచు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎక్కువ కాలం, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా నాణ్యతగా రోడ్డు పనులు చేపట్టాలని, ప్రజల అవసరాలకు తగ్గట్లుగా, పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా జిల్లాలో రోడ్ల నిర్మాణం, వెడల్పు, పటిష్టపరిచే కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పకడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. సర్వే నిర్వహణకు నిర్దేశించిన ఫార్మాట్ లో ఫారం లు సిద్ధమయ్యాయా, సర్వే సిబ్బందికి అవసరమైన పరికరాలు, స్టేషనరీ ఐటెమ్స్ పంపిణీ మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 8 నుంచి ఖమ్మం జిల్లాలో ఇంటింటికి తిరుగుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ ప్రారంభించాలని అన్నారు. ఖమ్మం నియోజకవర్గం వర్గానికి జెడ్పీ డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, ఖమ్మం కార్పొరేషన్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, వైరా నియోజకవర్గానికి ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, మధిర నియోజకవర్గానికి రెవెన్యూ డివిజన్ అధికారి ఖమ్మం నర్సింహారావు, సత్తుపల్లి నియోజకవర్గానికి ఆర్డిఓ కల్లూరు రాజేందర్ లు ఇంచార్జి లుగా ఉంటారని అన్నారు. సర్వే ప్రాముఖ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేయాలని అన్నారు. అసెంబ్లీ ఇంచార్జి అధికారులు ఏదైనా శాఖ నుంచి సరైన స్పందన లేకపోతే సమాచారం అందిస్తారని, వెంటనే పనితీరు మెరుగు పర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్యుమరేటర్లు పూర్తి స్థాయిలో బాధ్యతలను స్వీకరించి సర్వే పనులు ప్రారంభించేలా సన్నద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నియమించిన ఎన్యుమరేటర్లు వెంటనే రిపోర్టు చేసేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వేకు రిపోర్ట్ చేయని ఎన్యుమరేటర్లకు గల కారణాలను సంబంధిత శాఖ అధిపతుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్వే విధులు చాలా తప్పనిసరి అని, ఇది వాలంటరీ పని కాదని తప్పనిసరిగా చేయాల్సిన బాధ్యతని, దీనిపై నిర్లక్ష్యంగా వహించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, సర్వే నిర్వహణకు ప్రాథమికంగా అవసరమైన సామాగ్రి, ప్రశ్నావళి ఫార్మాట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సర్వే నిర్వహణకు నియమించిన ఎన్యుమరేటర్లు విధులకు హాజరయ్యే విధంగా సంబంధిత శాఖాధిపతులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖరశర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.సి.సి. విధుల కోసం శాశ్వత కార్యాలయ భవనం

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం, నవంబర్ 7, ప్రభాత వార్త :**

ఎన్.సి.సి. విధుల కోసం శాశ్వత కార్యాలయ భవనం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నగరంలో పలు స్దలాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఖమ్మం త్రీ టౌన్ లోని పాత డిఈఓ ఆఫీస్ ప్రాంగణం, జిల్లా సబ్ జైళ్ల అధికారి కార్యాలయం ప్రాంగణం స్థలాలను సందర్శించారు. ఆయా ప్రదేశాలను కలియతిరిగి కార్యాలయం విధుల నిర్వహణకు అనుకూలతను కలెక్టర్ పరిశీలించారు. మరింత విశాలమైన స్థలాలను గుర్తించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం స్థానిక కాల్వ ఒడ్డు వద్ద మున్నేరు తీగల వంతెన బ్రిడ్జ్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. వైకుంఠదామం, కాల్వొడ్డు పరిసరాల ప్రాంతాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్లాన్ మ్యాప్ పై అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానికల ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కర్నల్ ఎస్.కె. భద్ర, కర్నల్ నవీన్ యాదవ్, జిల్లా జైళ్ల అధికారి జి. వెంకటేశ్వర్లు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వీఎం. బంజర్‌లో డిసిఎం వ్యాన్ బీభత్సం

**- ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడిపై దూసుకెళ్ళిన డిసిఎం**
**- ప్రాణాపాయం తప్పి, స్వల్ప గాయాలతో బయటపడ్డ బాలుడు..**

*పెనుబల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త*





మండల పరిధిలోని వియం. బంజర్‌లో డిసిఎం వ్యాన్ భీభత్సం సృష్టించింది. వియం. బంజర్ ఎస్సీ కాలనీ వద్ద జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న శిరసాని సుధాకర్‌కి చెందిన ఇంటి ఆవరణలోకి అదుపు తప్పి డిసిఎం వ్యాన్ దూసుకెళ్ళింది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైద్రాబాద్ నుండి విశాఖపట్టణంకి లోడుతో వెళుతున్న డిసిఎం వ్యాన్ గురువారం ఉదయం గం. 7.00ల సమయంలో అతి వేగంగా దూసుకొచ్చింది. వ్యాన్ భీభత్సంతో ఇంటి ముందు భాగంలోకి గచ్చు, ఇంటి ముందు నిర్మించి కాంక్రీట్ కల్వర్ట్ పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఇంటి ఆవరణలో నీటి తొట్టి వద్ద బ్రెష్ చేసుకుంటున్న శిరసాని యశ్వంత్‌కు కల్వర్టు రాళ్ళు తగిలి అయ్యాయి. ప్రమాద సమాయానికి కొన్ని క్షణాల ముందు ఇంటి పనులు ముగించుకుని మహిళ లోపలికి వెళ్ళడంతో పెను ప్రమాదం తప్పింది. గాయపడిన బాలుడిని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ మద్యం మత్తులో లారీను నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రమాద స్థలికి వియం. బంజర్ పోలీస్‌లు చేరుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని లారీను పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. ఈ ఘటనై వియం. బంజర్ పోలీస్‌స్టేషన్‌లో బాలుడి తల్లి ఫిర్యాదు మేరకు ఎస్సై కె. వెంకటేష్ విచారణ చేపట్టారు.

# స్నేహిబంధానికి 'రక్తదానం'తో నివాళులు

**-స్నేహితుడి జయంతి రోజున**
**తలసేమియా వ్యాదిగ్రస్తులకు రక్తదానం**

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*





తమతో ఆడి పాడి కష్టసుఖాల్లో తోడుగా నిలిచిన మిత్రుడు ఓ రోడ్డు ప్రమాదంలో దూరమైన నిజాన్ని మిత్రులు నేటికీ జీర్ణించుకోలేక పోతున్నారు. స్నేహంటే కేవలం జల్సాలకు, వినోదాలకు, అవసరాలకే పరిమితమైన ఈ రోజుల్లో తమ స్నేహం అలాంటిది కాదంటూ తమ స్నేహితుడు దూరమైనా తమవెంటే ఉన్నాడంటూ నేటికీ మర్చిలేకపోతున్నారు. బందాలు బంధుత్వాలు మనిషి జీవించిన ఉన్నంత కాలమేనని మనిషి దూరమైన తర్వాతు రెండు కన్నీటిబొట్లు రాల్చి మర్చిపోతున్న ఈ రోజుల్లో తమ స్నేహబంధం అలా కాదని నిరుపించారు. ఇల్లెందు పట్టణంల 13వార్డుకు చెందిన యువత. గత సంవత్సరం ఓ రోడ్డు ప్రమాదంలో మేకల రాజు అనే యువకుడు మరణించాడు. స్నేహితుడి మరణం తమకు తీరని లోటుగా మిగిలిందని ఆ ప్రాంత యువత ఎంతగానో దు:ఖసాగరంలో తేలిపోయారు. మిత్రుడు దూరమయ్యాడని భావించకుండా తమ స్నేహబందాన్ని మరికొంత మందికి ఆదర్శంగా చూపించాలని భావించారు. వారంతా స్నేహమంటే కేవలం కలిసి తిరగడం సరదాగా గడపడమే కాకుండా స్నేహబందానికి సరైన నిర్వచనం చెప్పాలని తమ మిత్రుడి పేరును సమాజంలో ఓ స్థాయిలో నిలపలాని స్నేహితులందరూ భావించారు. దీంతో తమ మిత్రుడు మేకల రాజు జయంతి రోజున ఆ ప్రాంత యువత అందరూ కలసి రాజు జయంతి రోజున భారీగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేసి తలసేమియా వ్యాదితో బాదపడుతున్న వారిక రక్తాన్ని అందించాలని భావించారు. వెంటనే ఖమ్మం టీఎస్సీఎస్ స్వచ్చంద సంస్థ వారి సహకారంతో మెగారక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్నేహితుడి జయంతిని గుర్తుపెట్టుకుని ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న 13వ వార్డు యువతను ప్రతి ఒక్కరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజు కుటుంబ సభ్యులతో పాటు యువత కేక్‌ను కట్ చేశారు.

## ఆరు సంవత్సరాల క్రితం జరిగిన రూపే కార్డుల
# కుంభకోణంలో నలుగురు రిమాండ్

*తల్లాడ, నవంబర్ 07, ప్రభాతవార్త*

ఆరు సంవత్సరాల క్రితం తల్లాడ పంచాయితీలో రూపే కార్డుల కుంభకోణంలో ఇద్దరు వ్యక్తులతో పాటు పదవీ విరమణ పొందిన ఉద్యోగులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వైరా సీఐ సాగర్ తెలిపారు. తల్లాడ సొసైటీలో రైతులకు పంపిణీ చేయాల్సిన రూపే కార్డులను జిల్లా అధికారులు దాదాపు 740 కార్డులు మంజూరు చేయగా వాటిని తల్లాడ సొసైటీకి పంపిణీ చేయడం కోసం సిబ్బంది తీసుకువచ్చారు. మల్లారంకి చెందిన బెల్లంకొండ చిన్న సైదులు, దుగ్గిదేవర కృష్ణారావులు వాటిని చోరీ చేసి, వివిధ ఏటిఎంలలో, పెట్రోల్ బంక్‌లలో డ్రా చేయటం జరిగిందని వెల్లడించారు. దీంతో కొంత మంది రైతులు తమ రూపే కార్డులను డ్రా చేశారని సెల్‌ఫోన్ ద్వారా మెస్సేజ్‌లు రావడంతో విషయం బహిర్గతం కాగా, అప్పటి పెద్ద మనుషులు ఇద్దరి వద్ద నుండి నగదు వసూలు చేసి అప్పటి సీఈఓ వజ్రాల వీరారెడ్డి, స్టాఫ్ అసిస్టెంట్ డి. సత్యనారాయణరెడ్డిలను మీరు నిర్లక్ష్యం చేశారని, మీరు కూడా కొంత నగదు ఇస్తే కేసు వారిపై ఉంటుందని నమ్మబలికి, వారి వద్ద నుండి కూడా డబ్బులు వసూలు చేసి ఆరు సంవత్సరాల నుండి కాలయాపన చేసిన నేపథ్యంలో ఇటీవల రూపే కార్డుల కుంభకోణం తెర మీదకు రాగా, రెండు రోజుల క్రితం బి. సైదులు, డి. కృష్ణారావులను అదుపులోకి తీసుకుని విచారించగా కార్డుల కుంభకోణంలో సిబ్బంది పాత్ర కూడా ఉందని చెప్పినట్లు తెలిసింది. దీనికి తోడు అప్పట్లో పదవీ విరమణ పొందిన ఉద్యోగులు కూడా రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయడం కోసం కొంత నగదు పెద్ద మనుషులకు అప్పగిస్తున్నట్లు వ్రాత పూర్వకంగా ఇవ్వడంతో అది వారికి శాపంగా తయారైంది. ఈ మేరకు జిల్లా డిసిఓ ఆదేశాల మేరకు తల్లాడ సీఈఓ కె. నాగబాబు రూపే కార్డుల కుంభకోణానికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన నేపథ్యంలో వైరా డిఎస్పీ రెహమాన్ పర్యవేక్షణలో వైరా సీఐ సాగర్ రెండు రోజుల నుండి సొసైటీ కార్యాలయాన్ని పరిశీలించి, ప్రస్తుత సీఈఓను వివరాలు అడిగి తెలుసుకొని, నలుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై బి. కొండలరావు వెల్లడించారు. ఏది ఏమైనా దొంగల పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగిన చందాన కేసు వ్యవహారం నడిచిందని కొందరు వ్యాఖ్యానిస్తుండగా మరి కొందరు ఆరు సంవత్సరాలకైనా నిందితులపై కేసు నమోదైందని వ్యాఖ్యానిస్తున్నారు. గత ఆరు సంవత్సరాల నుండి ముగ్గురు ఎస్సైలు, ముగ్గురు సీఐల ముందు రైతులు తమకు చెందిన రూపే కార్డులు చోరి చేసి డబ్బులు డ్రా చేసుకున్నారని ఆందోళన చేసినా పట్టించుకోని పోలీస్‌లు నాలుగు రోజుల వ్యవధిలో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం చర్చనీయాంశంగా మారింది.

## నేరాలు-దారుణాలు

### పెరటి కోళ్లు యూనిట్ ప్రారంభం



*వేంసూర్,నవంబర్ 7 ప్రభాతవార్త*

వేంసూరు మండలం చౌడవరం గ్రామం నందు గురువ్నార వేంసూరు, సత్తుపల్లి 2మండల సమాఖ్యల మహిళాశక్తి మదర్ యూనిట్ ద్వారా ఆశీల్ రకం 2000, సోనాలి రకం2000 1రోజు కోడిపిల్లలను 1క్కటి 35/ చొప్పున కొనుగోలు చేసి 6వారాలు పాటు పెంచి మహిళా సంఘ సభ్యుల కు పిల్లలకు మంచి పోషక విలువ గల ఆహారం, ఆరోగ్యం అభివృద్ధి కొరకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కోడిపిల్లలు పంపిణీ కార్యక్రమాన్ని గౌరవ డాక్టర్ శ్రీ మట్టా దయానంద్ గారు, ఏఎంసీ చైర్మన్ శ్రీ దోమా ఆనంద్ గారు ప్రారంభించి సభ్యులకు పంపిణీ చేయుట జరిగింది. అందరూ సభ్యులకు జగర్తలతో ఎక్కువ మొత్తంలో లభించేటట్లు చేయాలని సూచన చేశారు. ఆదాయం పెంచే అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా 2మండల్స్ 2000 చొప్పున మొత్తం 4000 పెంచి సభ్యులకు అందచేయుట జరుగును. 6వారాల తర్వాత సోనాలి 1క్కటి 140, ఆశీల్ 105 రూపాయలకు అమ్మకం జరుగును. పెద్దలు రైతులు శ్రీ సోమిరెడ్డి, కే. చంద్రశేఖరరెడ్డి, జగన్మోహనరెడ్డి, ఫైజుద్దీన్, బి. వెంకటేశ్వరవు గారు పాల్గొన్నారు, ఎపిఎం లు బి. శ్రీనివాస్, కే.వి.సుబ్బారావు, సీసీలు ప్రసాదరావు, భాస్కర్, చెన్నారవు షబీర్, రామారావు, శ్రీనివాస్, కృష్ణ, నరేందర్, ఎంఎస్ ప్రెసిడెంట్ రమణ గారు వెంకయమ్మ గారు, అకౌంటన్ట్ అరుణశ్రీ వివోఎలు సురేఖ ప్రసాద్ సత్యం సభ్యులు పాల్గొన్నారు.

### సింగరేణి సంస్థతో మాట్లాడి తల్లాడలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తా

*తల్లాడ, నవంబర్ 07, ప్రభాతవార్త*



తల్లాడ మేజర్ పంచాయితీలో సెంట్రల్ లైటింగ్, డివైడర్ల నిర్మాణాల కోసం సింగరేణి సంస్థతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. గురువారం తల్లాడలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు కూడలిగా ఉన్న తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్‌కు సెంటర్ లైటింగ్ లేకపోవడంతో పాటు డివైడర్ల సమస్య తీవ్రంగా ఉందని, డివైడర్లు ఎత్తు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, త్వరలోనే సింగరేణి సంస్థతో మాట్లాడి నిధుల మంజూరుకు కృషిచేస్తానని, దీనికి సంబంధించి ప్రతిపాదనలను తమకు పంపాలని ఎమ్మెల్యే ఎంపిడిఓ చంద్రమౌళిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఎస్సై బి. కొండలరావు, కార్యదర్శి కృష్ణారావు, కాపా సుధాకర్, రాయల రాము తదితరులు పాల్గొన్నారు.


## మైరాడా ప్రాజెక్ట్

టెండర్ నెం. My BCM 1/2024-25 భద్రాద్రి కొత్తగూడెం, తేది.07-11-2024

**మైరాడా ప్రాజెక్ట్ భద్రాచలం ప్రకటించిన టెండర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎంపిక చేసిన గ్రామముల పరిధిలో మేము చేయుచున్న SMCP ప్రోగ్రాం నందు గల ఎర్త్‌వర్క్ (మట్టి కట్టలు, చెరువు పూడిక తీతల, ఫారం ఫాండ్స్, చెరువుల మరమ్మత్తులు కొత్తవి నిర్మాణం వగైరా) పనులు మిషనరీతో మరియు స్టోన్ వర్క్ చేయుటకు అనుభవం, మిషనరీ గల కాంట్రాక్టర్‌ల నుండి సీల్డ్ టెండర్ కోరడమైనది. ఇతర వివరాలకు మైరాడా భద్రాచలం ప్రాజెక్ట్ ఆఫీస్ భద్రాచలం నందు సంప్రదించగలరు.

| | | |
|---|---|---|
| సెల్ నెం | : | 9493979105 |
| టెండర్ ప్రారంభ తేది | : | 08-11-2024 |
| టెండర్ ముగింపు తేది | : | 12-11-2024 మం॥ 12.30 గం॥లకు |
| సీల్డ్ టెండర్లు తెరుచు తేది | : | 14-11-2024 ఉ॥ 11.30 గం॥లకు |

గమనిక : షరతులు వర్తిస్తాయి మరియు సీల్డ్ రిజిష్టర్ పోస్టు ద్వారా మాత్రమే స్వీకరించబడతాయి.

సం/- ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్
బి.అజయ్

మైరాడా భద్రాచలం ప్రాజెక్ట్
ధరణి సూపర్ మార్కెట్ ఎదురు, చర్ల రోడ్,
భద్రాచలం - 507111
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.




# నమ్మకమైన కమ్యూనిస్టును కోల్పోయాం

**-కొర్సా రమేష్ మృతి సీపీఐ పార్టీకి తీరని లోటు**

**-రమేష్ పాప చదువు బాధ్యత మాదే ..**

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని పెద్దఆర్లగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొర్సా రమేష్ అకాల మృతి సీపీఐ పార్టీకు తీరని లోటని, పార్టీలో నమ్మకమైన నాయకుడిని కోల్పోయామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆర్లగూడెం మాజీ సర్పంచ్ కొర్సా రమేష్ సంతాప సభ గురువారం పెద్దఆర్లగూడెం గ్రామంలో పాయం రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సంస్మరణ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు పలువురు సీపీఐ నాయకులు పాల్గొన్నారు. తొలుత కొర్సా రమేష్ స్థూపాన్ని కూనంనేని ఆవిష్కరించారు. సీపీఐ పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా ఎగురవేశారు. అనంతరం జరిగిన సంతాప సభలో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ... కొర్సా రమేష్ ఒక నిబద్ధతత కలిగిన నాయకుడని, ఈ ప్రాంత ప్రజలకు తన




వంతు సేవలను అందించాడని, 2006లో ఆర్లగూడెం సర్పంచ్‌గా ప్రజల చేత ఎన్నుకోబడిన నాటి నుంచి మంచి ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందాడనికొనియాడారు. చిన్న వయస్సులో గుండెపోటుతో మృతిచెందడం చాలా బాధాకరమని, మృతువుకు ఎవ్వరూ అతీతులు కాదని, బ్రతికి ఉన్నంతకాలం ప్రజలకు చేసిన మంచి మాత్రమే శాశ్వతంగా నిలుస్తుందని రమేష్ సంతాపసభకు హాజరైన ప్రజలను చూస్తే రమేష్ యొక్క మంచితనం గుర్తుకు వస్తుందని, రమేష్ అకాల మృతిచెందిన ప్రజల గుండెల్లో నిలిచిపోయే నాయకుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా కొర్సా రమేష్ కుటుంబానికి సానుభూతిని సంతాపాన్ని తెలుపుతూ రమేష్ కుమార్తె ఉన్నత చదువులకు తాము బాధ్యత తీసుకుంటామని ఆ కుటుంబానికి అండదండలుగా ఉంటామని, భార్య లక్ష్మి, కూతురు లిఖితకు ఆయన భరోసా కల్పించారు.

**-ప్రజల మనిషి కొర్సా రమేష్ :** ఆర్లగూడెం మాజీ సర్పంచ్ కొర్సా రమేష్ అకాల మృతి బాధాకరమని, ఈ ప్రాంత ప్రజలకు మంచి చేసి ప్రజల మనిషిగా పేరుపొందిన నాయకుడు అని, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు కొనియాడారు. రమేష్ స్మారకంగా ఇటీవల ఆర్లగూడెం గ్రామంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో నిర్వహించారు. విజేతలకు ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు చేతులమీదుగా అందించారు. మొదటి బహుమతి కొత్తమారేడుబాక టీంకు రూ.15వేలు, రెండవ బహుమతి పాత మారేడుబాక రూ.7500, మూడవ బహుమతి చెరుపల్లి టీమ్‌కు రూ.3500లు, నాలుగవ బహుమతిగా ఆర్లగూడెం టీంకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు సీపీఐ పార్టీ జిల్లా సమితి సభ్యుడు రావులపల్లి రవికుమార్, రాష్ట్ర సమితి సభ్యుడు కల్లూరి వెంకటేశ్వరరావు,సీపీఐ నాయకులు మీసాల భాస్కరరావు, ఏపూరి వెంకటేశ్వరరావు, మహేష్, కిలిమి ఎల్లారెడ్డి, బొల్లోజు వేణు, తాటిపూడి రమేష్, సీపీయం పార్టీ నాయకులు కారం పుల్లయ్య, మర్మం చంద్రయ్య, సరియం కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కుంజా శ్రీనివాస్, పిలకా వెంకటరమణారెడ్డి, ఆదివాసీ నాయకులు సోయం కామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిబాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని పాతనారాయణరావుపేట గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కూరం ప్రసాద్‌కుటుంబాన్ని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు పరామర్శించారు. ఈ సందర్భంగా భద్రాచలం లయన్స్ క్లబ్ ప్రతినిధి భీమవరపు వెంకట్‌రెడ్డి సహకారంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో అతిధులకు ఇంటి సామాగ్రి, నిత్యావసర సరుకులు, కొంత ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరి ఆదినారాయణ, పిలకా వెంకటరమణారెడ్డి, కృష్ణ, సరియం సీతారాం, జాన్సన్, కూరం వెంకటేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ ఎస్సై, సిబ్బంది

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న మాడుగుల సత్యనారాయణ (హెచ్ జి నెంబర్ 901) సతీమణికి బ్రెయిన్ స్ట్రోక్ రావడం వలన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. ఆమె అనారోగ్య దృష్ట్యా హైదరాబాదులో బ్రెయిన్ సర్జరీ చేయడం జరిగింది. ఇంకా ఆమె పూర్తిగా కోలుకోలేదు, ఆపరేషన్ తర్వాత ప్రతిరోజు ఫిజియోథెరపీ కోసం రూ.30,000 ఖర్చు అవుతుండగా అతని ఆర్థిక స్తోమతను దృష్టిలో ఉంచుకొని, చలించిన భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్, సిబ్బంది ఆధ్వర్యంలో వైద్యం కోసం రూ.22,000లను హోంగార్డ్స్ ఇంచార్జ్ శేషుకు అందజేశారు. హోంగార్డు కుటుంబానికి సహాయం చేసిన ట్రాఫిక్ ఎస్ఐ, సిబ్బందికి హోంగార్డ్స్ తరఫున శేషు ధన్యవాదాలు తెలియజేశారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి గురువారం భద్రాచలం పట్టణానికి చెందిన తాటి సంతోష్‌కిరణ్ రూ.లక్ష విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం కుటుంబసమేతంగా విచ్చేసిన ఈయన ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన పర్యవేక్షకుడు కత్తి శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.



## గ్రామీణ వైద్యులు పరిమితికి మించి వైద్యం చేయరాదు

**వైద్యాధికారి డా.శ్రీదర్**

*చర్ల,ప్రభాతవార్త :*



గ్రామీణ వైద్యులు పరిమితికి మించి వైద్యం చెయ్యరాదని వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ గ్రామీన వైద్యులకు సూచించారు.కొయ్యూరు పిహెచ్ సీలో గురువారం ఆర్ఎంపీ పి.ఎం.పి లతో ఏర్పాఉ చేసిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఆర్ఎంపీలు మరియు పిఎంపీలు పరిధికి మించిన వైద్యం చేస్తున్నారని మా దృష్టికి వచ్చింది ఈ విధానంలో మార్పు రాకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జ్వరం కేసులను సమాచారం అందించాలని తెలియజేశారు అధికమైన యాంటీబయోటిక్స్ వాడరరాదని రిఫరల్ చేసిన కేసుల సమాచారం కూడా తెలియజేయాలని తెలిపారు. ఆర్ఎంపీలు పియంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 20 మంది ఆర్ఎంపీలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామలక్ష్మి సబ్ కమ్యునిటీ ఆఫీసర్ ధర్మారావు హెల్త్ సూపర్వైజర్ కనకదుర్గ రాంప్రసాద్ ల్యాబ్ టెక్నీషియన్ గోపి పాల్గొన్నారు.

## తప్పిన పెను ప్రమాదం

*బూర్గంపహాడ్, నవంబర్ 7,ప్రభాతవార్త:*

బూర్గం పహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురంలోని అను శ్రీ ఇండస్ట్రీస్ కాటన్ జిన్నింగ్ మిల్ నంద పెను ప్రమాదం తప్పింది. ఈవిషయం పై వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం ఉదయం జిన్నింగ్ మిల్ నందు మిషన్లలో పత్తికి నిప్పంటుకుంది. అప్రమత్తమైన సిబ్బంది వెంటనే ఫైర్ సెఫ్టీ ద్వారా మంటలను అర్పి వేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈవిషయం తెలుసుకున్న బూర్గంపాడు ఎస్ఐ ఈ రాజేష్ ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా మిల్లు యాజమాన్యంతో మాట్లాడారు. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంఘటనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం తప్పడంతో అందరు ఊపిరి పిల్చుకున్నారు.

## విజయవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్

**అభినందించిన స్థానిక శాసనసభ్యులు పాయం, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

*బూర్గంపహాడ్, నవంబర్ 7,ప్రభాతవార్త:*



బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో గురువారం డిసిహెచ్ఎస్ రవిబాబు పర్యవేక్షణలో, వైద్యశాల సూపర్డెంట్ ముక్కంటి శ్వరరావు ల ఆధ్వర్యంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేశారు. వైద్యుల బృందం ఈ ఆపరేషన్ వైద్యశాలలో అందుబాటులో ఉన్న పరికరాల తో ఈ ఆపరేషన్ విజయవంతం చేశారు. ఇద్దరు మహిళలకు ఈ ఆపరేషన్ పూర్తి చేశారు. కాగా ఈ వైద్యశాలలో గత 12 సంవత్సరాల నుండి ఎటువంటి ఆపరేషన్ చెయ్యకపోవడం గమనార్హం. ప్రస్తుత వైద్యశాల సూపర్డెంట్ జిల్లా అధికారి సహకారంతో ఈ ఆపరేషన్ విజయవంతం చేయడంతో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందించారు . మండల ప్రజలు ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ ప్రభుత్వ వైద్యశాల లో అవసరమైన వారికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయనున్నట్లు వైద్యశాల సూపరిండెంట్ తెలిపారు. వైద్యులు డాక్టర్ రామకృష్ణ ఎమ్మెస్, డాక్టర్ మల్లేష్ అంతేషియా , నర్సింగ్ సూపర్డెంట్ ఝాన్సీ ,నర్సింగ్ అధికారులు ఎం పద్మ ,సిహెచ్ పద్మ, రేణుక, నర్సులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# బోనస్ పొందాలంటే ప్రభుత్వ నిబంధనలను పాటించాలి : కూనంనేని

### పెనగడప ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంభించిన కూనంనేని

*రుద్రంపూర్, నవంబర్ 7 (ప్రభాతవార్త):*



కొత్తగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వార నిర్వహించబడుతున్న చుంచుపల్లి మండలం లోని పెనగడప ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు గారి చేతుల మీదుగా ప్రారంభించటం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యం నకు బోనస్ ఇస్తుందని, బోనస్ పొందాలంటే తప్పని సరిగా ప్రభుత్వ నింబందనలను పాటించాలని తెలియజేసారు, అలాగే రైతులకు ఎక్కడ ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారిచేసినారు, ఈ సందర్భంగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహకార శాఖ అధికారి సయ్యద్ ఖుర్షిద్ మాట్లాడుతూ... రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకండా జిల్లాలోని రైతులకు అందుబాటులో సహకార సంఘాల ద్వార ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించటం జరిగినది కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని తెలియజేసారు, తప్పకుండా నిబందనల ప్రకారం ధాన్యం ను కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే నే ప్రభుత్వ మద్దతు ధర వర్తిసుందని రైతులకు తెలియజేసారు, సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తామని, రైతులు కూడా సిబ్బందికి సహకరించాలని అధికారులు కూడా సహకరించాలని మిల్లర్లు కూడా రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం ను వెంటనే దిగుమతి చేసుకునే లాగ చర్యలు తీసుకోవాలని కోరినారు, అలాగే ప్రభుత్వ మద్దతు దరాశ" గ్రేడ్ కు రూ. 2320/ అలాగే"ది" గ్రేడ్ ధాన్యం నకు ప్రభుత్వ మద్దతు ధర రూ.2300/ లుగా ఉంటుందని ఇదికాక సన్నరకం ధాన్యంనకు ప్రభుత్వం అధనంగా రూ. 500/ క్వింటాకు బోనస్ ఇస్తూందని, రైతులు ధళారుల ప్రమేయం లేకుండా నేరుగా దగ్గరలోని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ను అమ్మి మద్దతు దరను పొందాలని, తప్పని సరిగా నిబందనల ప్రకారం ధాన్యం యొక్క తేమ శాతం 17 లో ఉండే లాగ రైతులు జాగ్రతలు తీసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ రావు, డిఎంఒ శ్రీనాథ్ బాబు, ఏడిఏ నర్సింహరావు, చుంచుపల్లి మండల ఎంఆర్ఒ పి కృష్ణ ,డిటి ఉమా మాహేశ్వర రావు, టీపీసీసీ సభ్యులు నాగ సీతరాములు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా,చుంచుపల్లి ఏవో రాజేశ్వరి, డిసిసిబ్యాంకు ఖమ్మం బ్రాంచి కొత్తగూడెం మేనేజర్ ఇ శాంతిరాగమయి, సొసైటి ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాథ రావు, సొసైటి డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాస్ రావు, ఏఈఓ మమత, మానిటరింగ్ ఆఫీసర్ జయశ్రీ, ఆడిటర్ హనుమన్ గారు, సంఘ సెక్రటరి వండ్ల సారయ్య, రైతులు కట్టా నాగయ్య, కట్టా సాంబశివ రావు, మన్నే నాగేశ్వర రావు, కట్టా సంతోష్, మన్నెం భద్రయ్య, చిన్న రామయ్య, హమాలీ మేస్త్రి చింతా నాగేశ్వర రావు, రైతులు పాల్గొన్నారు.

# బీజేపీ క్రియాశీల సభ్యత్వాలలో ముందు వరుసలో ఉండాలి

*పాల్వంచ, నవంబర్ 7 (ప్రభాతవార్త):*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం లోని శివనగర్ లోని శివ నగర్ ఫంక్షన్ హాల్ నందు బీజేపీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి ముఖ్య నాయకులు మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమం లో పట్టణ మరియు మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు... కార్యకర్తల కష్టానికి విలువ ఇచ్చే ఏకైక రాజకీయ పార్టీ బీజేపీ నే అని బీజేపీ పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికి మంచి అవకాశాలు ఉంటాయి అని అన్నారు. పూర్తి ఏజెన్సీ ప్రాంతం,అడవులు, విప్లవ భావజాలాలు పూర్తి స్థాయి లో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు వున్న ఈ జిల్లా లో బీజేపీ పార్టీ సెల్ ఫోన్ వీగిశ తో దాదాపు అరవై వేల సభ్యత్వాలకు చేరువగా ఈ జిల్లా ఉంది అంటే అది ఈ జిల్లా బీజేపీ కుటుంబ సభ్యుల కష్ట ఫలితమే అని అన్నారు.ఏ రాజకీయ పార్టీ కి లేని నిజమైన సంస్థాగత నిర్మాణం పటిష్టమైన కార్యకర్తలు కలిగిన పార్టీ బీజేపీ అని అన్నారు. గత రెండు నెలల నుండి పార్టీ సభ్యత్వాల కోసం కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపినారు. మిగిలిన రాజకీయ పార్టీల లాగ వ్యక్తుల కోసం కాకుండా ఈ దేశ అభివృద్ధి కోసం పార్టీ సిద్ధాంతాల కోసం పని చేసే కార్యకర్తలు ఉన్న పార్టీ బీజేపీ అని అన్నారు.ఈ రాష్ట్రము లో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపియ్యడానికి ప్రజలు సిద్ధంగా వున్నారు దానికి ఉదాహరణే బీజేపీ సభ్యత్వాల విషయం లో ప్రజలు చూపే ఆదరణ అని అన్నారు. రాబోవు కాలం లో ఈ తెలంగాణ రాష్ట్రము లో కూడ కచ్చితంగా బీజేపీ ప్రభుత్వమే ఏర్పడుతుందని అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ నాయకులు గోడుగు శ్రీధర్(కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు),మాలోత్ గాంధీ నాయక్ (లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు),భూక్యా రాజేష్ (సుజాత నగర్ మండల అధ్యక్షులు),పోలుజు క్రాంతి (పాల్వంచ మండల అధ్యక్షులు),బండారు చంద్రశేఖర్ (అశ్వాపురం మండల అధ్యక్షులు),గుగులోత్ శంకర్ (ములకలపల్లి మండల అధ్యక్షులు),బాలకిరణ్ (అనపరెడ్డిపల్లి మండల అధ్యక్షులు),లక్కాకుల ప్రశాంత్ (దమ్మపేట మండల అధ్యక్షులు ),ధరావత్ బాలాజీ నాయక్ (టేకులపల్లి మండల అధ్యక్షులు ),గంధం ప్రసాద్ గౌడ్ (పాల్వంచ పట్టణ మాజీ అధ్యక్షులు,కటికల రంజిత్(ఎస్సి మోర్చ రాష్ట్ర నాయకులు

# డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 7 (ప్రభాతవార్త):*

న్యాయవాదుల సంఘం లైబ్రరీ హాల్లో గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ డిజిటల్ లైబ్రరీని ప్రారంభించారు. న్యాయ మూర్తి మాట్లాడుతూ... రాష్ట్రంలో తొలి డిజిటల్ లైబ్రరీ ని కొత్తగూడెం బార్ అసోసియేషన్లో ప్రారంభించడం చాలా శుభపరిణామని న్యాయవా దులు డిజిటల్ లైబ్రరీని సమర్ధవంతంగా వినియోగించుకోవడం ద్వారా తమ వృత్తి నైపుణ్యతను మెరుగువరుచు కోవచ్చునన్నారు. జూనియర్ న్యాయవాదులు సమయం వృధా చేయకుండా రెగ్యులర్గా డిజిటల్ లైబ్రరీలో వచ్చే తీర్పులను చదువుకొని తద్వారా వృత్తిలో మెలకువలను నేర్చుకోవాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో న్యాయ మూర్తులు గొల్లపూడి భానుమతి, ఏ.సుచరిత కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వర రావు, ఎ్స్.డి.సాదిక్ పాషా, సైదుపట్ల ప్రవీణ్ కుమార్, దూదిపాల రవికుమార్,పీపీలు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## మునగ సేద్యంపై రైతులకు అవగాహన కల్పించండి

*చండ్రుగొండ ప్రభాతవార్త*

మునగ పంట సేద్యంపై రైతులకు అవగాహన కల్పించాలని గ్రామ కార్యదర్శిలు ఉపాధి సిబ్బందికి ఎంపీడీవో బయ్యారావు అశోక్ సూచిం చారు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహిం చారు మునగ పంట సేద్యం చేసే రైతులకు ఉపాధి పథకం ద్వారా కల్పిస్తు న్న రాయితీలను వివరించాలన్నారు హరితహారం నర్సరీల నిర్వహ ణపై సమీక్షించారు ఈ సమావేశంలో ఎంపీఓ ఖాన్ పాల్గొన్నారు

## మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలు పంపిణీ

*చండ్రుగొండ ప్రభాతవార్త*

మత్స్యకారులను ఆర్థికంగా ఆదుకునేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులందరికీ ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తహశీల్దార్ బి సంధ్యారాణి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మత్స్య సొసైటీలకు, పంచాయతీ చెరువులకు, మత్స్యశాఖ ద్వారా వచ్చిన ఉచిత చేప పిల్లలను జిల్లా మత్స్యశాఖ అధికారి ఎండి ఇంతియాజ్ తో కలిసి ఆమె మత్స్యకారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను, ఆదుకోవాలనే లక్ష్యంతో మత్స్యకారులందరికి ఉచిత చేప పిల్లలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ చేప పిల్లల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ అధికారి ఇంతియాజ్ మాట్లాడుతూ... చండ్రుగొండ మండల వ్యాప్తంగా 87 వేల చేప పిల్లలను నేడు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో బొచ్చ 30,450, శీలవతి 30, 450, బంగారు తీగ 26, 100, చేప పిల్లలను ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో 11 సొసైటీ సంఘాల చెరువుల్లో ఉండగా, మూడు గ్రామపంచాయతీలు చెరువులు ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 50 శాతం చేప పిల్లల పంపిణీ చేయడం జరిగిందని. మరో పది రోజుల్లో పూర్తిస్థాయిలో చేపల పంపిణీ కార్యక్రమం పూర్తవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్ స్పెక్టర్ ఎస్.కే అక్బర్ బాబా, సీనియర్ అసిస్టెంట్ రఘు, భార్గవ్, మత్స్యకారులు పాల్గొన్నారు.





చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# జూనియర్ అసిస్టెంట్లకు క్యాజువల్ లీవ్ మంజూరు చేయాలి: రజాక్

*రుద్రంపూర్, నవంబర్ 7 (ప్రభాతవార్త):*

సింగరేణి సంస్థలో కొత్తగా నియమించబడిన జూనియర్ అసిస్టెంట్లకు సి.యల్( క్యాజువల్ లీవ్) మంజూరు కోసం కొత్తగూడెం ఏరియా జి.ఎం ఆఫీస్ నందు జనరల్ మేనేజర్ షలేము రాజు కు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్మె మోరాండం ఇచ్చారు. బుధవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ను కలిసి కొత్తగా నియమించబడిన జూనియర్ అసిస్టెంట్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయాలని కోరారు. వీరంతా 2023 సంవత్సరం డిసెంబర్ నెలలో రిక్రూట్మెంట్ చేయడం జరిగింది, వారిని అనివార్య కారణాలవల్ల విధుల నిర్వహణను తాత్కాలికంగా ఆపి మరల 2024 ఫిబ్రవరి ఐదవ తేదీన విధులలోకి తీసుకోవడం జరిగింది వీరికి ఫిబ్రవరిలోనే 15 సిక్ లీవులు మంజూరు చేయడం జరిగింది, కానీ క్యాజువల్ లీవులు 11 జమ కాలేదు, సర్క్యులర్ ప్రకారం వారికి రావలసిన 11 క్యాజువల్ లీవులను వెంటనే జమ చేయగల రని ఐఎన్టియుసి ద్వారా మీకు తెలియజేస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సిహెచ్ సంగారావు( సాగర్) జూనియర్ అసిస్టెంట్ లు లక్ష్మణరాజు, అరవింద్, కిషోర్, సత్యనారాయణ, స్వప్న, సుజిత, మోనిక విజయ్, సలీం, పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలి



*జూలూరుపాడు ప్రభాతవార్త:*

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావాలని సమయపాలన పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ అన్నారు గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా ల్యాబ్ మరియు ఫార్మసీని రికార్డులను పరిశీలించారు ఓపి మరియు ఐపి పేషం ట్లతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసు కున్నారు ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలిం చారు గత కొంతకాలంగా ఆరోగ్య కేంద్రంలో దంత వైద్య సేవలు అందుబాటు లో లేవనే విషయంపై మాట్లాడుతూ త్వరలో దంత వైద్య నిపు ణులను నియమిస్తామని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దుకు పీహెచ్సీ ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా చేయబోతున్నామని ఆయన హామీ ఇచ్చారు సిబ్బంది సకాలంలో విధులకు హాజరై ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు కార్యక్రమంలో వైద్యాధికారి డాక్ట ర్ వెంకటేశ్వర్లు ఫార్మసిస్ట్ తులసీరామ్ ల్యాబ్ టెక్నీషియన్ జగదీష్ హెడ్ నర్స్ వరలక్ష్మి బాయి సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## మత్స్యకారుల సొసైటీలకు చేప పిల్లల పంపిణీ

*జూలూరుపాడు ప్రభాతవార్త:*

మండలంలోని మత్స్యకారుల సొసైటీలకు గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ చేప పిల్లల పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని దీనిలో భాగంగా సొసైటీలకు నూరు శాతం రాయితీపై చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు మండలంలో ఏడు చెరువుల సొసైటీల కు 48,750 చేప పిల్లలను అందించడం జరిగిందని ఈ అవకాశాన్ని సొసైటీ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు జిల్లాలో ప్రత్యేకంగా రెండవ విడత చేప పిల్లలను తెప్పించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి, తాసిల్దార్ స్వాతి బిందు సూపరింటెండెంట్ తాళ్లూరి రవి జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, నాయకులు దుద్దుకూరు మధుసూదన్ రావు , కొదుమూరి కోటేశ్వరరావు, అల్లాడి నరసింహారావు నున్న కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

## బీజీఎఫ్ డైమండ్ జూబ్లీ వేడుకలు




**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 7 - ప్రభాతవార్త:**
బీజీఎఫ్ డైమండ్ జూబ్లీ వేడుకలు సందర్భంగా దివ్యాంగ కుటుంబానికి చేయూతను అందించారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డైమండ్ జూబ్లీ డే,75వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని శ్రీనగర్ పంచాయతీలోని గీతా ఆశ్రమం దగ్గర దివ్యాంగ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందచేయడం జరిగింది. కుటుంబానికి పెద్దదిక్కు లేక ముగ్గురు కుమార్తెలు కూడా దివ్యాంగులు కావడంతో, తల్లి కుమారి పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శీబిసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాసిం, ఉమెన్స్ గిల్డ్ ప్రతినిధులు జ్యోతి రాణి, కళ్యాణి, శ్రీలత తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కానిస్టేబుల్ వీరంగం

### - హాస్టల్ వార్డెన్‌ను చితకబాదిన వైనం
### - అడ్డొచ్చిన విద్యార్థులపై సైతం దాడి
### - ఫిర్యాదు చేసిన విద్యార్థులు

**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 7 - ప్రభాతవార్త:**
మండలంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. అయితే ఆ స్ట్రాంగ్ రూం వద్ద విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ మద్యం మత్తులో గురువారం వీరంగం సృష్టించాడు. కళాశాలలోని ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద ఉండే కానిస్టేబుల్ నానా హంగామా సృష్టించాడు. మద్యం మత్తులో ఉన్న కానిస్టేబుల్ పక్కనే ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్లో దూరి ఔట్సోర్సింగ్ ఉద్యోగి అన్వర్ ను విద్యార్థులను నోటికి వచ్చినట్టు మాట్లాడుతూ హాస్టల్ వార్డెన్ ను చితకబాదాడు. డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ ఇలా చేయడంపై విద్యార్థులంతా కలిసి ఆందోళన చేయడానికి సిద్ధమవుతుండగా లక్ష్మీదేవి పల్లి ఎస్ఐ రమణారెడ్డి అక్కడికి చేరుకొని వారిని శాంతింప చేశారు. ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి అతనిపై చర్యలు తీసుకునే విధంగా చేస్తానని తెలుపటంతో విద్యార్థులంతా శాంతించారు. బాధితులు సదరుకానిస్టేబుల్ పై ఫిర్యాదు చేశారు. సదరు కానిస్టేబుల్ మద్యం తాగడానికి రూ.200 ఇవ్వాలని ప్రిన్సిపాల్‌ను డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

## త్రివేణి లో సర్ సి.వి.రామన్ జయంతి వేడుకలు

**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 7 - ప్రభాతవార్త:**



స్థానిక త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో నోబెల్ బహుమతిగ్రహీత, భారతరత్న పురస్కారం, లెనిన్ శాంతి బహుమతి అందుకున్న భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్.సి.వి. రామన్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను శాస్త్రీయ దృక్పదం అలవరుచుకొని మానవాళి అభివృద్ధికి ఉపయోగపడేలా ప్రకృతిని సంరక్షిస్తూ సైన్స్ అండ్ టెక్నాలజీని వినియోగించి ఉన్నతమైన విద్యార్థులుగా ఎదగాలని త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డా గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో గొల్లపూడి జగదీష్ సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, వై. వి. సురేష్ మరియు వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య ఫాతీమా పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే జారె



**ములకలపల్లి, నవంబర్ 07 ప్రభాతవార్త:**
క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ జాతీయ, రాష్ట్ర స్థాయికి ఎంపికైన స్థానిక టిజిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అభినందించారు. పాఠశాలకు చెందిన గొడ్ల మైత్రీ రాష్ట్రస్థాయిలో జరిగిన అండర్-17 కబడ్డీలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైంది. కాగా సదరు విద్యార్థిని ఈనెల 16 నుండి 20వరకూ మధ్యప్రదేశ్‌లో జరుగు జాతీయ పోటీల్లో ఆడనున్నది. అదే విధంగా పాఠశాలలో అండర్-19 విభాగంలో భావన, అండర్-14 విభాగంలో అంజుశ్రీ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. వీరిని గురువారం ఎమ్మెల్యే జారె అభినందించి శాలువాలతో సత్కరించారు. తగిన తర్ఫీదు ఇచ్చిన పిడి సుజాత, పిఇటి సారికను, విద్యార్థులను ప్రోత్సహించిన ప్రిన్సిపాల్ సునీతలను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం పాఠశాల విద్యార్థినిలతో కలిస మద్యాహ్నాభోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జారే ముత్యాలంపాడు బ్రిడ్జి పనుల సందర్శన



**ములకలపల్లి, నవంబర్ 07 ప్రభాతవార్త:**
అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం మండలంలో విస్తృత పర్యటన చేశారు. ఈ క్రమంలో మండలంలోని ముత్యాలంపాడు, తాళ్ళపాయి బ్రిడ్జిలను రూ.10.05కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే జారె పరిశీలించారు. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టి వరద తాకిడి లేనందున త్వరితగతిన పనులు ప్రారంభించి పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్ భవనంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. మండలంలోని అన్నారం, సీతారాంపురం, గుర్రాలకుంట గ్రామాలను అనుసంధానం చేస్తూ నూతనంగా మూడు బ్రిడ్జిలు, వికె రామవరానికి ఒక బ్రిడ్జి మంజూరి అయ్యాయని రూ.6.90కోట్ల అంచనా వ్యయంతో ఈ బ్రిడ్జిల నిర్మాణాలు చేపట్టబోతున్నామని అన్నారు. అదే విధంగా కమ్మరిపాడు, చాపరాలపల్లి గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణం కూడా త్వరలోనే చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, మాజీ జెడ్పీటిసి బత్తుల అంజి, మాజీ సర్పంచ్‌లు కారం సుధీర్, సున్నం సుధాకర్, శ్రీనివాసరావు, నాయకులు గాదె తిరుపతిరెడ్డి, గుంపుల రవితేజ, సురభి రాజేష్, పాలకుర్తి రవి, వెలకం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివిలో నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి ఆహ్వానం

**ములకలపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:**
ములకలపల్లి కస్తూరా భగాంధీ బాలిక విద్యాలయంలో నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. కెజిబివిలో నైట్ 1 వాచ్‌మెన్(10వ తరగతి పాస్), 1 వంటకుక్ (10వ తరగతి పాస్), 1 స్వీపర్ కమ్ స్కావెంజర్(7వ తరగతి పాస్)లకు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేయు అభ్యర్థులు 01.10.2024 నాటికి 18 సంవత్సరాలు నిండి 45ఏళ్ళ లోపు వారు అయి ఉండాలని ఈనెల 12వ తేదీ లోపు ఎంఇఓ కార్యాలయంలో దరఖాస్తులు సంబంధిత పత్రాలతో సమర్పించాలని సూచించారు.

## ఖోఖో పోటీలకు కంబాలపల్లి విద్యార్థి

**మహబూబాబాద్ రూరల్,నవంబర్7,ప్రభాతవార్త:**
ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి ఖోఖో పోటీలు ఈనెల 6న జరుగగా ఈ క్రీడలో కంబాలపల్లి పాఠశాల విద్యార్థి కారం ముఖేష్ మొదటిస్థానం సాదించారు. ఈ మేరకు ఈ నెల 15,16,17తేదీల్లో తాండూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు వరంగల్ జిల్లా నుండి పాల్గొననున్నట్లు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాద్యాయులు ఎస్.విష్ణువర్ధన్ తెలిపారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## పత్తి మార్కెట్ యార్డును సందర్శించిన మార్కెటింగ్ అధికారులు

**జూలూరుపాడు ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని పత్తి మార్కెట్ యార్డును గురువారం మార్కెటింగ్ అధికారులు వరంగల్ రీజన్ మార్కెటింగ్ శాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్ లు సందర్శించారు ఈ సందర్భంగా వారు పత్తి కొనుగోలు చేస్తున్న బయ్యర్లతో మాట్లాడారు రైతులు తేమ లేకుండా మార్కెట్కు పత్తిని తీసుకురావాలని తద్వారా మంచి రేటును పొందవచ్చు అన్నారు కొన్ని కారణాలవల్ల ఈ ఏడాది పత్తి దిగుబడి తక్కువగా ఉందని రైతులు కొంచెం ఇబ్బందుల్లో ఉన్నారన్నారు బయ్యర్లు సాధ్యమైనంత వరకు ప్రతి రైతులకు రేటు విషయంలో న్యాయం చేయాలని సూచించారు అనంతరం మార్కెట్ యాడ్ ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని వారు పరిశీలించారు మార్కెట్ యార్డుకు పత్తి బాగా వస్తుందని సదుపాయాలు లేకపోవడం లోకే అన్నారు అభివృద్ధికి ప్రతిపాదనలు పంపి సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామని మార్కెట్ అభివృద్ధిపై దృష్టి సారిస్తామన్నారు కార్యక్రమంలో ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి బజారు బయ్యర్లు పెండ్యాల రామ నర్సింహారావు, యాసీన్ తదితరులు ఉన్నారు

## మరునాత దేవాలయంలో ప్రార్థనలు





**కొత్తగూడెం టౌన్, నవంబర్ 7 - ప్రభాతవార్త:**
కొత్తగూడెం పట్టణంలోని రైటర్‌బస్తి గొల్లగూడెంలోని రైల్వే క్వాటర్స్ సమీపంలోని మరనాత పరిశుద్ధ బైబిల్ మిషన్ క్రీస్తు దేవదాస్ చర్చిలో 32న వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చర్చి నిర్వాహకులు ఫాస్టర్ పాల్ అశిర్వాదం దంపతులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా ఫాస్టర్ పాల్ మాట్లాడుతూ ప్రపంచ శాంతికి, మానవాళి మనుడగకు ఏసు మార్గమే సరైన మార్గం అన్నారు. ఏసు చూపిన శాంతి మార్గంలోనే అందరూ పయనించాలని కోరారు. ఆ ఏసు ప్రభువు కృప, మహిమతోనే చర్చిని గత 32 ఏళ్ళుగా నిర్వహిస్తున్నట్లున్న పేర్కొన్నారు. అనంతరం చర్చికి వచ్చి భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## 9 న హెడ్ ఆఫీస్ వద్ద ధర్నా ను జయప్రదం చేయండి

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 7 - ప్రభాతవార్త:**



కాంట్రాక్టు కార్మికుల కు ఇఎస్ఐ కార్డులు వెంటనే ఇవ్వాలి. కాంట్రాక్టు కార్మికుల కి ఇ ఎస్ ఐ కార్డులు , ప్రతీ నెలా ఏడో తేదీ లోప్ జీతాలు చెల్లించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో స్థానిక కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల్లో సంతకాల సేకరణ చేయడం జరిగింది. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వీరన్న, ఎస్సీకెఎస్ సహాయ కార్యదర్శి భూక్యా రమేష్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఇఎస్ఐ కార్డులు ఇస్తామని చెప్పి కాంట్రాక్టు కార్మికులను మోసం చేస్తూ కాలయాపన చేస్తుందని విమర్శించారు. డిల్లీలో జరిగిన జేబీసీసీఐ సమావేశంలో నిర్ణయం చేసి సింగరేణి యాజమాన్యానికి చెప్పినప్పటికీ నేటి వరకు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ముందుగా కాంట్రాక్టర్లకు ఇ ఎస్ ఐ కార్డులు ఇవ్వాలంటే ఆరు నెలల కంట్రిబూషన్ ఇవ్వాలని నిర్ణయం చేసినప్పటికీ సింగరేణి యాజమాన్యం ఎందుకు ఇవ్వడం లేదని అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అట్టి సమస్యల పరిష్కారం కోసం అధికారులకి వినతి పత్రాన్ని అందజేయాలని , కాంట్రాక్టు కార్మికుల వద్ద నుండి సంతకాల సేకరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు శ్యామ్,లిక్కి బాలరాజు, నందిపటి రమేష్,సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఎస్సి కే ఎస్ ) నాయకులు భాస్కర్, గుగులోథ్ సక్రాం, కిషన్, ప్రభాకర్, లెనిన్, రమేష్, సంజీవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## కుటుంబ సర్వేను సమగ్రంగా నిర్వహించాలి

*బోనకల్: ప్రభాతవార్త*

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల తదితర అంశాలపై జరిగే కుటుంబ సమగ్ర సర్వే సమగ్రంగా నిర్వహించాలని తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్స్ కు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ప్రొజక్టర్ ద్వారా సలహాలు, సూచనలు, తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని రూపొందించందన్నారు. ఎటువంటి పొరపాట్లు, తప్పిందాలు జరగకుండా సర్వే చేయాలని ఎన్యుమరేటర్స్ కు, సూపర్వైజర్స్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రురావత్ రమాదేవి, ఎంపిఓ వివిఎస్ శాస్త్రి, ఆర గుగులోత్ లక్ష్మణ్, రమాదేవి, ఏంఈఓ దామాల పుల్లయ్య, ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

## మతోన్మాద బీజేపీకి బుద్ధి చెప్పండి...

*కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:*



నియంతృత్వ పోకడలను అనుసరిస్తున్న మతోన్మాద బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.సీపీఎం మండల 9వ,మహాసభ మండల పరిధిలోని అడవి మద్దులపల్లి గ్రామంలో గురువారం నిర్వహించారు . ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రసంగించారు .సీపీఎం పార్టీ ఒక సిద్ధాంతం కలిగిందని పార్టీలో పనిచేసే కార్యకర్తలు మిలెటెంట్లాగా పని చేస్తారని అన్నారు.నీతి నిజాయితీ నిబద్దత కలిగిన నాయకులు ఎవరైనా ఉంటారంటే అది సీపీఎం పార్టీ కార్యకర్తలే అని అన్నారు.ఎన్నికల సమయంలో బూర్జువ పార్టీలు గ్రామాలలో ఓట్ల కోసం యామమాటలు చెప్పి ఓటర్లను లోబరుచుకునే ప్రయత్నాలు చేస్తారన్నారు.సీపీఎం పార్టీ కార్యకర్తలు పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పార్టీ కోసం పనిచేసే వ్యక్తులు ప్రజా సమస్యల కోసం పోరాటాలు చేసే వ్యక్తులు అన్నారు.బూర్జువ పార్టీలకు బుద్ధి చెప్పి సీపీఎం పార్టీ తరుపున పోటీ చేసే వ్యక్తులకు అమూల్యమైన ఓట్లు వేసి రాబోవు ఎన్నికల్లోగెలిపించుకోవడానికి శాయశక్తుల కృషి చేయాలన్నారు.కామేపల్లి మండలంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేశారని,రాబోవు రోజుల్లో మరిన్ని పోరాటాలు చేసి ప్రజలకు అండగా సీపీఎం పార్టీ కార్యకర్తలు ఉంటారన్నారు.బీజేపీ పార్టీ మతోన్మాదాన్ని పెంచి పోసిస్తుందని ఆ పార్టీకి బుద్ధి చెప్పేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు.అనంతరం పార్టీ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సభలో మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, దుగ్గి కృష్ణ, చింతల రమేష్, మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, జాజిరి శ్రీనివాసరావు, రామారావు, వింజం నాగభూషణం, అడపా రామనాధంగుడ్ల వెంకటేశ్వర్లు, వింజం నాగభూషణం, గుండా వెంకటరెడ్డి, బాదావత్ శ్రీను, అరెం లక్ష్మీ, అడపా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

### మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిసిన రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి



*కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:*

రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ చైర్మన్ కోదండరాం రెడ్డి, డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి గురువారం పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సత్కరించి స్వీట్స్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు,వ్యవసాయ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2లక్షలు అందజేసిన యువకులు

కామేపల్లి,: అడవి మద్దులపల్లి గ్రామానికి చెందిన చింతల లింగస్వామి, ఆయన కుమార్తె కావేరి గత నెల 22న పిడుగుపాటుకు గురై మృతి చెందారు.లింగస్వామి కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో గ్రామానికి చెందిన కన్నెబోయిన నాగేశ్వరరావు వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసి దాతల సహకారం కోరారు. వివిధ హోదాలో ఉన్న నాయకులందరి సహకారంతో రూ.2లక్షలు వసూలు చేసి గురువారం లింగస్వామి చిన్న కుమార్తె కార్తీక పేరు మీద ఫిక్స్‌డ్ చేసి పత్రాలను బాధిత కుటుంబానికి అందజేశారు.


## ట్రాఫిక్ కు అనుగుణంగా రోడ్ల :విక్రమార్క

*బోనకల్, నవంబర్ 07:*

ప్రజల అవసరాల మేరకు, పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా రోడ్లను అభివృద్ధి చేసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బోనకల్ మండల కేంద్రంలో పర్యటించి బోనకల్ నుండి ఆళ్లపాడు రోడ్డు వరకు ఎస్టీ.ఎస్.డి.ఎఫ్. నిధులు 15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన రోడ్డు విస్తరణ, పటిష్టపరుచు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎక్కువ కాలం, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా నాణ్యతగా రోడ్డు పనులు చేపట్టాలని, ప్రజల అవసరాలకు తగ్గట్లుగా, పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా జిల్లాలో రోడ్ల నిర్మాణం, వెడల్పు, పటిష్టపరిచే కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 7 - ప్రభాతవార్త:*




డాక్టర్ బీఎస్‌రావు ఆధ్వర్యంలో మెగా వీఐపీ డిపార్ట్‌మెంటల్ క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం నుంచి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి మ్యాచ్ పోలీస్ వర్సెస్ డాక్టర్స్ మధ్య జరుగుతుంది. డాక్టర్ బీఎస్ రావు ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ జరగనుందని తెలిపారు. స్థానిక ప్రకాశం స్టేడియంలో ఈ నెల 8,9,10,11 తేదీల్లో పోటీలు జరగనున్నాయని, సీజన్ 1లో జుడీషియల్, కలెక్టరేట్, పోలీస్, సింగరేణి, ఫారెస్టు, టీజీఎస్‌పీ బెటాలియన్, మీడియా1,మెడికల్,ఎడ్యుకేషన్, ఎలక్ట్రిసిటీ, పంచాయతీరాజ్, మీడియా2 జట్ల మధ్య జరగనుందని తెలిపారు.

## టేబుల్ టెన్నిస్ బోర్డ్స్ ప్రారంభం

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 7 - ప్రభాతవార్త:*

జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయం ఆధ్వర్యంలో శ్రీనివాసనగర్ కాలనీ, పాల్వొంచ లోని మినీ స్టేడియంలో లక్ష రూపాయలతో కొనుగోలుచేసిన రెండు టేబుల్ టెన్నిస్ బోర్డ్స్ ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు క్రీడాకారులతో కలిసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీ. కూనంనేని సాంబశివరావు గారు మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో యువత ఎక్కువగా చదువు పట్ల, ఉద్యోగాల కొరకు ఎంతో వ్యప్రయాసాలు పడుతున్నారు అని, క్రీడల పట్ల సమయం కేటాయించటం లేదు అని తద్వారా అనేక ఒత్తిడిలకు గురి అవుతున్నారు అని, ఒత్తిడి జయించటానికి క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయి అని ప్రతి వ్యక్తి ప్రతి రోజు కనీసం 30 నిమిషాలపాటు ఏదో ఒక క్రీడను ఎంచుకొని మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండాలని, శాసనసభ్యులుగా గెలుపొందిన నాటినుండి నేటి వరకు క్రీడలకు తగు ప్రాధాన్యం కలిపిస్తూన్నాను అని రానున్న రోజులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను క్రీడా హబ్ గా చేస్తానని తెలియచేసారు. ఇటీవల జరిగిన 68 వ శీబిసి। రాష్ట్ర స్థాయిలో గీ19 ఆర్చరీ విభాగంలో 2 ప్లేస్, 14 ఆర్చరీ విభాగంలో 2వ ప్లేస్ సాదించి గుజరాత్ లో జరగబోయే జాతీయ స్థాయికి ఎంపిక అయిన యం.చరణ్ యం. కార్తి వర్మ లను అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా గెలుపొంది జిల్లాకు మంచి పేరు తీసుకోనిరావాలని తెలియచేసారు. ఈ కార్యకమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి యం. పరంధామ రెడ్డి, సెక్రటరీ వాసిరెడ్డి నరేష్, అథ్లెటిక్స్ సెక్రటరీ మహిధర్, టెన్నిస్ సెక్రటరీ యుగంధర్, బాక్సింగ్ సెక్రటరీ రమేష్, ఆర్చరీ కోచ్ కళ్యాణ్, కోచ్ లు నాగేందర్ మల్లికార్జున్, క్రీడాకారులు పాల్గొన్నారు.

### యాష్ ప్లాంట్ గిరిజన కాంట్రాక్టర్లకు న్యాయం చెయ్యాలి...

*పాల్వంచ టౌన్, నవంబర్ 7 - ప్రభాతవార్త:*

కేటీపీఎస్‌కు సంబంధించిన యాష్‌ప్లాంట్ కాంట్రాక్టు పనులను స్తానిక నిర్వాసిత గిరిజన కాంట్రాక్టర్లకే అప్పగించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. కటీపీఎస్ ప్లాంట్ గేటు ముందు రిలే నిరాహార దీక్ష చేస్తున్న గిరిజన కాంట్రాక్టర్లకు బీజేపీ పార్టీ తరుపున బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. ప్లాంట్ చుట్టు పక్కల కాలుష్య గ్రామాలు అయిన కారకవాగు, సూరారం, పూనుకుల,పుల్లాయిగూడెం గ్రామాలకు చెందిన చదువుకున్న నిరుద్యోగ గిరిజన యువకులు బ్రతుకు తెరువుకోసం ప్రక్కనే ఉన్న కేటీపీఎస్‌లో ఉద్యోగాలు రాకపోవడంతో కేటీపీఎస్ నుండి వెలువడే బూడిద తరలింపుకు ప్రభుత్వం నుండి అన్ని రకాల కాంట్రాక్టర్ లైసెన్సు లు పొంది గత అనేక సంవత్సరాలుగా పాండ్ యాష్ తరలింపుకు కాంట్రాక్టర్ పనులు చేసుకుంటు సుమారు 80 మంది జీవిస్తున్నారు అన్నారు. ప్రభుత్వాలు గతంలో గిరిజనేతరులకు ఈ పాండ్ యాష్ తరలింపు కు అనుమతులు ఇవ్వడం తో కొందరు ఈ కేటీపీఎస్ కాలుష్య గ్రామాలకు సంబందించిన గిరిజన కాంట్రాక్టర్‌లు హై కోర్ట్ లో కేసు వేసి ఈ కాలుష్య గ్రామాలు పూర్తిగా 1/70 యాక్టు పరిధిలో ఉన్నాయి కాబట్టి కేవలం ఈ పాండ్ యాష్ తరలింపు కు సంబందించిన కంట్రాక్టర్ పనులు అర్హత కలిగిన గిరిజనులకు మాత్రమే ఇవ్వాలని హై కోర్టు నుండి ఉత్తర్వులు తెచ్చుకున్నారు అన్నారు.కోర్టు ఆర్డర్ ప్రకారం కేటీపీఎస్ కాలుష్య గ్రామాల గిరిజన కాంట్రాక్టర్ ల గుర్తింపు ఐటీడీఏ పీవో ఎంపిక చేస్తారని, ఐటీడీఏ వారికి సుమారు 77 దారకస్తులు వచ్చినాయి దానిలో 39 మంది ని ఎంపిక చేసినారు కానీ టి ఎస్ జెన్కో యాజమాన్యం అటు ఐటీడీఏ వారి ఎంపికను రాష్ట్ర హై కోర్టు ఆర్డర్ ను పక్కన పెట్టి అధికార పార్టీ నాయకుల ఒత్తిడి తో కొందరికే పాండ్ యాష్ తరలింపు పనులు కట్టబెప్పినారని అన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## సమగ్ర కుటుంబ సర్వేకి సహకరించాలి



*ముదిగొండ మండలం నవంబర్ 7*

ఖమ్మం జిల్లా డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు ముదిగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ముదిగొండ తహశీల్దార్ సునీత ఎలిజబెత్ ఆధ్వర్యంలో సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాది రాజకీయ కుల సర్వే లో భాగంగా ఎన్యుమరేటర్స్, సూపర్ వైజర్స్ కు కుటుంబ సర్వేలో ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పిస్తూ.. ఏర్పాటు చేసిన సమావేశంలో వివరిస్తూ... సలహాలు సూచనలు తెలియజేస్తున్న మండల తహశీల్దార్ సునీత ఎలిజబెత్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ శ్రీధర్ స్వామి అనంతరం ఇంటి పన్ను కడితేనే కుల గణన అంటూ ఇంటి పన్ను కి కుల గణన కి ముడి పెడుతున్నట్లు మండల ప్రజలు తహశీల్దార్ దృష్టికి తీసుకురావడంతో కుల గణన కి ఇంటి పన్నుకి అసలు సంబంధం లేదని ఈ సమావేశంలో తేల్చి చెప్పారు. అలాగే సర్వే చేయడానికి వచ్చే ఎన్యుమరేటర్‌కు పూర్తిస్థాయిలో వివరాలు అందించాలన్నారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని సమగ్రంగా చేపట్టాలని, ఈ కార్యక్రమంలో ఆర్ఐ వహీదా సుల్తానా,మండల విద్యాశాఖ అధికారి రమణయ్య, మండల పంచాయితీ అధికారి వాల్మీకి కిషోర్ తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



*(మధిర రూరల్, నవంబర్ 7 ప్రభాతవార్త)*

అనారోగ్యంతో వివిధ ఆస్పత్రిల్లో చికిత్స పొంది ప్రభుత్వ సహాయం కోసం అర్జీ చేసుకున్న లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కేశవ్ భవన్ లో జరిగిన కార్యక్రమంల్టో ఉపముఖ్యమంత్రి, మల్లు భట్టి విక్రమార్క ద్వారా మంజూరైన రూ.630000 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ లబ్దిదారులకు అందచేశారు. లబ్ధిదారుల్లో మధిర 2, సిద్దినేని గూడెం, రొంపిమళ్ళ, కంభంపాడు, మల్లారం, రాయపట్నం, నక్కల గరువు, మడుపల్లి, మాటూరుపెట, మహాదేవపురం, సిరిపురం గ్రామాలకు చెందిన వారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో చావా వేణు దారా బాలరాజు అద్దంకి రవికుమార్ దుంప వెంకటేశ్వర రెడ్డి ఆదూరి శ్రీనివాస్ బాణావత్ వెంకటరమణ నాయక్ కర్నాటి రామారావు, నిడమనూరి వంశీకృష్ణ, పులిబండ్ల చిట్టిబాబు, ముమ్వ వెంకయ్య బాబు, పత్తేపరపు సంగయ్య షేక్ జహంగీర్ తలుపుల వెంకటేశ్వర్లు, మోదుగు బాబు, ఆదిములం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, డేవిడ్, లక్ష్మారెడ్డి, పాల్గొన్నారు

# రహదారి లేక, వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న గిరిజనులు





## అత్యవసర వైద్యం అందాలంటే జట్టి కట్టాల్సిందే

## అటవీశాఖ అనుమతులు లేక మధ్యలోనే నిలిచిపోయిన రహదారి పనులు

**పినపాక, ప్రభాతవార్త**

మండల పరిధిలోని వలస ఆదివాసి గ్రామమైన ఉమేష్ చంద్ర నగర్ కు సరైన రహదారి సౌకర్యం లేక స్థానిక గిరిజన ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం వస్తే చాలు స్థానిక గిరిజనలు వారి నిత్య అవసరాల కోసం బయటికి రావాలంటే కనీసం ద్విచక్ర వాహనంలో కూడా రాలేని పరిస్థితిలలో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. రహదారి మార్గం సరిగ్గా లేకపోవడంతో బుధవారం తెల్లవారు జామున గ్రామానికి చెందిన మడివి రామకృష్ణ భార్య మడివి అడిమి అనే గర్భిణీ మహిళ ప్రసవం కోసం జానంపేట ప్రాథమిక వైద్యశాలకు వెళ్ల క్రమంలో మార్గమధ్యంలోనే ప్రసవించింది. బుధవారం తెల్లవారు జామునే ఆమెకు నొప్పులు ఎక్కువ కావడంతో వైద్య సేవలు అందించే క్రమంలో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం ఇవ్వడం జరిగింది. సమయానికి 108 వాహనం వచ్చినప్పటికీ గ్రామంలోకి వెళ్లడానికి సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో గ్రామానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరం అవతల వాహనం ఆగిపోవాల్సి వచ్చింది. వాహన వద్దకు తీసుకోవడానికి ఎటువంటి సౌకర్యం లేకపోవడంతో నెలలు నిండిన గర్భిణీ మహిళను ఇద్దరు వ్యక్తుల సహాయంతో జట్టి కట్టుకొని తీసుకొని వెళ్తున్న క్రమంలో బాధిత మహిళ మార్గమద్యంలోనే ప్రసవించింది. మెరుగైన వైద్య సేవల నిమిత్తం మాతా, శిశువులను జానంపేట ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలకు తరలించగా వారికి వైద్యులు వైద్యసేవలను అందించారు. ఏటువంటి అత్యవసర అత్యవసర వైద్య సేవలు కావాలన్నా ద్విచక్ర వాహనం లేదా జెట్టి కట్టుకునే సమీపంలో ఉన్న ప్రభుత్వ వైద్యాశాలకు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని స్థానిక గిరిజనులు వాపోతున్నారు. ప్రజలు ప్రతిరోజు గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించడానికి కనీసం ఆశా వర్కర్ కూడా లేకపోవడం ఒక కారణం అయితే, స్థానిక గిరిజనులకు వైద్యంపై తీసుకోవాల్సి న జాగ్రత్తలపై పూర్తిస్థాయిలో అవగాహన లేక, నాటువైద్యం ఆసక్తి ఉండటం మరో కారణం అని చెప్పొచ్చు. గత ప్రభుత్వం హయంలో ఏజెన్సీ ప్రత్యేక నిధులతో (ళీగి ళీదీసీ) టీ కొత్తగూడం గ్రామం నుంచి దుగునేపల్లి గ్రామానికి మధ్యలో సుమారు 6 కిలోమీటర్లు రహదారి నిర్మాణం కోసం సుమారు 7 కోట్ల రూపాయల ఏజెన్సీ అభివృద్ధి నిధులు మంజూరు అయ్యాయి. రహదారి పనులు చేపట్టిన సంబంధిత కాంట్రాక్టర్ టీ కొత్తగూడెం నుంచి కొంతవరకు రహదారి పనులు చేపట్టి అదేవిదంగా దూగినేపల్లి నుంచి కొంతమేరకు పనులను చేపట్టినప్పటికీ రహదారి మధ్యలో కొంత భూభాగం ఆదివాసీ గ్రామం అయినా ఉమేష్ చంద్ర నగర్ గ్రామం వెళ్లే సమీపంలో రిజర్వడ్ ఫారెస్ట్ (ఆటవిశాఖ) పరిధిలో ఉండటం కారణంగా అనాడు అటవీ శాఖ నుంచి ఎటువంటి అనుమతులు అధికారికంగా లేకపోవడం కారణంగా రహదారి పనులను కాంట్రాక్టర్ వదిలి వేయడంతో నిర్మాణం పనులు మధ్యలోనే ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో రాష్టంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు వెంటవెంటనే రావడంతో నిధులు మంజూరు కాకపోవడం, సంబంధిత అధికారులు అటవీశాఖ నుంచి అనుమతులు తీసుకోపోవడం వలన రహదారి పనులు పూర్తిగా మరుగునపడ్డాయి. పోలీస్ శాఖ, పంచాయతి రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఆదివాసి గ్రామాలలో ఆదివాసీ గిరిజన ప్రజలకు సాగునీరు, విద్యుత్ సౌకర్యాలు లాంటి మోలిక వసతులు కల్పించినప్పటికీ సరైన రహదారి మార్గం లేక అత్యవసర సేవలను వారు అందుకోలే కపోతున్నారు. జిల్లా ఉన్నత అధికారులు వెంటనే స్పందించి ఆగిపోయిన రహదారి పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, తమ గ్రామ ప్రజలకు విద్య, వైద్యంతో పాటు అత్యవసర సేవలను కల్పించాలని, స్థానికంగా వైద్య సిబ్బందిని నియమించాలని ఆదివాసీలు అధికారులను వేడుకుంటున్నారు.



# అయ్యప్పస్వామి పడి పూజలో మాజీ మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 7, ప్రబాతవార్త:**

నగరంలో అష్టలక్ష్మి దేవాలయం నందు బిక్కసాని జస్వంత్‌స్వామి నిర్వహించిన అయ్యప్పస్వామి పడి పూజ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్పస్వామి మాల 41రోజులు అతినిష్టతో నియమాలతో వేస్తారని పవిత్ర హృదయంతో దేవుణ్ణి ప్రార్ధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నగర అద్యక్షులు పగడాల నాగరాజు, మాజీ సుడా చైర్మన్ బచ్చువిజయ్‌కుమార్, కార్పొరేటర్లు ప్రశాంతి లక్ష్మి, నాగండ్ల కోటేశ్వరరావు, కూరాకుల వలరాజు, చిరుమామిళ్ల లక్ష్మి, నాగేశ్వరరావు, నాయకులు సంతోష్, సాయి, దిలీప్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులకు సకల సౌకర్యాలు

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు చదువు, నాణ్యమైన భోజనంతో పాటు విద్యార్థుల యొక్క సామాన్లులు భద్రపరచుకోవడానికి బీరువాలు, డైనింగ్ టేబుల్ సెట్స్ అందించడంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందనీ ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు తన చాంబర్లో ఆశ్రమ పాఠశాలలకు బీరువాలు డైనింగ్ సెట్స్ సరఫరా చేయుటకు టెండర్ బాక్స్ తెరిచి టెండర్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలకు బీరువాలు డైనింగ్ సెట్స్ సరఫరా చేయడానికి వరంగల్ భద్రాచలం, ఖమ్మం, నల్గొండ నుండి టెండర్లు దాఖలు చేశారని టెండర్లు చూపిన రేట్లు కాక అతి తక్కువ ధర కోడ్ చేసిన ఏజెన్సీలకు ఈ సామానులు సరఫరా చేయడానికి కమిటీ సభ్యుల సమక్షంలో ఆమోదించడం జరిగిందని, టెండర్ సమయంలో చూపిన సామాన్లను మాత్రమే ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేయాలని, నాసిరకంగా ఉన్న సామానులు సరఫరా చేసినట్లు మా దృష్టికి వస్తే ఏజెన్సీలను రద్దు చేయడమే కాక శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిఎంజిసిసి సమ్మయ్య ఏటిడిఓ సత్యవతి, భాష, ఏజెన్సీల యజమానులు తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో నేర ప్రవృత్తి కట్టడికి చర్యలు

**క్రైమ్ ఖమ్మం నవంబర్ 7 ప్రభాతవార్త:**

సమాజంలో పెరిగిపోయిన నేర ప్రవృత్తి కట్టడకి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్ తెలిపారు, అత్యవసర పరిస్థితుల్లో ప్రధానంగా మహిళలు బాలికలు విద్యాలయాల్లో నిర్దేశించిన ప్రదేశాల్లో ఒంటరిగా ఉన్న సందర్భంలో పోలీస్ సహకారం తీసుకోవాలని సూచించారు, దొంగతనాలు అనుమానస్పద మరణాలు మహిళలపై వేధింపులు రోడ్డు రోడ్డు ప్రమాదాల కేసుల్లో పోలీస్ శాఖ కీలకంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు, కొంతమంది వ్యక్తులు డయల్ హండ్రెడ్ విషయాల్లో సరైన అవగాహన లేకపోవడం వల్ల అనవసర కాల్స్ చేసి సమయాన్ని వృధా చేసుకోవద్దని హితవు పలికారు,

# పత్తి మార్కెట్లో సిసిఐ కౌంటర్ ప్రారంభించాలి

## పత్తి రైతులకు అన్యాయం జరిగితే సహించం

## సిపిఎం రైతు సంఘం నేతలు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**



ఖమ్మం పత్తి మార్కెట్లో పత్తి రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని ఇక్కడ సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిపిఎం రైతు సంఘం రాష్ట్ర నాయకులు పోతేనేని సుదర్శన్ రావు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు నాయకులు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం పత్తి మార్కెట్ ను సందర్శించిన రైతు నేతలు మార్కెట్లో దగా పడుతున్న రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తేమశాతం ఎక్కువగా ఉందంటూ క్వాలిటీ సరిగా లేదంటూ అనేక కొర్రీలు పెడుతూ పత్తి వ్యాపారులు అతి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ఫలితంగా పత్తి రైతులు దారుణంగా నష్టపోతున్నారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు 7000 పైచిలుకు ధర ఉండగా ప్రస్తుతం ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఐదు వేలకు మించి వ్యాపారులు చెల్లించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతు నేతలు ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సిసిఐ కేంద్రం ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధర వారికి లభించే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం ప్రకృతి వైపరీత్యాలతో పత్తి దిగుబడి భారీగా తగ్గిపోయి రైతులు ఇప్పటికే నష్టాల్లో ఉండగా కొంతమంది దళారులు పత్తి క్వాలిటీ బాగాలేదంటూ వారి నోటికాడి కూడు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని దీన్ని అడ్డుకొని తీరాలని మార్కెట్ అధికారులను డిమాండ్ చేశారు. రైతుల సమస్యపై నిర్లక్ష్యం చేస్తే తమ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి శ్రీకాంత్ తో పాటుగా పలువురు రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంగారు రుణాల్లో మనమే టాప్




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్

## రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన ఖమ్మం డిసిసిబి

## సహకార బ్యాంకుల ద్వారా రూ. 602 కోట్లు రుణాలు

## బ్యాంకు మేనేజర్లు సిబ్బందిని అభినందించిన పాలకవర్గం




**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

గోల్డ్ లోన్స్ ఇవ్వడంలో ఖమ్మం డిసిసిబి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. ఖమ్మం డిసిసిబి పరిధిలో దాదాపు 602 కోట్ల రూపాయల రుణాలను బంగారం తాకట్టు పెట్టుకొని అందించారు. ఈ సందర్భంగా ఖమ్మం డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, సీఈఓ వసంతరావులు బ్యాంకు అధికారులు, మేనేజర్లు ,సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ , ఇది బ్యాంకు మేనేజర్లు సిబ్బంది సమిష్టి కృషితో సాధ్యపడిందన్నారు . రాష్ట్రస్థాయి లో మొదటి స్థానం దక్కడంపై ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. కష్టపడి పని చేసిన వారందరికీ పాలకమండలి అభినందనలు తెలియజేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం తొమ్మిది డిసిసిబిలు ఉన్నాయి. ఇప్పటివరకు కరీంన గర్ జిల్లా మొదటి స్థానంలో ఉండగా ,దాన్ని అధిగమించి ముందుకు సాగటం విశేషంగా చెప్పవచ్చు . ఈ బ్యాంకులో రైతులతో పాటు వివిధ వర్గాలకు చెందిన ఖాతాదారులు ఉన్నారు .కొన్ని నెలల నుంచి బంగారం తాకట్టు రుణాలపై బ్యాంకు విస్తృతంగా ప్రచారం చేసింది. కేవలం పది నిమిషాల్లోనే మంజూరు చేస్తామని ప్రకటించి, దాన్ని పక్కాగా అమలు చేసింది . దీంతో డిష్ ఇవి బ్యాంకు శాఖలో అనేకమంది ఖాతాదారులు , రైతులు ఈ రుణాలు తీసుకున్నారు. నిబంధనలు చాలా సరళంగా ఉండటం , వెళ్లగానే ఆలస్యం చేయకుండా మంజూరు చేసి, బకాయిలు లేదా , నెలవారి వాయిదాలు చెల్లించిన ఆభరణాలను విడుదల చేయటం వల్ల రుణాలు తీసుకునే వారి సంఖ్య పెరిగింది. ప్రత్యేకతలు... గోల్డ్ తాకట్టుపై 25 లక్షల రూపాయల వరకు వెంటనే రుణ సదుపాయం. ఎక్స్ప్రెస్ గోల్డ్ లోన్ కు గ్రామ కు రూపాయలు 5200, సాధారణ బంగారానికి గ్రామ కు 5000 వెంటనే అనగా 10 నిమిషాల్లో రుణం పొందుతున్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో 50 డిసిసిబి బ్రాంచ్లు ఉన్నాయి. ఖమ్మం 27 భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 19 , ములుగు జిల్లాలో 2, మహబూబాబాద్ 2 శాఖలు ఉన్నాయి. మంజూరు చేసిన మొత్తం రుణాలు రూపాయలు 602 కోట్లు, కాగా అందులో ఖమ్మం జిల్లా ఏన్కూర్ బ్రాంచ్ పరిధిలో అత్యధికంగా 27.90 కోట్లు బంగారంరుణాలు ఇచ్చారు. బ్రాంచ్ మేనేజర్ మంజూష ను జిల్లా డిసిసిబి పాలక మండలి తో పాటు ఉన్నతాధికారులు అభినందించారు .



# పిఎంహెచ్ వర్కర్ల ఆకలి కేకలపై ఎమ్మెల్యేలు స్పందించాలి

## -ఐటిడిఎ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆకలికేక దీక్షలు ప్రారంభం

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :**

పీఎంహెచ్ హాస్టల్ వర్కర్ల ఆకలి కేకలపై ఎమ్మెల్యేలు స్పందించి బకాయి జీతాలు ఇప్పించే విధంగా ముఖ్యమంత్రి పై ఒత్తిడి చేయాలని సిఐటియు అనుబంధ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్ డైలీ వేజ్, ఔట్ సో ర్సింగ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. గురువారం 17 నెలల బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ ఐటీడీఏ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో పీఎంహెచ్ హాస్టల్ వర్కర్ల ..ఆకలి కేక రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మచారి, జిల్లా కోశాధికారి జి పద్మ మాట్లాడుతూ .. గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు రావలసిన బకాయి జీతాలు చెల్లించే విషయంలో గిరిజన ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవాలని గిరిజన కార్మికుల ఆకలి బాధలు తీర్చాలని డిమాండ్ చేశారు.. ప్రజాపాలనఅంటూ గొప్పలు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వంలో 22 నెలలుగా జీతాలు లేకుండా గిరిజన కార్మికుల పస్తులు ఉంటుంటే ఎలా ప్రజాపాలన అవుతుందని సమాధానం చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా పాలనలోనూ, మంత్రులకు గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు ఇచ్చిన వినతి పత్రాలకు సమాధానం ఇచ్చే పరిస్థితి కూడా ప్రభుత్వం దగ్గర లేదని, తక్షణమే ప్రభుత్వం బకాయి జీతాలు మొత్తం చెల్లించాలని కోరారు.లేదంటే భవిష్యత్తులో జరిగే సమ్మెకు ఐటిడిఏ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లాకార్యదర్శి హీరాలాల్,సిఐటియునాయకులు యన్.నాగరాజు,నాయకులు జలందర్, రామ, శ్యామల, జయ, సుభద్ర, రాజ్యలక్ష్మి, స్వరూప, ఉదయలక్ష్మి, మున్నా ,కృష్ణ, రాజేష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# 19వ డివిజన్ డివిజన్లో ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే

**ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 7 ప్రభాత వార్త**

19వ డివిజన్లో గురువారం ఇంటింటి సర్వే ను స్థానిక కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ స్టిక్కరింగ్ వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ చామకూరి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల వివరాలను తెలుసుకునేందుకు ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. అలాగే ప్రతి ఇంటికి స్టిక్కర్ అతికించి కుటుంబ సర్వే చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుమ గారు, డివిజన్ జవాన్ నాగరాజు,కొమ్మినేని శివరామ్ , మునగాల బాలు, ఎస్.కె యాకూబ్ పాషా, తన్నీరు రాజు, ఏర్పుల డేనియల్, కొమ్మినేని మోషి, తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సర్వేను జయప్రదం చేయండి

## అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్




**ఖమ్మం అర్బన్ నవంబర్ 7 ప్రభాతవార్త**

ఈనెల ఆరవ తారీకు నుండితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, ముఖ్యంగా బీసీలుయొక్క స్థితిగతులు జనాభా వివరాలు పూర్తిగా తెలియడం ద్వారా రాజ్యాంగం నుండి సంక్రమించే హక్కులు అధిక జనాభా గలిగిన బీసీలకు వచ్చే అవకాశం ఉందని, కావున అధికారులకు సహకరించవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం అఖిలభారత యాదవ మహాసభ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ...గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 2014 ఆగస్టులో చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే ద్వారా బీసీల శాతం 61 ఉన్నదని తేలింది. కానీ దాన్ని గత ప్రభుత్వం ఆ సర్వే ని బయటపెట్టకుండా బీసీలకు రావాల్సి న హక్కులను రాకుండా అణగదొక్కడం జరిగిందని,బీసీల జనాభా ఎక్కువ ఉన్నదని తెలిస్తే హక్కుల కోసం పోరాటం చేస్తారని, వెనుకబడిన వర్గాలకు అన్యాయం చేయడం జరిగింది అని, ఆ విధంగా కాకుండా ఈసారి చేపట్టి కార్యక్రమం నిష్పక్షపాతంగా, ఉండాలని, సర్వే వివరాలను వెంటనే అధికారికంగా ప్రభుత్వం ప్రకటించాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్వే ఆధారంగా బీసీలకు రాజ్యాంగ అధికారం కలిగించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకంగా యాదవులు సర్వే ఫారం కులం(7)లో యాదవ్ అని వ్రాయించాల్సి ందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఎన్ ఎస్ టి ( సంచార జాతులు) సర్టిఫికెట్ను యాదవులకు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ నాయకులు పొదిల సతీష్, సత్తి వెంకన్న యాదవ్, వాగదాని కోటేశ్వరరావు పొదిలి భూపతి, కంకు వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటి సర్వేను పరిశీలించిన డీఎల్పీవో సుధీర్కుమార్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటికి నిర్వహించే సమగ్ర సర్వేను దుమ్ముగూడెం మండలంలోని నడికుడి, నందులచెలక గ్రామాలలో డీఎల్పీవో సుధీర్కుమార్, గురువారం పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్స్ చేస్తున్న సర్వేను తీరును పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్, ఎన్యూమరేటర్స్ నాగమణి,మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

# గణిత ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు

**ఖమ్మం విద్యా విభాగం, ప్రభాతవార్త:**

గణిత విజ్ఞాన ఖని, మహాగణిత ఉపాధ్యాయులు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి ద్వారా జీవన సాఫల్య పురస్కారం అందుకున్న వంకరాజు శ్రీనివాస మూర్తి చే న్యూఇరా పాఠశాలలో గణిత ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. కాంపల్లిలో మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్గా పని చేస్తున్న సురేష్ బాబు గారు శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్గా వ్యవహరించారు. అందులో భాగంగా త్రికోణమితి, నిరూపక



జ్యామితి, బహుపదులు, రేఖ్యా సమీకరణాలు, ప్రధాన మరియు సంయుక్త సంఖ్యలు వంటి అంశాలపై నిరవధిక బోధన జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఐ.వి.రమణారావు అకడమిక్ క్వాలిటీ మేనేజర్ జి. గోపాలకృష్ణ అతిథులను ఘనంగా సన్మానించడం జరిగింది.




# సమగ్ర సర్వేతో ప్రజలకు మేలు

**- కులగణన దేశానికే రోల్‌మోడల్**

**- మణుగూరులో సర్వేను పరిశీలించిన**

**పినపాక ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్07 :*

సమగ్ర ఇంటింటి సర్వేతో ప్రజలకు మేలు జరుగుతుందని, అన్నికులాల అట్టడుగువర్గాల ప్రజలకు కులగణనతో అన్నిరకాల సంక్షేమపథకాలు అందుతాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలంలో పర్యటించి సర్వేను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ



రాష్ట్రంలో నిర్వహించే కుల గణన దేశానికే రోల్‌మోడల్‌గా నిలుస్తుందన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జునఖర్గే ఆలోచన నుంచి వచ్చిందే కులగణన అని అన్నారు. కులాలవారీగా ప్రజలందరి సమాచారం తెలుసుకోవడం కోసం ప్రత్యేకంగా సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. తొలుత ఆయన సర్వే చేస్తున్న ఇంటికి స్టిక్కర్ అంట్టించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏపీఎం అహ్మదుల్లా, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*కరకగూడెం,ప్రభాతవార్త*

విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ నరేందర్ రెడ్డి గురువాకం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ లైన్ల మరమ్మతు పనులు చేయనుండడంతో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ సరఫరా ఉండదని, ఇందుకు వినియోగదారులు సహకరించాలన్నారు.

## మునగ సాగుపై రైతులు దృష్టిపెట్టాలి

**- మునగ సాగుతో ఆరోగ్యం, ఆధాయం**

**- డీఆర్‌డీవో విద్యాచందన**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్07 :*



మునగ సాగుపై రైతులు దృష్టిపెట్టాలని డీఆర్‌డీవో విద్యాచందన అన్నారు. ఆమె గురువారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని రైతువేధిక నందు నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని రైతులు మునగ సాగు చేసి ఆర్థికంగా లబ్ధిపొందాలన్నారు. మునగ సాగుతో ఆరోగ్యం, ఆధాయం రెండూ సంపాదించుకోవచ్చునని, మార్కెట్‌లో మునగకాయలు విక్రయించి లబ్ధిపొందడంతో పాటు మునగాకుతో ఆయుర్వేద మార్గం ద్వారా ఆరోగ్యం పొందవచ్చునన్నారు. మునగ విత్తనాల నుంచి వచ్చే నూనె అమ్మడం ద్వారా లీటరుకు రూ.600 లబ్ధిపొందవచ్చునన్నారు. అంతరపంటలుగా పుట్టగొడుగులు, చేపల పెంపకం, ఆకుకూరల సాగు వంటి వివిధ రకాల పంటల ద్వారా ఆధాయం పొందవచ్చునన్నారు. పదివేల ఎకరాల్లో విత్తనాలు రూ.1500లకే లభిస్తాయని ఆమె తెలిపారు. ఏడీఏ తాతారావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏఈవో లక్ష్మణరావు, ఏపీఎం అహ్మదుల్లా, రైతులు, వ్యవసాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కులాల రిజర్వేషన్ అమలుచేయాలి

**- షెడ్యూల్‌కులాల హక్కుల పోరాటసమితి**

**వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్07 :*

ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్‌లు తిరిగి అమలుచేయాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎస్సీ కులాల జనాభా పెరిగినందున ఎస్సీ రిజర్వేషన్ 20శాతం పెంచాలని షెడ్యూల్‌కులాల హక్కుల పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండల షెడ్యూల్‌కులాల హక్కుల పోరాటసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలను రాష్ట్రప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎనగంటి కృపాకర్, జిమ్మిడి సడాలమ్మ, నీలం పార్వతి, కండె రాములు, నైనారపు నాగేశ్వరరావు, ఇనుముల వెంకటేశ్వర్లు, బోయిళ్ల నర్సింహారావు, కాజీపేట కృష్ణ, శనిగారపు కుమారస్వామి, రావులపల్లి రామ్మూర్తి, భిక్షపతి, లింగంపల్లి రమేష్, మద్దెల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్‌శాఖ - రైతుల పొలంపాట

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్07 :*



మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం విద్యుత్‌శాఖ - రైతుల పొలంపాట అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యుత్‌శాఖ డీఈ కె.జీవన్‌కుమార్ హాజరై రైతులకు అవగాహన కల్పించారు. మోటార్ స్టాటర్స్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కెపాసిటర్ వాడకం వల్ల కలిగే ఉపయోగం, ఆటో స్టాటర్ వాడకం వలన కలిగేనష్టాన్ని విద్యుత్ ప్రమాదాలు జరగకుండా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన పూర్తిఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏఈలు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన కమిషనర్ యాదగిరి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్07 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును గురువారం మణుగూరు మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఇటీవల మణుగూరు మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎమ్మెల్యే పాయంను మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పర్యటించిన డీఆర్‌డీవో విద్యాచందన

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్07 :*



మణుగూరు మండలంలో గురువారం డీఆర్‌డీవో విద్యాచందన పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మండలంలో ప్లాంటేషన్, ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్, మదర్ యూనిట్స్‌ను సందర్శించి పరిశీలించారు. తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏపీఎం అహ్మదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## మునగ సాగుతో రైతులకు ఎన్నో లాభాలు

**స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ విద్యాచందన**

*ప్రభాత వార్త పినపాక*



మునగ పంట సాగుతో రైతులు లాభాలు గడించవచ్చని జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ విద్యాచందన రైతులకు సూచించారు. మండలంలో పర్యటించిన ఆమె రైతులు పొందే లాభాల గురించి వారికీ అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో గల రైతు వేదికలో వేదికలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ మునగ సాగు వల్ల వచ్చే లాభాలను రైతులకు వివరించారు. రైతులు మునగ పంట సాగు చేసేలా అధికారులు పూర్తిస్థాయిలో రైతులకు వివరించాలని తెలిపారు. అధిక ఆదాయాన్నిచ్చే మునగ సాగుపై రైతులు దృష్టి సారించాలన్నారు. రైతులు వేసవిలో వ్యవసాయ భూములు ఖాళీగా ఉంచకుండా మునగ సాగు చేయాలని తద్వారా తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందవచ్చని అన్నారు. మునగ ఆకు పొడికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందన్నారు. మొదటి విడతలో జనవరి నెలలో రైతులు మునగ సాగు చేపట్టే విధంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడివో రామకృష్ణ,తాసిల్దార్ అద్దంకి నరేష్,ఎంపిఓ వెంకటేశ్వరరావు, ఏపివో వీరభద్ర స్వామి, పినపాక కరకగూడెం మండలాల చెందిన ఉపాధి హామీ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రింటర్ వితరణ

*అశ్వాపురం, నవంబర్ 07, ప్రభాతవార్త.*

మండల పరిధిలోని మల్లెల మడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు, వారి స్నేహితుడు కర్నూల్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న శాంతి లాల్ 16 వేల రూపాయల విలువైన (ఎప్సాన్) ప్రింటర్ ను గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపి వరప్రసాద్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎంసి కోఆప్షన్ సభ్యులు కమటం వెంకన్న, ప్రధానోపాధ్యాయుడు శాంతి లాల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి, డాక్టర్ వీరభద్రం, కృష్ణమూర్తి, అనురాధ, ఉషశ్రీ, శ్రీనివాసరావు, పుష్ప, శ్రీనివాసరావు, స్వాతి, సారమ్మ, నాగేశ్వరరావు, పి డి సత్తిబాబు, చిట్టిబాబు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉద్యమ నేతల ఆశయసాధనకై కృషి చేద్దాం




గుండాల, ప్రభాతవార్త:
ప్రతిఘటన పోరాటాలలో అమరత్వం పొందిన చంద్ర పుల్లారెడ్డి, బాటన్నల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐఎంఎల్ ఎన్డీ జిల్లా నాయకులు కొమరం సీతారాములు, మండల కార్యదర్శి ఆరెం సురేశ్ పిలుపునిచ్చారు. గురువారం అమలవీరుల వారోత్సవాల సందర్భంగా పుల్లారెడ్డి, బాటన్నల స్థూపాలపై జెండాలను ఎగరవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోపిడి వ్యవస్థ రద్దు కావాలని, అసమానతలు లేని సమాజంకై నక్సల్‌బరిలో పారిన 11 మంది రక్తం పల్లెపల్లెకు పారిందని అన్నారు. శ్రీకాకుళం గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో నవంబర్ నెలలోనే చంద్రపుల్లారెడ్డి, పొట్ల రామనర్సయ్య, నలం రామచంద్రయ్య, వెంకటాపు సత్యం, ఆదిపట్ల కైలాసం, పంచాది కృష్ణమూర్తి ప్రజల కోసం ప్రాణాలర్పించారని గుర్తు చేశారు. ఈ అగ్రనాయకులంతా నవంబర్ మాసంలోనే ప్రాణాలను అర్పించారని తెలిపారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల 8వ తేదీన కాచనపల్లి గ్రామంలో అమరవీరుల సభను ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందని దీనికి వ్యతిరేకంగా అమరవీరులను స్మరించుకుంటూ ఉద్యమాలను ఉధృతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు యానరపు వెంకన్న, రవి, గడ్డం లాలయ్య, పెండకట్ల పెంటన్న, మంగన్న ఎస్‌కే అజ్జర్, లాలు, పాయం ఎల్లన్న, వెంకన్న, పూనె పొట్టన్న, నరసన్న, నరసింహారావు, రమేశ్, ప్రమోద్, బుచ్చయ్య, చింత నరసన్న, సుధాకర్ పాల్గొన్నారు.

## ఘనంగా స్కౌట్స్‌అండ్‌గైడ్స్ ఫౌండేషన్ డే



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ గోల్డెన్ జూబ్లీ వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి పాల్గొని స్కౌట్ జెండాను ఎగరవేసి శాంతి ర్యాలీని నిర్వహించి అనంతరం వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో ఉండే వారికి మంచి అలవాట్లుతో పాటుగా క్రమశిక్షణ సేవాభావం ఏర్పడుతుందని అన్నారు. నేడు దేశంలో ఎంతో మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ పేరు ప్రఖ్యాతలను సాధిస్తున్నారని తెలిపారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు దేశంలో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని గుర్తు చేశారు. జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ సహకారంతో రైలాను, ట్రెకింగ్, డ్రాయింగ్, మెమరీ పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్‌గైడ్స్ జిల్లా సెక్రటరీ ఎం.శ్రీనివాసరావు, జిల్లా కమిషనర్ ఆనంద్‌కుమార్, జిల్లా కమిషనర్ నీరజ, జిల్లా విద్యాశాఖ కోర్డినేటర్ ఏ.నాగరాజశేఖర్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్లకు ధాన్యం ట్రిప్పు మామూలు పెరుగుదల



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:
ఇల్లెందు నుంచి వివిధ ప్రాంతాలకు ధాన్యం రవాణా చేస్తున్న లైన్ బండి డ్రైవర్లకు రూ.700 నుంచి 800కు పెంచుతూ నిర్ణయం జరిగిందని యూనియన్ నాయకులు తెలిపారు. వేతన ఒప్పందంకై గురువారం ఇల్లెందు డీ బ్లాక్‌లో లైన్ బండి లారీ యజమానులకు, తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రతినిధులకు మధ్యం చర్చలు జరిగాయి. బొగ్గు తోలకాలు లేనందున వేతన ఒప్పందం వాయిదా పడిందని తెలిపారు. మామూల పెరగడంపై డ్రైవర్లుహర్షం వ్యక్తం చేశారు. ఈ చర్చల్లో లారీలైన్ బండి అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చిట్టిబాబు, అధ్యక్షుడు మౌలానా, ఎండి రహీముద్దీన్; రషీద్; దద్దు, ఖాజా, జమీన్, నూరుద్దీన్, షైన్‌బాయ్, షబ్బీర్, సతీశ్, భూషనం, పవన్, యూనియన్ నాయకులు తోడేటి నాగేశ్వర్‌రావు, సారంగపాణి, నూనేశ్వర్‌రావు, రేసు అంజయ్య, రవి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న అధికారులతీరు 'పింక్' పుస్తకంలో



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
బీఆర్ఎస్ పార్టీ క్యాడర్‌పై అత్యుత్సాహంను ప్రదర్శిస్తున్న అధికారుల తీరును ఎప్పటిప్పుడు పింక్ పుస్తకంలో నోట్ చేస్తూనే ఉన్నామని ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తగిని మూల్యం తప్పదని బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. గురువారం ఇల్లెందులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గడిచిన 11 నెలలుగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా డైవర్షన్ రాజకీయాలకు తెరలేపుతుందని ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్‌పై అక్రమ కేలుసు పెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని బెదిరింపులకు తలొగ్గేదేలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ 420 అబద్దాలతో అధికారంలోకి వచ్చిందని రాష్ట్రంలో 420 పాలన కొనసాగుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో డైవర్షన్ పాలన తప్ప డైరెక్ట్ పాలన సాగుతుందని వివరికి సీఎం సీటుకే గ్యారెంటీ లేకుండా పోయిందని విమర్శించారు. హామీల అమలు విషయాన్ని ప్రశ్నిస్తున్న ప్రతి పక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులపై తప్పులు కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేసేందుకు చేస్తున్న కుట్రలను ప్రజలే తిప్పికొడతారని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీలు మారిన ప్రతి చోటా ఉప ఎన్నికలు తప్పవని అక్కడ బీఆర్ఎస్ విజయం సాధించడం తథ్యమన్నారు. పార్టీ శ్రేణులు పార్టీ బలోపేతం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ, ఉమ్మడి జిల్లా పార్టీ ఫౌండర్ దిండిగాల రాజేందర్, లాకావత్ దేవీలాల్, లక్కినేని సురేందర్, దాస్యం ప్రమోద్, ఖమ్మంపాటి రేణుక, సిలివేరు సత్యనారాయణ, కౌన్సిలర్ జేకే శ్రీను, వల్లా మంగమ్మ, పూనం కమల, యలమద్ది రవి, భూక్య సరేశ్, నారాయణ, రవి, ఈసం రమేశ్; లస్కర్, అబ్దుల్ నబి, గిన్నారపు రాజేశ్, సాతల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.




### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## అధిక రేట్లతో ప్రజలను దోచుకుంటున్న మద్యం సిండికేట్



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:
ఏజెన్సీ ప్రాంతాలలో బెల్టుషాపులను విచ్చలవిడిగా ఏర్పాటు చేయిస్తూ అధిక ధరలకు మద్యంను విక్రయిస్తూ ప్రజలను దోచుకుంటున్న మద్యం సిండికేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన ఇల్లెందు మండల అధ్యక్షుడు వాంకుడోత్ రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం విలేకరులతో మాట్లాడుతూ సిండికేట్ వ్యాపారంకు వ్యతిరేకంగా ఈ నెల 8వ తేదీన ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడి చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు మద్యాన్ని విక్రయిస్తున్న వారిపై బెల్టుషాపులను నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బెల్టుషాపులపై చర్యలు తీసుకోవాలని గత 24వ తేదీన ఎక్సైజ్ అధికారులకు లేఖ ఇచ్చిన ఫలితం లేదని అధికారుల నిర్లక్ష్యం వల్లనే రేపు ఎక్సైజ్ కార్యాలయం ముట్టటికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఇల్లెందు ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న మలు మద్యం దుఖాణాలు నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలను జరుపుతున్నారన్నారు. మద్యం దుఖాణాలలో ఉండాల్సిన మద్యంను ప్రత్యేక గోదాన్‌లలో పెట్టి సిండికేట్ దందాపు తెరలేపుతూ అధిక ధరలకు బెల్టుషాపులకు విక్రయిస్తూ ప్రజల జేబులకు చెల్లులు పెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎమ్మార్పీ ధరలకు ప్రజలకు మద్యం అమ్మేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తేజావత్ సురేశ్, తేజావత్ వెంకన్న, ధరావత్ రాజశఖర్, నునావత్ సేవల్, తేజావత్ రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల సభకు తరలిరండి




ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:
అమరవీరుల సంస్మరణ సభకు భారీగా తరలిరావాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా ఏరియా కార్యదర్శులు షేక్ యాకుబ్‌షావలి, మల్లెల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం ఇల్లెందులో హమాలీ కార్మికుల సమావేశం ఎలెందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పోరాటాల పురిటిగడ్డ ఇల్లెందు ఎంతో మంది వీరులకు, వీరవనితలకు పురుడుపోసిందని వారు చేసిన పోరాటాలు, త్యాగాల ఫలితంగా ఎన్నో హక్కులను సాధించుకున్నామని అన్నారు. ఈ పోరాటాలలో ప్రజలు పోడుభూములను సాధించుకున్నారని, విద్య, వైద్యం, గిట్టుబాటు ధరలు, సాగునీరు ఇలా అనేక సమస్యలను సాధించుకున్నామని తెలిపారు. అటువంటి వీరుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రేపు ఏర్పాటు చేయనున్న అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోళ్ల సీతారాములు, బొల్లి రవి, మోటం సంపత్, భాజ్య, శ్రీను, వార శ్యామ్; సందీప్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి మండల సీపీఎం కార్యదర్శిగా అంబటి శ్రీనివాసరెడ్డి ఎన్నిక

కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:
కామేపల్లి మండల సీపీఎం కమిటీ కార్యదర్శిగా ముద్దులపల్లి గ్రామానికి చెందిన అంబటి శ్రీనివాస్‌రెడ్డి గురువారం ముచ్చటగా 3వ,సారి ఎన్నికైయ్యారు. 9వ, మండల మహాసభ అనంతరం నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. మండల కమిటి సభ్యులుగా అరెం లక్ష్మీ, బాధావత్ శ్రీను, లావుడ్యా రామా, వినుకొండ నాగేశ్వరరావు, రాయల సత్యనారాయణ, ఉప్పరి సూర్యనారాయణ, కాటినేని కృష్ణమూర్తి, కిన్నెర రామచంద్రయ్య, రాంబాబు, హుస్సెన్, ఆడపా ఉపేందర్, రాయల బాలకృష్ణ, దేగల రాంబాబులు ఎన్నికైయ్యారు. పార్టీ పటిష్టతకు, ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని కార్యదర్శిగా ఎన్నికైన అంబటి శ్రీనివాస్ రెడ్డి ని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు.



# పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం చేశారు...?

### పది నెలల క్రితం అధికారంలోకి వస్తే విమర్శలు చేస్తారా..?

### - ప్రతిపక్షాలను ప్రశ్నించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి




తల్లాడ, నవంబర్ 07, ప్రభాతవార్త

పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఋణమాఫీ చేయని ప్రతిపక్షం పది నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విమర్శించారు. తల్లాడ, అంజనాపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతన్నలకు బాసటగా నిలవడం కోసం ఈ ఏడాది సన్న రకం ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్‌గా ఇచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. చేస్తున్న పనులను అభినందించాల్సింది పోయి ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. రెండు లక్షల రూపాయల ఋణమాఫీ కూడా 70 శాతం పూర్తైందని, మిగిలిన 30 శాతం మందికి సాంకేతిక కారణాలతో నిలిచిపోగా వాటిని స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు విచారించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరిగిందని, నాలుగో విడత ఋణమాఫీ నెలాఖారులోగా ఇచ్చేందుకు సీఎం సంసిద్ధత వ్యక్తం చేశారని గుర్తు చేశారు. రైతు వేదికలను ప్రభుత్వం రైతులకు లాభసాటిగా మార్చడం కోసం ఆధునిక వ్యవసాయ పద్ధతులను శాస్త్రవేత్తల ద్వారా సూచనలు, సలహాలు ఇస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఏ. వనజ, ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి, ఏఓ ఎండి. తాజుద్దీన్, ఎంపిప కొండపల్లి శ్రీదేవి, ఎస్సై బి. కొండలరావు, సొసైటీ చైర్మన్లు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, తూము వీరభద్రరావు, కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, కొమ్మినేని ప్రభాకరరావు, కొమ్మినేని విద్యాసాగర్, గోవిందు శ్రీనివాసరావు, కటికి నరసింహారావు, వేమిశెట్టి నాగన్న, రాయల రాము, సీతఓలు నాగబాబు, రాజేష్, ఏపిఎశ్రీనివాస్, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ బాలిక మృతి

కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:

చికిత్స పొందుతూ బాలిక మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు.... ఎస్సై బి.సాయికుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.... 9వ,తరగతి చదువుతున్న తన కుమార్తె దీపావళి పండుగనాడు సెల్ ఫోన్ చూస్తుండగా తల్లి మందలించింది. దీంతో మనస్తాపం చెందిన బాలిక కుటుంబీకులు కూలీ పనికి వెళ్ళిన సమయంలో ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది.

ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతురాలి తల్లి బత్తుల నాగమణి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ గురువారం తెలిపారు.

## గాయత్రీ ఆశ్రమంలో మహాదీప వత్తి ఉత్సవం

దమ్మపేట రూరల్, నవంబర్ 7, ప్రభాతవార్త :



స్థానిక గాయత్రి ఆశ్రమంలో ఈ నెల 15 వతేదీ పౌర్ణమి శుభ సందర్భంగా అరుణాచలేశ్వర స్వామివారి మహాదీపవత్తి ప్రజ్వలన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, పూజ్యశ్రీ ప్రేమ్‌సుస్థిర మూర్తీజీ గురువారం తెలిపారు. లోక రక్షకుడైన పరమేశ్వరుని కటాక్షము కొరకు, మహాదీప దర్శనము కొరకు కొన్ని వేల కోట్ల భక్తులు అరుణాచలేశ్వర స్వామి వారి ఆలయానికి కార్తీకమాసంలో వెళుతుంటారు. అటువంటి ప్రాముఖ్యత సంతరించుకున్న గాయత్రి ఆశ్రమంలో అరుణాచలేశ్వర స్వామి వారి సమక్షంలో 15 వతేదీ శుక్రవారం సాయంత్రం జరిగే మహాదీప వత్తి ప్రజ్వలన కార్యక్రమమునకు భక్తులు అచంచలంగా తరలిరావాలని కోరారు. 108 కిలోల స్వచ్ఛమైన ఆవునెయ్యితో కోట్ల వత్తులతో ఈ మహాదీప ప్రజ్వలన ఉంటుందన్నారు. కర్ణాటక రాష్ట్రం నుండి నందిని ఆవు నెయ్యిని ప్రత్యేకంగా తీసుకువచ్చి భక్తుల సౌకర్యార్థం అందుబాటులో ఉంచామని, భక్తులు ఎవరైనా ఆవునెయ్యిని విరాళంగా సమసర్పించ దలచిన వారు గురూజీని నేరుగా గానీ లేదా ఫోన్ కాల్ ద్వారా గానీ సంప్రదించ వచ్చునని తెలిపారు. భక్తులు కిలో నెయ్యి మొదలుకొని ఎవరి శక్తి కొలది వారు పరమేశ్వరునికి సమర్పించుకోవచ్చునన్నారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యితో గనుక దీపం వెలిగించగలిగినట్లైతే ముక్కోటి దేవతల , పరమశివుని కరుణాకటాక్షములు భక్తులకు కలుగుతాయని విశ్వాసం.అదే విధంగా నేడు గాయత్రి ఆశ్రమంలో జరిగే మహాదీప వత్తి సేవలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## అమవీరుల పోరాట స్ఫూర్తితో పోరాడుదాం



అశ్వారావుపేట రూరల్, నవంబర్ 7 ప్రభాతవార్త:

అమర వీరుల పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడుదామని సిపిఐఎంఎల్ మాసలైన్ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ పిలుపు నిచ్చారు. గురువారం మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ వారోత్సవ సభ నిర్వహించారు. కుంజా అర్జున్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రభాకర్ మాట్లాడుతూ పెట్టుబడి దారి సమాజాన్ని ఓడించి కార్మిక, కర్షక, కష్టజీవుల, స్త్రీలకు సమాన హక్కులను సాధించడమే అమర వీరులకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. కమ్యునిష్టు ఉద్యమంలో ఎందరో తమ ప్రాణాలర్పించారని అన్నారు. నేడు దేశంలో అదాని, అంబానీల దోపిడి పెరిగి పోతుందని వీరికి పాలకుల వత్తాసు పలుకుతున్నారని అన్నారు. విప్లవోద్యమంలో తరిమల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరావు, చంద్ర పుల్లారెడ్డి, రాయల సుభాష్ చంద్రబోస్ తదితరుల ఆశయాల సాధనకు పోరాడాలని కోరారు. ఈ సభలోవాసం బుచ్చిరాజు,కోర్స పోతురాజు, తురం జానకమ్మ, అజిత, యాట్ల శ్రీదేవి,కాశిని మంగ, మడకం వెంకమ్మ, అశోక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## విద్యార్ధిని,విద్యార్థులకు చేతి రుమాలు అందజేత

దమ్మపేట,ఏజెన్సీ,నవంబర్,7,ప్రభాతవార్త



;మండల పరిధిలోని లింగాలపల్లి పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు చిన జీయర్ స్వామి ఆశీస్సులతో వికాస తరంగిణి సౌజన్యంతో జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ రమాదేవి 100 చేతి రుమాలు అందజేశారు. వాటిని పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.నరసింహ రావు, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సతీమణి, ఉపాధ్యాయురాలు ఎం.వరలక్ష్మి,పిఆర్‌టియు మండల అధ్యక్షులు పిఎస్ఎస్‌వి ప్రసాద్ ఉపాధ్యాయుల చేతుల మీదుగా వాద్యార్థిని,వాద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సోయం నాగబాబు, ఉపాధ్యయులు ఎం.హీరాలాల్, బి.నాగమణి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం



దమ్మపేట,ఏజెన్సీ,నవంబర్,7,ప్రభాతవార్త


మల్లారం గ్రామంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా ప్రత్యేక శిబిరంలో భాగంగా వ్యవసాయ కళాశాల సిబ్బంది,విద్యార్థులు అమ్మ సేవా సదన్ వృద్ధాశ్రమంను సందర్శించారు. అనాథశ్రమంలోని వృద్ధులతో మట్లాడి వారి మంచి,చెడులను తెలుసుకున్నారు. నంతరం వృద్ధులకు పండ్లు, స్వీట్స్, బియ్యం, వంట నూనే అందచేశారు. వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అనసూయను అభినందించారు. విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని అలవరచుకోవాలని డాక్టర్ రాంప్రసాద్ సూచించారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, వాటి నిర్వహణపై వర్క్ షాపు నిర్వహణపై డాక్టర్ రాంప్రసాద్ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు వ్యవసాయ, వ్యాపార వేత్తలుగా ఎదిగి యువతకు ఉపాధి కల్పించటంతో పాటు గ్రామీణ, ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కృషిచేయాలన్నారు. వ్యవసాయ రంగంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకుని తాము ఎదగటంతో పాటు దేశ వ్యవసాయ రంగా అభివృద్ధికి కృషి చేయాలని ఇ మ్యాగ్జిన్ సంపాదకులు శ్రీకాంత్ తెలిపారు. విద్యార్థులు భావవ్యక్తికరణ భాషా నైపుణ్యాల ప్రాముఖ్యతను శాస్త్రవేత్త కోటేశ్వరావు వివరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కళాశాల జాతీయ సేవా పథకం అధికారులు, కళాశాల చివరి సంవత్సరం చదువుతున్నా విదార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జాస్తిపల్లిలో వైభవంగా అయ్యప్పల మహా పడిపూజ


### గురు స్వాములకు ఘన సన్మానం

### ఆకట్టుకున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు

కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో అయ్యప్ప స్వాముల పీఠాల ఆధ్వర్యంలో కన్య స్వామి రాయల వీరన్న లక్ష్మీ దంపతుల ఇంటి వద్ద మహా పడిపూజ, భిక్ష ను గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములను ఘనంగా సన్మానించారు. ఉదయం నుండిరాత్రి వరకు ఆధ్యాత్మిక భక్తి, గానా కచేరి, దక్షిణ పెదతుల్లి అల్పాహారం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణంతో పాటు ఆధ్యాత్మిక వాతావరణం నంతరించుకుంది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, కన్నెస్వాములు, గదా స్వాములు, గంట స్వాములు పాల్గొని ఈ మహాపడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్

మరిపెడ,నవంబర్7,ప్రభాతవార్త:

తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన దిగజర్ల శ్రీనివాస్ ఎంపికైనట్లు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గత దశాబ్దకాలంగా పద్మశాలి సంఘం అభ్యున్నతి కోసం కృషిచేస్తూ పద్మశాలిల హక్కుల సాధనకు ఎనలేని కృషిచేస్తున్నందుకు శ్రీనివాస్ రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు వల్లకంటి రాజ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, రమేష్ సంఘం మరిపెడ ప్రతినిధులకు, కులస్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జోనల్‌స్థాయి స్పోర్ట్స్ మీట్‌కు వేదికకానున్న వైరా సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం

## ఈ నెల11వ తేదీ నుండి 14వ తేది వరకు జోనల్‌స్థాయిలో గురుకుల పాఠశాలలో బాలికలకు క్రీడలు ఏర్పాట్లను పరిశీలించిన జోనల్ ఆఫీసర్ కొప్పుల స్వరూపరాణి

వైరా, నవంబర్07,ప్రభాతవార్త: వైరా బాలికల గురుకులంలో పలు కమిటీలకు సంబంధించిన ప్రిన్సిపాల్, సిబ్బందికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. స్పోర్ట్స్ మీట్‌కు సంబంధించిన పలు వివరాలను జోనల్ ఆఫీసర్ వెల్లడించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల11 నుండి 14 వరకు జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ వైరా సాంఘిక సంక్షే బాలికల గురుకులంలో నిర్వహిస్తున్నట్లు 4వ జోన్(భద్రాద్రి జోన్) జోనల్ అధికారి కొప్పుల స్వరూపరాణి తెలిపారు. దీనిని పురస్కరించుకొని గురువారం వైరా బాలికల గురుకులంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె పలు వివరాలను వెల్లడించారు. 10వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ 4వ జోన్‌లోని భద్రాద్రి, ఖమ్మం జిల్లాలకు సంబంధించిన 14 బాలికల గురుకులాలకు చెందిన సుమారు 1190 మంది విద్యార్థులు ఈ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొనన్నుట్లు తెలిపారు. ఈ క్రీడలు అండర్14, అండర్ 17, అండర్ 19 మూడు విభాగాల్లో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. నాలుగు రోజులపాటు నిర్వహించే ఈ క్రీడల విజయవంతానికి 17 కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సమత, జిల్లా సమన్వయ అధికారి రాజ్యలక్ష్మి



ప్రధానంగా పలు కమిటీలను పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కమిటీల్లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించిన 14 గురుకులాల ప్రిన్సిపాల్‌తో పాటుగా సీనియర్ అధ్యాపక ఉపాధ్యాయ సిబ్బందిని ఆమె కమిటీల్లో నియమించామన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకరానయలు కలగకుండా పూర్తిస్థాయిలో అన్నిసౌకర్యాలను కల్పిస్తూ విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించేలా



పలు క్రీడా వేదికలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. విలేకరుల సమావేశానికి ముందుగా ఆమె స్వయంగా పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్మిస్తునన అథ్లెటిక్స్ లాంగ్ జంప్, హైజంప్, షాట్‌పుట్ వంటి స్పోర్ట్స్‌కు సంబంధించిన వేదికలను పరిశీలించారు. అదేవిధంగా అండర్ 14,17,19 విభాగాల్లో నిర్వహించనున్న కబడ్డీ, కోకో, వాలాబాల్, హ్యాండ్ బాల్ వంటి ఆటలకు సంబంధించిన క్రీడా ప్రాంగణాలను కోర్టుల నిర్మాణాలను పరిశీలించారు. ఈక్రీడలకు ఓవరాల్ ఇంచార్జిగా ఫిజికల్ డైఎక్టర్ కె.శ్రీదేవి, టెక్నికల్



మేనేజర్‌గా వైరా బాలికల పిఈటి వి.విజేత వ్యవహరిస్తున్నారన్నారు. క్రీడలను నిర్వహించడానికి సుమారు 30 మంది క్రీడా నిపుణులు వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థుల బాగోగులు చూసుకోవడానికి 50 మంది ఉపాధ్యాయులు అదేవిధంగా పలు కమిటీలకు సంబంధించిన 100 మంది సిబ్బంది మొత్తంగా నాలుగు రోజులపాటు వైరా సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల క్రీడా ప్రాంగణంలో సుమారు 1600 మంది పూర్తిస్థాయిలో పాల్గొంఆరని జోనల్ అధికారి స్వరూపరానఇ వెల్లడించారు. జోనల్ అధికారి వెంట జోనల్‌సూపరిండెంట్ సంజీవరెడినద, ఖమ్మం డిసివో రాజ్యలక్ష్మి, స్థానిక ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సమత, జోనల్ సూపరిండెంట్ సంజీవ్‌రెడినద, మీడియా ఇంచార్జి ఐనాల సైదులు ఉన్నారు. అనంతరం జరిగిన ఏర్పాట్ల పర్యవేక్షణ కమిటీ సమావేశంలో సీనియర్ ప్రిన్సిపాల్స్ దేవజ్యోతి, పద్మావతి, లిల్లీ, చావా జ్యోతి, మైథిలీ, స్వరూప, శ్రీలత, విజయదుర్గ, జి.విజయకఉమారి, స్థానిక సూపరిండెంట్ సాయికిరణ్, వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్.శివకుమారి, సీనియర్ అధ్యాపక ఉపాధ్యాయులు, పాషా, బొక్కా నాగేశ్వరరావు, మారోజు రమేష్, బోస్ కుసుమ, పి.నాగేశ్వర, ఈశ్వరి, నిర్మల, రత్నకుమారి, ఫిజికల్ డైరెక్టర్లు పిఈటిలు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కోతులను నియంత్రిస్తేనే అభ్యర్థులను గెలిపిస్తాం

### స్థానిక సంస్థల ఎన్నికలపై కోతుల ప్రభావం

### రైతుల పంటలకు తీవ్ర నష్టం

### గ్రామాల్లో కోతులబెడదతో తీవ్ర ఇబ్బందులు

కారేపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థులకు గ్రామాల్లో కోతుల బెడద నియంత్రిస్తేనే గెలిపిస్తామని పలు గ్రామాల ప్రజలు బహిరంగంగానే తెలుపుతున్నారు గతంలో అనేకమార్లు గ్రామంలో కోతుల విషయమై ఆందోళన చేపట్టిన చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈనాడు వందలాది కోతులు గ్రామాల్లో తిరుగుతూ దాడులు చేస్తున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై రాజకీయ నాయకులకు కోతుల నియంత్రణపై ప్రభావం చూపే అవకాశాలు అధికంగా ఉన్నాయి అనేక గ్రామపంచాయతీలో వరి పత్తి ఇతర పంటలకు కోతుల వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుండడంతో బాధిత రైతులు ఆందోళన చెందుతున్నారు వివరాల్లోకెళ్తే సింగరేణి మండలంలో కోతుల బీభత్సం..రోజురోజుకు పెరిగిపోతుంది. పలు ప్రాంతాలలో కోతులు దాడులు చేసిన సంఘటనలో పలువురికి గాయాలవుతున్నాయి. రోజురోజుకు వానరాల దాడులు పెరిగిపోవడంతో సామాన్య ప్రజానీకం



గ్రామాల్లో నడిచి వెళ్లేందుకు కూడా భయపడుతున్నారు. కారేపల్లి గ్రామంలో రాత్రి సమయాల్లో సైతం విద్యుత్ దీపాల వద్ద కోతులు సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఇటీవల కాలంలో మాదారం, పేరుపల్లి, ఇతర ప్రాంతాలలో కోతులు ఇళ్లల్లో ఉన్న పలువురిని గాయపరచడంతో ఆసుపత్రి పాలయ్యారు. ఇకపోతే వంట పొలాల పరిస్తితి దయనీయంగా మారింది. వరి పొలాల్లో వరి ఈనె దశలో ఉన్న తరుణంలో నష్టపరుస్తున్నాయి. దుకాణాల నుండిసామానులు తీసుకునేవారి పైనా పిల్లలపైనా కోతులు ఆకారణంగా దాడులు చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు. కోతులను పట్టుకునే విషయంలో పంచాయతీలు నిర్లక్ష ధోరణి అవలంబిస్తూ వెనుకాడుతున్న కారణంగా ఆయా గ్రామాలలో విలేజి డెవలప్మెంట్ కమిటీలకు బాధ్యతలు అప్పగించాలనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పంచాయతీలకు వచ్చే నిధులే తమ పర్యవేక్షణకే. సరిపోవడంలేదని కోతులు పట్టివేసేందుకు ఎక్కడ నుండి నిధులు సమకూర్చాలని పలువురు పంచాయతీ కార్యదర్శులు అంటున్నారు. కారేపల్లిలో గల కెజిబివిలో పక్కనే చెట్లు తో పాటు వరద కాలువ ఉండటంతో కోతులు వాటి పైనే ఉండడంతో విద్యాలయప్రాంగణంలోనే సంచరిస్తుండటంతో బాలికలు తీవ్ర ఇబ్బందు పడుతున్నారు. భోజన సమయంలో ఏ మాత్రం ఆదమరిచినా అన్నం ప్లేట్లను ఎత్తుకుని కోతులు తీసుకెళ్తున్నాయి. ఇకపోతే కారేపల్లి స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల, బిసి కాలనీ, రైల్వే స్టేషన్ బజారులో వందలాది కోతులు రహదా మార్గంపైనే సంచరిస్తూ తీవ్ర ఇబ్బందుల గురిచేస్తున్నాయి. ఇప్పటికైనా పంచాయతీల్లో కోతుల బెడద నియంత్రించేందుకు పంచాయతీ ప్రత్యేక అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది .

## మండలంలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు నిర్వహించాలి

కారేపల్లి , నవంబర్ 7 ప్రభాతవార్త

దేశం సభ్యత్వ నమోదు మండలంలో ముమ్మరంగా చేపట్టాలని వైరా నియోజకవర్గ బాధ్యులు చలపతి అన్నారు. గురువారం మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో సభ్యత్వం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, సింగరేణి మండలం లో అధిక మొత్తంలో సభ్యత్వ నిర్వహించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. త్వరలో రాష్ట్ర నాయకులు బక్కని నరసింహులు ఆధ్వర్యంలో భారీ స్థాయిలో వైరా నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలూరి రామారావు, వేములూరి కోట చారి, దూదిపాళ్ల భాస్కరరావు, ఉన్నం నాగేశ్వరరావు, అలెం వెంకటేశ్వర్లు, మోతుకూరి వెంకటేశ్వరరావు, దావా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## తాతా రంగారావుకు ఘన నివాళులు



వైరా, నవంబర్07,ప్రభాతవార్త: వైరా మండలం తాటిపూడి గ్రామ వాస్తవ్యులు మాజీ టిడిపి నాయకులు సొసైటీ మాజీ అధ్యక్షులు స్వర్గీయ తాతా రంగారావు పెద్ద కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటం వదనద శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించి కుఉంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ మాజీ చైర్మన్ పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, సంక్రాంతి కృష్ణారావు తదితరులు ఉన్నారు.

## అధికారులూ మా రహదారిని బాగు చేయరా?



కారేపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త

గ్రామాల మధ్య లింకు రహదారులు అధ్వానంగా మారిన ఇటు అధికారులు అటు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో నేడు ఒకటిన్నర కిలోమీటర్ల రహదారి మార్గం గుంటలమయమై వాహనదారులు రైతులు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వైనం ఇది మా రహదారి మార్గాన్ని బాగు చేయరా అని బాధిత గ్రామాల ప్రజలు తమ గోడు పట్టించుకోరా అని ప్రశ్నిస్తున్న తీరు ఇది! దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం గుట్ట కింద గుంపు గ్రామపంచాయతీ పరిధిలో గల గాజుల తండా గ్రామం నుండి ఉసిరికాయలపల్లి సీతారాంపురం బీటీ రహదారి మార్గం వరకు ఒకటిన్నర కిలోమీటర్ల మట్టి లింకు రహదారి మార్గం కలదు ప్రతినిత్యం ఈ రహదారి మార్గం ద్వారా రైతులు తమ పొలాలకు వెళ్లడంతోపాటు ఏజెన్సీ గ్రామాలకు వెళ్లేందుకు తక్కువ సమయం తీసుకుంటుంది అయితే ఈ రహదారి మార్గానికి ఎలాంటి మరమ్మత్తులు చేయంకపోవడంతో ప్రస్తుతం లోతైన గుంటలు పడి ప్రయాణించడానికి వీలు లేకుండా ఉంది ఈ మార్గంలో రహదారి చుట్టూ తుమ్మ చెట్లు కొమ్మలు అల్లుకొని ప్రమాదకరంగా మారింది



ఈ మార్గంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న నియంత్రించేందుకు చర్యలు చేపట్టకపోవడం విచారకరం పలుమార్లు ఈ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యేలు ఎంపీలకు వినతి పత్రాలు అందజేసిన ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని స్థానికులు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు మా రహదారి మార్గాన్ని బీటీ నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని బాధిత గ్రామాల ప్రజలు కోరుతున్నారు

# విచారణ సజావుగా సాగేనా..?

**- సొసైటీలో జరిగిన అక్రమాలపై విచారణ..!**

**- నిజాలు నిగ్గు తేల్చాలి...**

**- బాధితులకు న్యాయం జరిగేనా..?**



కల్లూరు, నవంబర్ 07, ప్రభాతవార్త

విశాల సహకార పరపతి సంఘంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న తోట ప్రవీణ్ అక్టోబర్ 25న తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటీవ్ సొసైటీ హైద్రాబాద్ వారికి ఫిర్యాదు చేయగా డిస్ట్రిక్ట్ కోపరేటివ్ ఆఫీసర్ అక్టోబర్ 28న విచారణ అధికారిని నియమించారు. సోమవారం ఖమ్మంలో జరిగిన గ్రీవెన్స్‌లో తోట ప్రవీణ్, నల్లగట్ల రాజేష్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందజేశారు. కల్లూరు సొసైటీలో పలు అవకతవకలకు పాల్పడ్డారని, ధాన్యం కొనుగోలు కమీషన్ గోల్‌మాల్ అయ్యాయని, సర్వీస్ రికార్డు ట్యాంపరింగ్ జరిగందని, గతంలో జరిగిన విచారణలో అధికారుల తప్పుడు వాంగ్మూలం ఇచ్చారని, 2006 నుండి 2021 వరకు సబ్‌స్టాఫ్ కున్న వ్యక్తి స్టాఫ్ అసిస్టెంట్‌గా పనిచేసినానని తప్పుడు వాంగ్మూలం ఇచ్చి అధికారులను, పాలవకర్గాన్ని మోసంచేసి సీఈఓ అయ్యాడని అన్న ఆరోపణలపై కలెక్టర్ దృష్టికి తీసుకోవడంతో అట్టి ఫిర్యాదుపై ఆయన తీవ్రంగా స్పందించారు. తక్షణమే విచారణ జరిపి నివేదికను అందించాలని ఆదేశించినట్లు సమాచారం తెలియవచ్చింది. డిసిఓ ఆదేశాలతో జిల్లా సొసైటీ అధికారిని ఉషారాణి కల్లూరు సొసైటీలో మంగళవారం విచారణ చేపట్టారు. ఈ విచారణ సజావుగా సాగినా... నిజాలు నిగ్గు తేలేనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు వారు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా అధికారులు నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా సొసైటీ అక్రమాలపై చర్యలు తీసుకునేలా నివేదికలు ఉండాలని ప్రజలు అంటున్నారు. ఎటువంటి అనుమానాలకు తావివ్వకుండా విచారణ అధికారులు రికార్డులన్నీ క్షుణ్ణంగా పరిశీలించి, ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి జిల్లా కలెక్టర్ చెంతకు చేరితే చర్యలు తీసుకునే అవకాశం ఉంది. సంవత్సరకాలం నుంచి అధికారుల చుట్టూ తిరిగి ప్రాధేయపడుతున్నా విచారణ జరుగుతున్నా ఇప్పటివరకు ఎటువంటి న్యాయం జరగకపోవడంతో జిలాన కలెక్టర్‌ను కలవడంతో ఇప్పటికైనా మాకు న్యాయం జరుగుతుందని ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. ఈ విచారణలో న్యాయం జరగకపోతే 51 ఎంక్వయిరీ చేసి, సమగ్ర విచారణ జరిపితే సొసైటీ అక్రమాలు బయటపడే అవకాశం ఉందని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.. కాటాలు మరిచారు..

**- సహకరించని వాతావరణంతో పుల్లయ్య బంజర్ ఐకెపి సెంటర్లో గగ్గోలు పెడుతున్న రైతులు**



కల్లూరు, నవంబర్ 07, ప్రభాతవార్త

మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. కానీ కాటాల సౌకర్యం కల్పించలేదంటూ రైతులు వాపోతున్నారు. వాతావరణంలో మారుతున్న పరిస్థితులను చూస్తుంటే భయాందోళన చెందాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేసుతన్నారు. ధాన్యం కాటా వేసేందుకు గన్నీ బ్యాగులు లేవని కొన్ని రోజులు కాలాయాపన చేసి ప్రస్తుతం వాతావరణం సహకరించిన పరిస్థితుల్లో కాటాల సౌకర్యం లేకపోయేసరికి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తరువాత రూ. 500ల బోనసస్‌కు డిజిటల్ పరికరం రాలేదని కొన్ని రోజులు కాలాయాపన చేస్తున్నారని రైతులు అంటున్నారు. ఈ విషయమై ఏఈఓ దీపికను వివరణ కోరగా మేము కాటాలు వేయుటకు సిద్ధంగానే ఉన్నామని, మిల్లులకు అనుమతి రాలేదని, ప్రభుత్వ నిర్ణయం ప్రకారమే మేము కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అయితే పుల్లయ్య బంజర్ ఐకెపి సెంటర్ నందు సుమారు ధాన్యం 30 వేల టన్నులు కాటా వేయుటకు సిద్ధంగా ఉన్నాయని, వాతావరణంలో మారుతున్న పరిస్థితులతో రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆరుకాలం పండించిన వరి ధాన్యం అకాల వర్షాలకు తడిసిపోతే చివరకు మాకు ఆత్మహత్యే శరణమని వెంటనే ప్రభుత్వం స్పందించి కల్లూరు మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తక్షణమే కొనుగోలు చేయాలని, లేకుంటే రెండు రోజుల్లో ధర్నా చేయడానికి అయినా వెనుకాడబోమని రైతులు అబ్బోరి శ్రీనివాసరావు, యుగంధర్, బుర్రి రవిలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలి

సత్తుపల్లి నవంబర్ 7 ప్రభాత్ వార్త



రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కాంగ్రెస్ నేతలకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో గురువారం రాత్రి సత్తుపల్లి నియోజకవర్గం స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఈ సమావేశం లో డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో గ్రామ పంచాయతీలు మరియు ఎంపీటీసీలు జడ్పిటిసిలు మున్సిపాలిటీల లో నూటికి నూరు శాతం గెలిపించుకోవాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి అభ్యర్థులను ఎంపిక చేయటం జరుగుతుందని ఆయన అన్నారు త్వరలో మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి స్థానిక సంస్థల్లో ఎవరైతే పార్టీ కోసం కష్టపడి గెలుపొందే వ్యక్తులు ఉన్నారో అట్టివారిని మండల స్థాయిలో నిర్ణయించిన కమిటీ సర్వేల ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని డాక్టర్ మట్టా దయానంద అన్నారు కాంగ్రెస్ లో కష్టపడి పనిచేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని తాను తన భార్య ఎమ్మెల్యే రాగమయి పార్టీలో కష్టపడేందుకు ఫలితంగా తమకు గుర్తించే టిక్కెట్లు ఇచ్చారని మా గెలుపు కోసం మీరు అహోరాత్రులు కష్టపడి గెలిపించాలని అదే తరహాలో త్వరలో స్థానిక సంస్థలతో జరిగే ఎన్నికల్లో సైతం నూటికి నూరు శాతం అందరూ ఐకమత్యంతో ఉండి స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ జెండాను ఎగరవేసి గ్రామాలు అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కార్యకర్తలను కోరారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు ప్రైవేట్ కార్యక్రమాల్లో సైతం నియోజకవర్గంలో తాను భార్య ఎమ్మెల్యే మట్ట రాగమయి వేరువేరుగా పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వస్తున్నావని ఆయన అన్నారు శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా నియోజకవర్గంలోని ఆటో వారికి నిత్యవసర సరుకులు బియ్యం అందించే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు ఖమ్మం జిల్లాలోని జిల్లా ముగ్గురు మంత్రులైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ సహకార టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహాయ సహకారాలతో సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజలకు వివరిస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎదుగుతుంది విజయదుందుభి మోగించాలని నాయకులకు కార్యకర్తలకు డాక్టర్ మట్టా దయానందు సూచించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు చంద్రశేఖర్ రెడ్డి సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు భాగం నీరజా చౌదరి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోటసుజలా రాణి కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు కంటే నాగలక్ష్మి గ్రాండ్ మోలాలి మందపాటి పద్మావతి జ్యోతిసొసైటీ ఉపాధ్యక్షులు గాదే చెన్నారావు కాంగ్రెస్ నాయకులు చల్లగొల్ల నరసింహారావు ఎండి కమల్ పాషా దొడ్డ శ్రీనివాసరావు సుబ్బారెడ్డి నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## కంకరబోర్డ్ హైస్కూల్లో చెకుముకి సంబరాలు

మహబూబాబాద్ రూరల్,నవంబర్7,ప్రభాతవార్త:

జిల్లాకేంద్రంలోని స్థానిక కంకరబోర్డ్ హైస్కూల్లో జన విజ్ఞానవేదిక మండలశాఖ ఆధ్వర్యంలో పాఠశాలస్థాయి చెకుముఖి సంబరాలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం మాలోతు కోట్య, జెవివి సీనియర్ సభ్యులు ప్రతాపని మంగపతిరావులు మాట్లాడుతూ పిల్లలు శాస్త్రీయ విద్యను అలవర్చుకోవడానికి జన విజ్ఞాన వేదిక పనిచేయడం శుభపరిణామం అన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థి దశ నుండి కలిగించేందుకు జెవివి పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## విశ్వశాంతి లో ఆర్ట్ ఎగ్జిబిషన్. విద్యార్థులలో స్ఫూర్తి నింపిన పెన్సిల్ ఆర్ట్ .



సత్తుపల్లి నవంబరు 7 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 54వ జన్మదినోత్సవం (నవంబర్ 8) పురస్కరించుకొని స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో



గురువారం ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ప్రముఖ చిత్రకారిణి నిర్మల సాయి శ్రీ ఆధ్వర్యంలో రేవంత్ 54వ జన్మదిన సందర్భంగా 54 చిత్రాలను ప్రదర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను చిత్రాల ద్వారా ప్రదర్శనలో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆశా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ పాల్గొన్నారు . ఆయన మాట్లాడుతూ.. చిత్రాలు నేర్చుకోవడం వలన ఏకాగ్రత, జ్ఞాపకశక్తి ,మనశ్శాంతి కలగడం వంటి ప్రయోజనాలు చేకూరుతాయని విద్యార్థులకు వివరించారు. చిత్రకారిణి జి. నిర్మల సాయి శ్రీ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ముఖచిత్రంతో కూడిన ప్రభుత్వ పథకాల చిత్రాలను గీయడానికి తనకు మూడు నెలలు సమయం పట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయం యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు , నరుకుల్ల సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు బంధు, ఇందిరమ్మ ఇల్లు, వృద్ధాప్య పెన్షన్లు , విద్య అభివృద్ధి, గీత కార్మికులు, గొర్రెల కాపరులు , మత్స్యకారులకు చేయూత సంబంధించిన చిత్రాలను ఆర్ట్ ఎగ్జిబిషన్లో ప్రదర్శించారు.

## ఇంటి పన్ను వసూళ్ళలో ప్రధమ స్థానం సాధించాలి

Ž¹©Öx¨½Õ, ¯»«□¥¨ý 07,



v¡¾¦µÇž»¢Ã¨½h

కల్లూరు మేజర్ పంచాయితీలో ఇంటి పన్ను లక్ష్యాలను సాధించాలని ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు పంచాయితీ ఈఓ నాగేశ్వరరావును ఆదేశిస్తూ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంటి పన్ను లక్ష్యం రూ. 74 లక్షలు కాగా, ఇప్పటికి రూ. 24 లక్షలు వసూలు చేయడం జరిగిందని, ఈ నెల చివరికెల్లా లక్ష్యాన్ని సాధించేందుకు కృషిచేస్తామని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ ఇంటింటికి తిరిగి ఇంటి పన్ను

## 108 వాహనంలో ప్రసవం తల్లీ, బిడ్డక్షేమం..

కూసుమంచి, నవంబర్ 7(ప్రభాతవార్త) :



ఓ నిండు గర్భిణీ 108 వాహనంలో ప్రసవించింది.. పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది.. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. 108 వాహనంలో ప్రసవానికి సహకరించి ప్రాథమిక వైద్యసేవలందించిన 108 సిబ్బందిని కుటుంబం సభ్యులు, ప్రజలు అభినందించారు. ఈ సంఘటన గురువారం తిరుమలాయపాలెం మండలంలో చోటు చేసుకుంది. 108 ఎమర్జెన్సీ టెక్నీషియన్ అంబాల రాణి తెలిపిన వివరాల ప్రకారం జల్లెపల్లి గ్రామానికి చెందిన వందిరి దివ్య పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కి కాల్ చేశారు. తక్షణమే స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని గర్భిణిని ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలిస్తున్నారు. మార్గమధ్యలో పురిటినొప్పులు కావడంతో గర్భిణికి 108 ఎమర్జెన్సీ టెక్నీషియన్ అంబాల రాణి, పైలెట్ లింగయ్య ప్రాథమిక వైద్యసేవలందించారు. ఫలితంగా వాహనంలోనే ఆమె ప్రసవించింది. పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఆ బిడ్డ 2.5కేజీలు ఉన్నట్లు, తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని రాణి చెప్పారు. అనంతరం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా సాధారణ కాన్పుకు ప్రాథమిక వైద్య సేవలందించిన ఎమర్జెన్సీ టెక్నీషియన్ అంబాల రాణికి, పైలెట్ లింగయ్య కు కుటుంబ సభ్యులు, ధన్యవాదాలు తెలిపారు.

## పామాయిల్ సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి

కూసుమంచి, నవంబర్ 7(ప్రభాతవార్త) :

ప్రస్తుత తరుణంలో పామాయిల్ సాగు ప్రాధాన్యత సంతరించుకుందని కూసుమంచిమండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి అన్నారు. గురువారం కూసుమంచి మండలంలోని అగ్రహారం, మునిగేపల్లి గ్రామాలలో రైతులకు పామాయిల్ పంట సాగుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల్లో పామ్ ఆయిల్ సాగు ప్రాధాన్యత సంతరించుకున్నదని, కావున రైతులందరూ ఈ పంట సాగు చేసేందుకు మొగ్గు చూపాలని ఆమె సూచించారు. నీటి వసతి బాగా ఉన్న ప్రాంతాలలో ఈ పంటను సాగు చేసుకోవచ్చని, ఒక ఎకరం వరి సాగు చేయడానికి సరిపడా నీటితో మూడు ఎకరాల పామాయిల్ పంటను సాగు చేయవచ్చు అని తెలియజేశారు. పామాయిల్ పంట వేసిన నాలుగో సంవత్సరం నుండి 20 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని, మొక్కలు, డ్రిప్పు మొదలైనవి సబ్సిడీలో అందుబాటులో కలవని రైతులకు తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం సాగు చేస్తున్న వరి, పత్తి, మిర్చి వంటి పంటలు ఎదురవుతున్న కూలీల సమస్యను కూడా అధిగమించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రవీందర్, వంశీకృష్ణ, సాయిరాం, రైతులు పాల్గొన్నారు.

## కులగణన సర్వేను విజయవంతం చేయండి...



కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే వల్లన అనేక ప్రయోజనాలు ఉన్నాయని... బీసీల స్థితిగతులు, జనాభా వివరాలు పూర్తిగా తెలియడం ద్వారా రాజ్యాంగం నుండి సంక్రమించే హక్కులు అధిక జనాభా కలిగిన బీసీలకు వచ్చే అవకాశం ఉందని అధికారులకు సహకరించాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు,డీసీసీబీ డైరెక్టర్ మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నర్సయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు.గురువారం జరిగిన అఖిల భారత యాదవ సమావేశంలో వారు మాట్లాడుతూ.... గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2014 ఆగస్టులో చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే ద్వారా బీసీలు 61శాతం ఉన్నదని తేలింది.కానీ దానిని గత ప్రభుత్వం ఆ సర్వేని బయటపెట్టకుండా బీసీలకు రావాల్సిన హక్కులు రాకుండా అణగదొక్కడం జరిగిందని బీసీల జనాభా ఎక్కువ ఉన్నదని తేలిస్తే హక్కుల కోసం పోరాటం చేస్తారని, వెనుకబడిన వర్గాలకు అన్యాయం చేయడం జరిగిందని,ఆ విధంగా కాకుండా ఈసారి చేపట్టిన కార్యక్రమం నిష్పక్షపాతంగా ఉండాలని, సర్వే వివరాలను వెంటనే అధికారికంగా ప్రకటించాలని,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్వే ఆధారంగా బీసీలకు రాజ్యాంగ అధికారం కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రత్యేకంగా యాదవులు సర్వే ఫారం కులం (7)లో యాదవ్ అని వ్రాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా బీసీ నాయకులు పాదిల సతీష్, సత్తి వెంకన్న యాదవ్, వాగదాని కోటేశ్వరరావు, పొదిలి భూపతి, కంకు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడు ముఖేష్‌గౌడ్‌కు సన్మానం

నేలకొండపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:



హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం నందు టిపిసిసి అధ్యక్షుడు ముఖేష్‌గౌడ్‌ను గురువారం ఖమ్మం జిల్లా యువజన కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని కల్పి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలను తెలిపారు. టిపిసిసి అధ్యక్షుడుగా ముఖేష్‌గౌడ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత కలవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. టిపిసిసి అధ్యక్షుడు ముఖేష్‌గౌడ్ సారధ్యంలో రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావంను వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గం యువజన కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి రాజీవ్‌గాంధి పాల్గొన్నారు.

## విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు

నేలకొండపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:



చెరువుమాదారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ నందు గురువారం విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలను నిర్వహించినట్లు ఆపాఠశాల ప్రధానోపాధ్యాయుడు మందడపు శ్రీనివాసరావు తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మండల స్థాయిలో జరిగే చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలకు పంపనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో చెరువుమాదారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉజ్వల, అరవిందకుమార్, కల్పవల్లి, వేణు, మంగేశ్వరి, శ్రీనివాసరావు, ప్రసాద్, రంగయ్య, సత్యనారాయణ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల కోపరేటివ్ సొసైటి అధ్యక్షుడుగా తిరుపతిరావు

నేలకొండపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:



అనాసాగరం గ్రామంకు చెందిన శ్రీరామకృష్ణ ప్రైమరీ గొర్రెల బ్రీడర్స్ కోపరేటివ్ సొసైటి అధ్యక్షుడుగా ఎడ్ల తిరుపతిరావు ఎన్నికైనారు. ఇటీవల గొర్రెల బ్రీడర్స్ కోపరేటివ్ సొసైటి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో సొసైటి కార్యదర్శిగా చిర్రా రాజు, మేనేజింగ్ కమిటి సభ్యులుగా చిర్రా నర్సింహరావు, బట్టా బ్రహ్మం, నోముల వెంకటనారాయణ, ఎడ్ల పిచ్చయ్య, ఎర్రబోయిన ఆదిలక్ష్మి ఎన్నికైనారు.

## ఎస్సారెస్పీ పెండింగ్ పనులకు మోక్షం.

.రెండు వందల ఎకరాలకు రహదారి సౌకర్యం 4277 ఎకరాలకు సాగునీటి సౌకర్యం



కూసుమంచి, నవంబర్7 (ప్రభాతవార్త) :

ఎన్నో ఏండ్లుగా చేగొమ్మ రైతులు ఎదురు చూస్తున్న ఎస్సారెస్పీ స్టేజ్ 2/ 54 ప్యాకేజ్ 1ఎల్/29ఆర్/మైనర్ కాలువ పనులకు మోక్షం కలిగిం ది. సుమారు చేగొమ్మ రైతులు 50 ఏండ్లుగా అవస్థలు పడుతున్న తరుణంలో చింతలగడ్డ దొంకకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో ఎట్టకేలకు పనులు ప్రారంభించారు. గురువారం ఈ కాలువకు టోల్ బ్యాంకింగ్ మట్టిని పోసి కాలువను పునరుద్దరించారు. ఈ కాలువ ద్వారా సుమారు 3 గ్రామాల రైతులకు పంటచేలకు రహదారి సౌకర్యం కలుగుతుందని రైతులు తెలుపుతున్నారు. అలాగే 4277 ఎకరాలకు సాగునీటి సౌకర్యం ఉంటుందని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రైతులతో కలిసి కాలువ పనులు సందర్శించారు. ఈ పనులు దాదాపు 10 సంవత్సరాలుగా పెండింగ్ పడ్డాయని వారన్నారు. పనులు నిర్వహిస్తున్న రాణి కన్స్ట్రక్షన్ కంపెనీ బాధ్యులతో మాట్లాడుతూ పనులు నాణ్యతా ప్రమాణాలతో, త్వరిత గతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని కోరారు. రైతులు పాలేరు ఎమ్మెల్యే, రవాణా శాఖ మంత్రి పొంగులేటికి విన్నవించగా ఆయన ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత అధికారులు, గుత్తేదారులతో మాట్లాడి పనులు పూర్తి చేయాలని ఆదేశించారన్నారు. దీంతో కొండాపురం, ఎర్రగడ్డ, చేగొమ్మ గ్రామాల రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాదాసు ఉపేందర్ తో పాటు మూడుగ్రామాల రైతులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## పత్తి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

నేలకొండపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:



పత్తి పంటను అమ్ముకునేందుకు సిసిఐ కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ పరిధి లోని సువర్ణాపురం లోని జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రంను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. సిసిఐ కొనుగోలు కేంద్రంకు రైతులు తీసుకు వచ్చిన పత్తి నాణ్యతను ఆయన పరిశీలించారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన సిసిఐ కొనుగోలు కేంద్రం అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిసిఐ అధికారులు, పలువురు పత్తి రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంను సద్వినియోగం చేసుకోండి

నేలకొండపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:



సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ వెల్లడించారు. గురువారం నాచేపల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో ముజ్జుగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాచేపల్లి పిఏసిఎస్ పాలకవర్గం ఉపాధ్యక్షుడు రేగళ్ళ రవి, డైరక్టర్లు గంటా జగన్నాధం, సిరికొండ బ్రహ్మయ్య, గంధం అప్పయ్య, మందడి వెంకట్రామారావు, మందడి భుజంగరావు, పొన్నం శివరాజు, ఏఇవో సాయినిఖిల, సొసైటి సిఇవో వీరబాబు, రైతులు పాల్గొన్నారు.

## నేటి మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయండి

నేలకొండపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:

ఈ నెల 8వ తేదీన నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో పర్యటించనున్న రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పిలుపు నిచ్చారు. ఈ సందర్బంగా పలు గ్రామాలలో జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొంటారని ఆయన చెప్పారు. గురువారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ఉదయం గంటలు 10.15నిమిషాలకు ఆరెగూడెం గ్రామం లోని జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ నందు అదనపు గది నిర్మాణంకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంఖుస్థాపన చేస్తారని ఆయన చెప్పారు. అలాగే, గంటలు 10.45 నిమిషాలకు నేలకొండపల్లి గ్రామం నందు పలు సిసిరోడ్ల నిర్మాణంకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడి శంఖుస్థాపన చేస్తారని ఆయన చెప్పారు. మండల తహసీల్దార్ కార్యాలయం నందు కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పంపిణీ ఆయన చెప్పారు. అంతేకాక, గంటలు 11.55 నిమిషాలకు బోదులబండ గ్రామం నందు పలు సిసిరోడ్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంఖుస్థాపన చేస్తారని ఆయన అన్నారు. గంటలు 12.30 నిమిషాలకు పైనంపల్లి గ్రామం లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ నందు అదనపు తరగతి గదుల నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంఖుస్థాపన చేస్తారని ఆయన చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొనే ఈ పర్యటనా కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**8 కోట్ల 90 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు**

**నాగులవంచలో పర్యటించి శంకుస్థాపనలు చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి**



**చింతకాని, ప్రభాతవార్త**

రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో రూ. 8 కోట్ల 90 లక్షల వ్యయంతో చేపట్టిన బీ.టీ. రోడ్డు నిర్మాణ పనులకు , అదే విధంగా సి.ఆర్.ఆర్. నిధులు 5 కోట్ల 40 లక్షల వ్యయం నిధులతో చేపట్టిన నాగులవంచ తిరుమలపురం ఆర్ అండ్ బి రోడ్డు నుండి చింతకాని వయా తుమ్మలచెరువు బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, అంతేకాకుండా నాగులవంచ నుండి తిమ్మినేనిపాలెం, తిరుమలపురం క్రాస్ రోడ్డు వరకు 3 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన బి.టి. రోడ్డు పనులకు నాగులవంచ వద్ద శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టి, అగ్రిమెంట్ సమయం లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు... గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, తాసిల్దార్ కూరపాటి అనంతరాజు, ఎంపీడీవో రేబల్లి రామయ్య, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వుల దుర్గాప్రసాద్ ,మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి నాయకులు కొప్పుల గోవిందరావు కూరపాటి కిషోర్ ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



## సిడిఎంఏ ఆదేశాలు బేఖాతరు చేసిన ఆర్డిఎంఏ

**- సంత టెండర్ల అవకతవలపై విచారణ**

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 7 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం మున్సిపాలిటీలో వారాంతపు సంత టెండర్లలో జరిగిన అవకతవలపై గురువారం కార్యాలయంలో జరిగిన విచారణ ప్రక్రియ సరైన పద్ధతిలో జరగలేదని సిడిఎంఏ ఆదేశాలను ఆర్డిఎంఏ బేఖాతరు చేశారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. విచారణ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో హాజరైన యెర్రా కామేష్ మాట్లాడుతూ టెండర్ల విచారణకు స్వయంగా ఆర్డిఏంఏ వెళ్లి విచారణ చేయాలని సిడిఎంఏ నుండి లిఖిత పూర్వకంగా ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఆర్డిఎంఏ తన కార్యాలయ సిబ్బందిని విచారణకు పంపించారని తెలిపారు. విచారణ మున్సిపల్ కార్యాలయంలో సరైన పద్ధతిలో జరగలేదని, దీనిపై మళ్లీ సిడిఎంఏకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. విచారణకు ఆర్డిఎంఏ గైర్హాజరుకు అతనిపై కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ నిధులు, కార్యాలయానికి వచ్చే ఆదాయం దుర్వినియోగం కాకుండా ఉండేందుకు, అవినీతిపరుల ఆటలకు అడ్డుకట్ట వేసేందుకు, ఈ ప్రొక్యూర్మెంట్ ద్వారా కాకుండా అక్రమ పద్ధతిలో జరిగిన సంత టెండర్ అంశంపై పోరాడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సాధిక్ పాషా పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలి




**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 7 - ప్రభాతవార్త:**

ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఎస్సీ,ఎస్టీ కేసుల పై కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన రివ్యూ మీటింగ్.. హాజరైన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎస్పీ రోహిత్ రాజు.. పాల్గొన్న ఎస్సీ ఎస్టీ కమిషన్ జిల్లా కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సభ్యులనుదేశించి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు భారత రాజ్యాంగం, చట్టప్రకారం ఉన్నటువంటి హక్కులు, సంక్షేమం కోసం ప్రభుత్వాలు చేస్తున్నటువంటి కృషి గురించి వివరించారు. పౌర హక్కుల దినం రోజున కేవలం ఎస్సీ ఎస్టీ హక్కుల కోసం మాత్రమే కాకుండా వారి సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల గురించి అవగాహన కల్పించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలలో ప్రథమ ప్రాధాన్యత ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వాలు ఇస్తున్నాయని, 33శాతం సబ్సిడీతో వ్యవసాయ ఉద్యానవన శాఖల్లో పథకాలు ఉన్నాయన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పథకంతో పాటు, వ్యక్తిగత ఆర్థిక అభివృద్ధి కోసం పశువుల పెంపకం, కోళ్ల పెంపకం, వంటి పథకాలు ఉన్నాయని, అధికారులు ఎస్సీ ఎస్టీ ఎస్టీ కమిషన్ సభ్యులు ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక జిల్లా కోర్టు ఏర్పాటు కోసం సభ్యులు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ విషయం హైకోర్టు పరిధిలో ఉంటుంది కాబట్టి జిల్లా జడ్జికి వినతిపత్రం అందిస్తామని కలెక్టర్ వివరించారు. జిల్లా ఏర్పాటు సమయంలో అప్పటి కలెక్టర్ చుంచుపల్లి లో సేవాలాల్ ధ్యాన మందిరం ఏర్పాటుకు స్థలం కేటాయించారని, కానీ ఇప్పటివరకు కార్యచరణ రూపొందించలేదని తెలిపారు. కలెక్టర్ చుంచుపల్లి తాసిల్దార్ ను పరిశీలించవలసినదిగా ఆదేశించారు. భద్రాచలం మొబైల్ కోర్టులో జడ్జి లేకపోవడం వల్ల అనేక కేసులు పెండింగ్ లో ఉన్నాయని, నియామకానికి తగిన చర్యలు చేపట్టాలని సభ్యులు తెలియజేశారు. దీనికిగాను కలెక్టర్ ఈ అంశం ప్రభుత్వం పరిచయంలో ఉందని, వీలైనంత త్వరగా జడ్జి నియామకం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఏ పీ ఓ జనరల్ ఐటీడీఏ డేవిడ్ రాజు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అనసూయ, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, సిపిఓ సంజీవరావు, కలెక్టరేట్ ఏవో రమాదేవి, ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు ఎనుమురి లక్ష్మీబాయి, చింతల రవికుమార్, లౌడియా సామ్య లకావత్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## తప్పిన పెను ప్రమాదం

**లక్ష్మిపురంలో అనుశ్రీ ఇండస్ట్రీస్ కాటన్ జిన్నింగ్ మిల్ నందు ప్రమాదం**

**బూర్గంపహాడ్, నవంబర్ 7,ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీ పురంలోని అను శ్రీ ఇండస్ట్రీస్ కాటన్ జిన్నింగ్ మిల్ నంద పెను ప్రమాదం తప్పింది. ఈవిషయం పై వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం ఉదయం జిన్నింగ్ మిల్ నందు మిషన్లలో పత్తికి నిప్పంటుకుంది. అప్రమత్తమైన సిబ్బంది వెంటనే ఫైర్ సెఫ్టీ ద్వారా మంటలను ఆర్పి వేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈవిషయం తెలుసుకున్న బూర్గంపాడు ఎస్ఐ ఈ రాజేష్ ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా మిల్లు యాజమాన్యంతో మాట్లాడారు. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంఘటనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం తప్పడంతో అందరు ఊపిరి పిల్చుకున్నారు

## గంజాయి అక్రమ రవాణాను సమర్ధవంతంగా అరికట్టాలి

**-భద్రాచలం చెక్‌పోస్టును ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మత్తు పదార్థాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. గురువారం భద్రాచలం బ్రిడ్జి వద్ద వాహన తనిఖీల కోసం ఏర్పాటుచేసిన చెక్పోస్ట్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ విధులలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. 24/7 ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సూచించారు. అక్రమార్గనే ధ్యేయంగా కొంతమంది వ్యక్తులు గంజాయి అక్రమ రవాణా చేస్తూ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని అన్నారు. చెక్ పోస్ట్ లో విధులు నిర్వర్తించే అధికారులు సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని, నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మారుమూల అటవీ ప్రాంతాల నుండి భద్రాచలం మీదుగా తెలంగాణలోకి ప్రవేశించకుండా నిషేధిత గంజాయి రవాణాను అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సీఐ సంజీవరావు, ఎస్సై ఇన్స్‌పెక్టర్ నాగరాజు, భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, ఎస్సై విజయలక్ష్మి పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య హుండీ ఆదాయం రూ.1,03,21,415లు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త ::**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి దేవ స్థానంలో హుండీలలో సమకూరిన ఆదాయాన్ని దేవస్థానం ఆవరణంలోని చిత్రకూట మండపంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి పర్యవేక్షణలో లెక్కించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ... శ్రీస్వామి వారి హుండీ ఆదాయం రూ.1,03,21,415లు సమకూరిందని తెలియజేశారు. అదేవిధంగా బంగారం 90 గ్రాములు, వెండి 900ల గ్రాములు, విదేశీ నగదు అయిన యూ.ఎస్.డాలర్లు 140, స్టెర్లింగ్ ఫౌండ్స్ 10, కువైట్ ధినార్స్ 2,నేపాల్ రుపీస్ 10, ఇండోనేషియా రుపీస్ 10వేలు సమకూరాయని వివరించారు. చివరి సారిగా హుండీలను సెప్టెంబర్ 4వ తేదీన తెరిచి లెక్కించడం జరిగిందని అన్నారు.

# ఘనంగా చెకుముకి పాఠశాల స్థాయి సైన్స్ సంబరాలు

## కేజీబీవీ పాఠశాల నుండి ప్రారంభం

కరకగూడెం, ప్రభాతవార్త

నోబెల్ గ్రహీత సివి రామన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల అర్పించి వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరుతూ విద్యార్థులు సైన్స్ జిజ్ఞాసను, శాస్త్రీయ ఆలోచనను, పెంపొందించేందుకు, పోటీ పరీక్షలు అంటే భయం పోగొట్టేందుకు జన విజ్ఞాన వేదిక ద్వారా, నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ పాఠశాల స్థాయి సైన్స్ సంబరాలు గురువారం కరకగూడెం మండలం కేజీబీవీ పాఠశాలలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డి .శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ నాగ ప్రసాద్ మాట్లాడుతూ, పిల్లలు భట్టి సంస్కృతిని విడనాడి, తన మేధో శక్తికి పదును పెట్టాలని, తమ అంతర్లీనంగాగ దాగి ఉన్న శక్తి సామర్థ్యాలను, వెలికి తీసి ప్రగతి పథంలో ముందుకు సాగాలని , విద్యార్థులలో తను ఒక విద్యార్థిగా మమేకమై, వారికి పలు ప్రశ్నలను సంధిస్తూ, వారి సమాధానాలకు ఉత్తేజపరుస్తూ,



ఆద్యంతం తన ప్రసంగం, ఉత్తేజంగా కొనసాగింది. ఎం ఈ ఓ గడ్డం మంజుల మాట్లాడుతూ, కరకగూడెం లాంటి మారుమూల మండలంలో సైతం, చెకుముకి సంబరాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. విజ్ఞాన వేదిక స్టేట్ కల్చర్ సెక్రటరీ డాక్టర్ లింగంపల్లి దయానంద్ మాట్లాడుతూ, జన విజ్ఞానం వేదిక ద్వారా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఆరు లక్షల మంది హాజరవుతున్నారని, పిల్లల్లో చిన్ననాటి నుండే, ఏ విషయమైనా పరిశీలనాత్మకంగా, ఎందుకు ,ఏమిటి ,ఎలా అని ప్రశ్నించుకొని నిజ నిర్ధారణ చేసుకోవాలని, అలా తార్కికంగా ఆలోచింపబడినప్పుడే ప్రస్తుత పోటీ ప్రపంచంలో ముందుకు సాగుతారని. అందుకు చెకుముకి లాంటి పరీక్షలు దోహదపడతాయన్నారు.

**నాలుగు దశలలో ఈ పరీక్ష..:** 7న పాఠశాల స్థాయి, 21న మండల స్థాయి, 28న జిల్లాస్థాయి, డిసెంబర్ 14 15 16 తారీకులలో ఆదిలాబాద్ లో మూడు రోజులు, సైన్స్ ప్రయోగాలు, మీట్ ది సైంటిస్ట్, డయాస్ క్విజ్, లాంటి వినూత్న కార్యక్రమాలతో రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు, నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భౌతిక, జీవశాస్త్ర, ఉపాధ్యాయులు జె.మోనిక ,నజీమున్నిస బేగం తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల స్థాయికి ఎంపికైన విద్యార్థినులకు, తహ సిల్దార్, ఎంఈఓ లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.డి.వి కుమార్ బట్టుపల్లి క్లస్టర్ పీజీహెచ్ఎం టి.మోహన్ బాబు ఆర్ఐ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ కార్మికులు ధర్నా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామం వద్ద ఉన్న ఎస్.ఎల్.ఎస్ మినీ హైడెల్ పవర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికులు గురువారం ప్రాజెక్టు గేటు వద్ద ధర్నా నిర్వహించారు. ఇటీవల తమ వేతనాలు గతంలో కుదుర్చుకున్న ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ లేనిపక్షంలో నిరవధిక సమ్మెకు దిగుతామని సీఐటీయూ ఆధ్వర్యంలో యాజమాన్యాలకు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. అందులో భాగంగా ప్రాజెక్టు గేటు ముందు ధర్నా చేశారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు, తెలంగాణ స్టేట్ యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొలగాని రమేష్ మాట్లాడుతూ .. ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికుల వేతనాలను పెంచాలని, యాజమాన్యానికి అనేక పర్యాయాలు వినతిపత్రాలు అందజేసామని, యాజమాన్యాలు స్పందించకపోవడంతో కార్మికుల పక్షాన నిలబడి, ప్రత్యక్ష పోరాటానికి దిగాల్సి వచ్చిందని, యాజమాన్యం స్పందించకపోతే నవంబర్ 15వ తేదీ తరువాత కార్మికులు నిరవధిక సమ్మె చేస్తారని ఆయన హెచ్చరించారు. వేతన ఒప్పందం గడువు ముగిసి 18 నెలలు కావస్తున్నా యాజమాన్యం కార్మికుల యొక్క వేతనాలు పెంచకుండా తీవ్ర జాప్యం చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు ఉధృతి చేస్తామని ఆయన హెచ్చరించారు. యాజమాన్యం తీరుకు నిరసనగా నవంబర్ 13న ప్రాజెక్టు గేటు ఎదుట ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ప్రాజెక్టు మేనేజర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. కార్మికులు చేస్తున్న ఈ ఆందోళనకు ధర్నాకు సీపీయం పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ రైతు సంఘం మండల అధ్యక్షుడు యలమంచి రవికుమార్, దుమ్ముగూడెం శాఖ నాయకులు బైరెడ్డి సతీష్, ఎస్కే హుస్సేన్ అహ్మద్‌లు తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కార్మికుల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కే.ప్రకాష్, నాగేశ్వరరావు, కార్మికులు నగేష్,నరేంద్ర, రాజు, సతీష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ టెండర్లను నిర్వాసితులకు, డిపెండెంట్లకే ఇవ్వాలి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్07 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో అంబులెన్స్ టెండర్లను నిర్వాసితులకు, సింగరేణి కార్మికుల డిపెండెంట్లకే ఇవ్వాలని కోరుతూ సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు గురువారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. అంబులెన్స్ టెండర్లను సింగరేణి సంస్థ యాజమాన్యం స్థానిక నిర్వాసిత గ్రామాల పీడీఎఫ్‌లకు, సింగరేణి కార్మికులకు డిపెండెంట్లకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

# శ్రీవిద్యాభ్యాస పాఠశాలకు వితరణ

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్07 :



మణుగూరు మండలం సంతోష్‌నగర్ గ్రామంలో శ్రీవిద్యాభ్యాస పాఠశాలకు గురువారం మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతులమీదుగా రెండు క్వింటాళ్ల బియ్యం, నిత్యావసర వస్తువులను వితరణగా అందజేశారు. అనంతరం జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ.. సింగరేణి మాజీ కార్మికుడు చింతల వీరయ్య బియ్యం, నిత్యావసరాలను విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, చదువుతోనే ఉజ్వాళభవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, సేవాసమితి సభ్యులు ఎస్డీ నాసర్‌పాష, సర్వే ఆఫీసర్ నబీ, ఆదిత్యా, స్వాతి, జగన్మోహన్‌రెడ్డి, కావేరీ తదితరులు పాల్గొన్నారు.

# వసతిగృహంలో వైద్యశిబిరం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్07 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ఎంజేపీటీబీసీ బాయ్స్ వసతిగృహం నందు హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేసి వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. డాక్టర్ శివకుమార్, వైద్యసిబ్బంది రాంప్రసాద్, సుమ, రవి, భవానీ తదితరులు పాల్గొన్నారు.

# అంబ్కేదర్ విగ్రహాన్ని పరిశీలించిన సింగరేణి అధికారులు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్07 :



మణుగూరు పట్టణంలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి మెట్లు ఏర్పాటుచేసేందుకు గురువారం ఏరియా సింగరేణి అధికారులు పరిశీలించడం పట్ల మణుగూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల ఏరియా జీఎంను కలిసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ మెట్లు ఏర్పాటుచేయాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పున్నం భిక్షపతి, దుగ్గి బ్రహ్మతేజ, మున్సిపల్ ఏఈ సత్యనారాయణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వైద్యపరీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్07 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి సేవాసమితి, సింగరేణి వైద్యవిభాగం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం పీవీకాలనీలోని సింగరేణి హైస్కూలు నందు హెల్త్‌క్యాంపు నిర్వహించారు. డాక్టర్ రమణయ్య విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది సారహ, రామారావు, హెచ్ఎం కళ్యాణి, హసీనాబేగం, సరిత, కృష్ణబాబు, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

# కందిపాడులో ఆరోగ్య శిబిరం

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలం లోని మారుమూల గ్రామం అయిన కందిపాడులో కొయ్యూరు ప్రాథమిక వైద్య శాల ఆధ్వర్యంలో గురువారం వైద్య శిభిరం నిర్వహించారు. 36 మంది చిరు వ్యాధులకు వైద్యం చేయగా అందులో ఇద్దరు జ్వరంతో బాధపడుతున్న వ్యక్తులకు రక్త పరీక్షలు చేసి వైద్యం అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ కందిపాడులో జ్వరాలు అదుపులోకి వచ్చాయి అని తెలిపారు. ప్రజలు జ్వరం వచ్చినట్లయితే వెంటనే ప్రభుత్వం వైద్య శాలకు రావాలని అశ్రద్ధ చేయవద్దని పౌష్టిక ఆహారం సరిపడా విశ్రాంతి తీసుకోవాలని ఇచ్చినటువంటి మందులు సమయానుకూలంగా వాడాలని గ్రామస్థుల కు సూచించారు. ఏ విధమైన అనారోగ్యానికి గురైన ఆశ కార్యకర్త కు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్ మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రామకృష్ణ హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు నరసింహారావు స్వరూప ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చెకుముఖి టాలెంట్ పరీక్ష

## -వనభోజనాన్ని తలపించిన మధ్యాహ్న భోజనం

## -నర్సాపురం కాంప్లెక్స్ హెచ్.ఎంను సన్మానించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు చెకుముఖి టాలెంట్ టెస్టులను నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముఖి టాలెంట్ టెస్టు ప్రశ్నాపత్రాలను పాఠశాల హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. విద్యార్థులు తమ వైజ్ఞానిక పరిజ్ఞానాన్ని ప్రదర్శించడానికి వారిని ప్రోత్సహించడానికి ఇలాంటి పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. 8.9.10వ తరగతులు చదివే విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొన్నారు.

**-వన భోజనాన్ని తలపిస్తున్న మధ్యాహ్న భోజనం :** నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలోని బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో మధ్యాహ్న భోజన పథకం వన భోజనాన్ని తలపిస్తుందని కాంప్లెక్స్ నోడల్ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. గురువారం బండారుగూడెం పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులకు అందుతున్న అభ్యసన సామర్థ్యం గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలను అందించారు. విద్యార్థుల ప్రతిభపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం బెక్కంటి శ్రీనివాసరావును పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విచ్చల్‌కుమార్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు వంశీమోహన్, ఉపాధ్యాయులు రమేష్, సీతారం, సరోజిని, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ జీ.దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన వైద్యసేవలు అందించాలి

-కావాల్సిన వైద్యుల, వైద్యపరికరాల జాబితాలను తయారు చేయండి

-ప్రధానంగా ఏరియా ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉండకూడదు

-భద్రాచలం శానసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు

-రక్తపరీక్షలు, మందులు బయటకు రాస్తే చర్యలు తప్పవు

-ఐటిడిఏ పీవో బీ.రాహుల్



**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఆదివాసి గిరిజన గ్రామాలలోని మారుమూల ప్రాంత గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉన్నందున గిరిజన గ్రామాలలోని సబ్ సెంటర్లలో పీహెచ్సీలలో, కొత్తగా అవసరమైన చోట సబ్ సెంటర్లు ,పిఎస్సీల నిర్మాణానికి మరియు అవసరమైన గైనకాలజిస్టులు డాక్టర్లు, వైద్య పరికరాలకు సంబంధించిన ప్రతిపాదనలు ఆదివాసి గిరిజనుల జనాభా ప్రతిపాదికను బట్టి రూపొందించడం దాని ప్రకారము సంబంధిత వైద్యాధికారులు ఏర్పాట్లు చేయాలని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. గురువారం నాడు రాత్రి ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్లో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్,మెడికల్ ఆఫీసర్లు, ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో కొత్త పిహెచ్సిలు, సబ్ సెంటర్లు, సిటీ స్కాన్ మెషిన్లు, ట్రమ కేర్ సెంటర్లు మొబైల్ మెడికల్ అంబులెన్స్, త్వరితగతిన నిర్మాణం చేపట్టి ఆదివాసి గిరిజనులకు ప్రైవేటుకు దీటుగా అధునాతన పరికరాలతో వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. ఐటీడీఏల పరిధిలోని గిరిజనులు తమ నివాస ప్రాంతాల నుంచి అరగంటలోనే ఆసుపత్రికి చేరుకోవడానికి పీహెచ్సీలు, సబ్ సెంటర్లో డాక్టర్లు, సిబ్బంది అవసరమైన చోట బైక్ అంబులెన్సుల ద్వారా మారుమూల ప్రాంతాలలో వైద్య సేవలు అందించే విధంగా మారుమూల మండలాలైన అశ్వారావుపేట మండలంలోనీ నారావారి గూడెం, సోలానగర్లోని బోడు గ్రామంలో, మంగపేట లోని జగన్నాథపురం లో అలాగే పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ట్రమా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఏజెన్సీ డ్రగ్స్ స్టోర్ ఐటీడీఏ ప్రాంగణంలో, టీ హబ్ సెంటర్ భద్రాచలంలోని ఏరియా హాస్పిటల్ లో వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన డిఎంహెచ్వోకు ఆదేశించారు.ఐటీడీఏ పరిధిలో వైద్యులు సిబ్బంది కొరత లేకుండా చూడాలని, పివిటిజి గిరిజనులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయాలని, గోదావరి వరద ముంపునకు గురి అయ్యే గిరిజన గ్రామాలు, రోడ్డు సౌకర్యం లేని గిరిజన గ్రామాలలోని గర్భిణీ స్త్రీలను ప్రసవ వేదనకు ముందే పిహెచ్సి లకు తరలించడానికి 108 వెళ్లలేని గ్రామాలకు బైక్ అంబులెన్స్ ద్వారా తరలించే విధంగా చూడాలని, మారుమూల ప్రాంతాలలో సబ్ సెంటర్ల కి, పిహెచ్సికి అరగంటలో చేరుకునే దారి సౌకర్యం ఉండే విధంగా చూడాలని అన్నారు. ఆర్ అండ్ బి పోలీస్ సహకారంతో నేషనల్ హైవేలలో కానీ మండలాల్లో కానీ గ్రామాలలో కానీ ప్రమాదాలు జరిగిన చోట అంబులెన్స్ సౌకర్యం ఉండే విధంగా చూడాలని అన్నారు. వరద ముంపు మరియు రోడ్డు కట్ అయ్యే గ్రామాల నుండి గర్భిణీ స్త్రీలను తరలించి వైద్య సేవలు అందించడానికి స్పెషలిస్ట్ డాక్టర్ల ఏర్పాటు అలాగే గైనకాలజిస్టులు అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేకమైన వార్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. మారుమూల ప్రాంత పీహెచ్సీలలో పనిచేసే సిబ్బంది ఆ ప్రాంత గిరిజనుల భాష వచ్చిన వారిని ప్రపోజ్ చేయాలని అన్నారు. సంబంధిత సబ్ సెంటర్లలో పిహెచ్ఈ లలో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని, మందుల కొరత లేకుండా చూసుకోవాలని, పిహెచ్సి పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది ఏఎన్ఎం ఆశా వర్కర్ సక్రమంగా పనులు చేస్తున్నది లేనిది మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షిస్తూ ఉండాలని,రాత్రిపూట ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల డాక్టర్లు సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, చుట్టుపక్కల ఉన్న మండలాలలోని పీహెచ్సీల నుండి వస్తున్న రోగులకు వివిధ రకాల టెస్టుల కొరకు ఏరియా ఆసుపత్రి సిబ్బంది సహకరించట్లేదని బయట టెస్టింగులు చేసుకుని రమ్మంటున్నారని తన దృష్టికి వచ్చిందని అలాగే మందులు కూడా బయట కొనుక్కోమని సిబ్బంది సూచిస్తున్నట్లు తనకు ఫిర్యాదులు వచ్చాయని మునుముందు అలా జరగకుండా వచ్చిన ప్రతి ఒక్కరికి సరి అయిన వైద్యం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో భాస్కర్, ఏరియా ఆసుపత్రి సూపరెంటెంట్ రామకృష్ణ, డాక్టర్ చైతన్య, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, పిసిహెచ్ఎస్ రవిబాబు, డి.ఈ హరీష్, మరియు వివిధ సబ్ సెంటర్లు పీహెచ్సిల నుండి వచ్చిన డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల పట్టిక సిటిజన్ చార్ట్, స్టాఫ్ వివరాలు ప్రదర్శించాలి

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిసూపర్వైజర్లు, ఫార్మాసిస్ట్ లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో సమీక్ష చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

**ఖమ్మం, నవంబర్ 7, ప్రభాతవార్త:**


జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల పట్టిక, సిటిజన్ చార్ట్, స్టాఫ్ వివరాలు ప్రదర్శించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రేరణ సమావేశ మందిరంలో సూపర్వైజర్లు, ఫార్మాసిస్ట్ లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల్లో అందించే సేవలను హెచ్ఎంఐఎస్ పోర్టల్ నందు నమోదు చేసి లక్ష్యాలను సాధించాలని అన్నారు. ప్రణాళిక, కోల్డ్ చైన్ నిర్వహణ, వాక్సిన్ పంపిణీ, ఇమ్యూనైజేషన్ షెడ్యూల్, ఏఐఎఫ్ఐ పై అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు. ప్రతి గర్భిణీ, చిన్నారిని గుర్తించి సరైన సమయంలో సక్రమంగా టీకాలు అందించి, ప్రతి లబ్ధిదారున్ని యు విన్ పోర్టల్ నందు నమోదు చేయాలని, ఖర్చు అయిన వాక్సిన్ ను ఏ విన్ పోర్టల్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో అన్ని వైద్య ఆరోగ్య కార్యక్రమాలు అమలు తీరు మెరుగుపరచి ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికి వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి అన్నారు. అసంక్రమణ వ్యాధులను అరికట్టుటకు పరీక్షలు, చికిత్సలు మెరుగుగా చేయాలని, మందుల పంపిణి విధానంలో లోపం లేకుండా లబ్దిదారులకు అందించాలని, ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్ డేట్ చేయాలని ఆమె తెలిపారు. అనంతరం డిడిఎం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నమోదులు చేసే విధానాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. చందునాయక్, డా. రామారావు, సిహెచ్ఓ, హెచ్ఇఓ, పిహెచ్ఎన్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ చోదక శక్తి స్త్రీ

ఉద్ఘాటించిన ప్రఖ్యాత సంపాదకుడు,ప్రయోక్త శ్రీ కిరణ్

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 7, ప్రభాత వార్త:**

ప్రియదర్శిని మహిళల కళాశాలలో నేడు విద్యార్థినులతో శ్రీ కిరణ్ ప్రభ, వ్యవస్థాపకుడు, ఎడిటర్ కౌముది పత్రిక హోస్ట్, రేడియో టాక్ షో, కాలిఫోర్నియా, గీతి వారు పరస్పర కార్యక్రమం కళాశాల ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమం లో శ్రీ కిరణ్ ప్రభ మాట్లాడుతూ స్త్రీ పురుషుని కంటే చాలా బలమైన పాత్ర, ఎందుకంటే ఆమె తనను తాను జాగ్రత్తగా చూసుకోవడమే కాదు కానీ కుటుంబం మొత్తం కూతురుగా, మనవరాలుగా,చెల్లిగా, భార్యగా, కోడలిగా, తల్లిగా, అత్తగా, అమ్మమ్మగా, ఊహాజనితమైన పని కాదు. తన విజయం వెనుక కఠోరమైన శ్రమ వుందని, కొన్ని సంవత్సరాలుగా మహిళల హక్కులు మెరుగుపడ్డాయి, కానీ నిరంతర పురోగతికి హామీ ఇవ్వబడలేదు, పెరుగుతున్న నిరంకుశత్వం మరియు వినాశకరమైన వాతావరణ మార్పు ప్రభావాల సమయంలో మహిళలు విద్య, పని, ఆరోగ్య సంరక్షణ, కష్టతరమైన హక్కులు, హింస మరియు మరెన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటిని అధిగమిస్తూ గెలుపు బాటలో పయనిస్తున్నారని తెలిపారు. దానికి ఉదాహరణగా నెల్లీ బ్లై, ఆనంది భాయ్ జోషి, రాగినీదేవి, టంగుటూరి సూర్యకుమారి, దుర్గాబాయి దేశ్ముఖ్, అదా లవ్ లేస్, ఫ్రెడ బేడి, తోరు దట్, భానుమతి, లీలా నాయుడు, బినా దాస్, పొనక కనకమ్మ, కనుపర్తి వరలక్ష్మమ్మ, ఎమిలీ డిక్సన్, సూర్యదేవర రాజ్యలక్ష్మి, అరుణ షాన్బాగ్, యాన్ ఫ్రాంక్, మొదలగు వారి ప్రత్యేకతలు మరియు సాధించిన విజయాలు వెనక పడ్డ కఠోర శ్రమను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు గారు మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు ఈ పరస్పర కార్యక్రమాన్ని అంగీకరించిన శ్రీ కిరణ్ ప్రభ గారికి ప్రత్యేక ధన్యవాదాలను తెలుపుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ప్రస్తుత సవాళ్లను




మాత్రమే కాకుండా సమాజానికి మరియు మన దేశానికి వ్యక్తిగత బాధ్యతలను స్వీకరించడంలో ఒక స్త్రీ భవిష్యత్ రూపొందించగలదని మరియు నిర్ణయించగలదని, ఆర్థిక వ్యవస్థ యొక్క డైనమిక్ స్వభావం మహిళల కొత్త సవాళ్లను, వారి పాత్రలలో మార్పులను ఎదుర్కోవటానికి వారి నైపుణ్యాలను నిరంతరం మెరుగు పరుచుకోవడం తప్పనిసరి అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థినులకు ప్రేరణ కలుగుతుందని, మరియు వారి స్వంత సామర్థ్యాలపై నమ్మకాన్ని పెంపొందిస్తాయని, తమ బలాలు మరియు బలహీనతలను గుర్తించడం నేర్చుకుంటారని, మరియు మంచి నాయకులుగా మారడానికి మరియు అన్నిటికంటే ముఖ్యంగా వారు ఒకరినొకరు మద్దతు ఇవ్వడం మరియు ప్రోత్సహించడం నేర్చుకుంటారని బలమైన ఆత్మవిశ్వాసం కలిగిన యువతుల సమాజాన్ని నిర్మిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ శ్రీ కిరణ్ ప్రభ కృష్ణాజిల్లాలో పుట్టి పెరిగిన శ్రీ కిరణ్ ప్రభ గారిని విద్యార్థులకు పరిచయం చేస్తూ మన దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు వ్యాప్తి చేశారని, గత పాతిక సంవత్సరాలు పైగా అమెరికాలో ఉద్యోగం చేసుకుంటూ దొరికిన సమయంలో టాక్ షోల ద్వారా తెలుగుజాతికి ఎనలేని సేవలు అందిస్తున్నారని, 2007లో కౌముది అనే మాసపత్రిక ప్రారంభించారని, సాహితీ చర్చాగోష్ఠి జరుపుతూ, టాక్ షోల ద్వారా అద్భుతమైన కథనాలను, అమోఘమైన విశ్లేషణలను చేయడంలో దిట్ట అని తెలిపారు. కవి,రచయిత, ప్రయోక్త గా వీరి కార్యక్రమాలలో ఎలాంటి వివాదాలకు, విమర్శలకు, వాదనలకు, అసత్యాలకు తావు ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.